Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

శనివారం, ఫిబ్రవరి 1, 2025 | సంపుటి - 20 | సంచిక 125 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.




## ప్రపంచంలో మూడో
# ఆర్థికశక్తిగా భారత్

### సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతతో ఆదర్శం

### వికసిత భారత్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

- మూడో టర్మ్‌లో ..మూడురెట్ల వేగంతో అభివృద్ధి
- బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం
- స్వయంసమృద్ధి, స్వావలంబన దిశగా దేశం పురోగతి
- 370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులు
- 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చాం
- 3కోట్ల మంది పేదలకు ఇల్లు నిర్మించబోతున్నాం
- కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'
- ప్రయాగ్‌రాజ్ తొక్కిసలాట ఘటన విచారకరం
- పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

**సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతలో ఈ ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచిందని, మన ముందున్న ఏకైక లక్ష్యం.. 'వికసిత్ భారత్' నిర్మాణమే..అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు.**

న్యూఢిల్లీ : భారత సామాజిక చేతనకు మహాకుంభమేళా నిదర్శంగా నిలుస్తోందన్నారు. దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ మూడో టర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి సాగుతోందని రాష్ట్రపతి తెలిపారు. ఆరంభంలో ప్రయాగ్ రాజ్‌లోని మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి విచారం వ్యక్తం చేశారు. 2లో

## దేశ ప్రజల ఆకాంక్షలు
# నెరవేర్చేలా బడ్జెట్




2

### సమావేశాలకు ప్రతిపక్షాలు సహకరించాలి

### మీడియాతో ప్రధాని మోడీ ఆకాంక్ష

పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉంటుందని ప్రధాని మోడీ అన్నారు. పార్లమెంటు సమావేశాలు ప్రారంభం అయిన సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ సమావేశాలు ప్రారంభమయ్యే ముందు పార్లమెంటు వెలుపల ప్రధాని మోడీ మీడియాతో మాట్లాడారు. 'పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని నేను భావిస్తున్నాను. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారు.



# ఊరిస్తున్న
## కొత్త ఆదాయపన్ను చట్టం

### పాతది ఉంటుందా..కొత్తది వస్తుందా..?
### ఎలా ఉంటుందోనని సర్వత్రా ఉత్కంఠ

న్యూఢిల్లీ : ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కొత్త ఆదాయపు పన్ను చట్టం ప్రవేశపెట్ట నున్నట్లు తెలుస్తోంది. ఇది ప్రస్తుత చట్టానికి సవరణ కాదు. 2లో

## ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు

**ఒక్కరోజే 11వందలు పెరిగి రూ.84,900కి చేరిక**



2

న్యూఢిల్లీ : బంగారం ధర పరుగులు పెడుతోంది. పెళ్లిళ్ల సీజన్ మొదలైన వేళ ప్రజలకు షాక్ ఇస్తోంది. పుస్తెలు చేయించడం కూడా కష్టమే అన్న తీరులో ధరలు దౌడు తీస్తున్నాయి.

## దేశ జీడీపీ
# 6.3-6.8శాతం
## వృద్ధిరేటుకు చాన్స్

- ఆర్థిక పరిస్థితులు మరింత మందకొడిగా ఉండే అవకాశం
- తయారీరంగంలో మందగమనం..కార్పొరేట్ పెట్టుబడుల్లో తగ్గుదల
- రబీపంటల దిగుబడిపైనే ఆర్థిక ఊతం ఆధారపడేలా పరిస్థితులు
- పార్లమెంటు ముందుకు ఆర్థిక సర్వే

**2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ..దేశ జీడీపీ 6.3-6.8శాతంగా ఉండొచ్చని, ప్రైవేటు రంగ వినియోగం స్థిరంగా ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. వచ్చే ఏడాది ఆర్థిక పరిస్థితులు మందకొడిగా ఉంటాయని అంచనా వేసింది.** 2

## నేను కొడితే
# మామూలుగా ఉండదు



### కాంగ్రెస్ ఏడాది పాలనలోనే రాష్ట్రం దివాళా

- అప్పుడే కరెంట్ కోతలు.. నీటి సమస్యలు
- ప్రాజెక్టులను పూర్తిగా పండబెట్టారు
- గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారు
- కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారు
- నేను చెప్పినా వినకుండా కాంగ్రెస్‌కు ఓటేసి అనుభవిస్తున్నారు
- బిఆర్ఎస్ నేతల భేటీలో కెసిఆర్ ఘాటు వ్యాఖ్యలు

**తాను కొడితే మామూలుగా ఉండదని.. గట్టిగా కొట్టడం తన అలవాటని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. ఈ మేరకు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో బిఆర్ఎస్ నేతల సమావేశంలో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానని అన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు.**

గజ్వేల్ :

ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగో చరమైందని.. పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు అమాంతం పడిపోయాయని.. రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. మంచేదో చెడు ఏదో ప్రజలకు తెలుస్తుందన్నారు. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారన్న కేసీఆర్.. ఫామ్ హౌస్‌లో పంటలు తప్ప ఏముం టాయని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటుందన్నారు.

మిగతా 2లో



2

## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు

### రద్దీ దృష్ట్యాఘాట్‌ల వద్ద గంగా హారతి రద్దు
### వారణాసిలోనూ గంగా హారతి తాతత్కాలికంగా నిలిపివేత

వారణాసి : ప్రయాగ్‌రాజ్‌లో వైభవంగా జరుగుతున్న మహా కుంభమేళాకు భక్తులు భారీగా పోటెత్తుతున్నారు. కోట్లాదిగా తరలివస్తుండటంతో నెలకొన్న రద్దీ దృష్ట్యా కొన్ని రోజుల పాటు ఘాట్‌ల వద్ద గంగా హారతి కార్యక్రమాన్ని నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జనం రద్దీని దృష్టిలో ఉంచుకుని ఫిబ్రవరి 5 వరకు వారణాసిలోని దశాశ్వమేధ్, శీత్ల, అస్సీ మొదలైన ఘాట్‌లలో

## ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై
# సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ : తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వ్యవహారంపై సుప్రీం కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ జార్జి మైస్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. హైకోర్టు నాలుగు నెలల్లో ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని గత ఏడాది మార్చిలో చెప్పినా ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చామని అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి.. కోర్టుకు చెప్పారు. నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్ ఎమ్మెల్యేలకు తగిన సమయం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు 2లో

## నూతన ఉస్మానియా ఆసుపత్రికి
# సీఎం శంకుస్థాపన

### 26.3 ఎకరాల్లో రూ. 2400 కోట్లతో 14 అంతస్తులు నిర్మాణం



హైదరాబాద్ : నూతనంగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఈరోజు (శుక్రవారం) ఉదయం సీఎం భూమి పూజ చేశారు. మొత్తం 26.3 ఎకరాల విస్తీర్ణంలో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం జరుగనుంది. 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించ నున్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో ఆస్పత్రి నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. రూ. 2400 కోట్లతో 14 అంతస్తుల్లో ఆస్పత్రి భవన నిర్మాణం జరుగనుంది. అత్యాధునిక వైద్య సౌకర్యాలతో 30 విభాగాలలో వైద్య సేవలు అందించనున్నారు. కొత్త ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీలు చేసేలా సౌకర్యాలు కల్పించనున్నారు. 2లో

# ఊరిస్తున్న కొత్త ఆదాయపన్ను చట్టం

ప్రస్తుత ఐటీ చట్టాన్ని సరళీకృతం చేయడం, దానిని అర్థమయ్యేలా చేయడం, పేజీల సంఖ్యను దాదాపు 60 శాతం తగ్గించడమే లక్ష్యంగా ఉంటుందని సంకేతాలు అందుతున్నాయి. బడ్జెట్ సమావేశాల్లో కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రవేశ పెట్టవచ్చు. ఆరు దశాబ్దాల నాటి 1961 ఆదాయపు పన్ను చట్టాన్ని ఆరు నెలల్లోపు సమగ్రంగా సమీక్షిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూలై బడ్జెట్లో ప్రకటించారు. ఓ నివేదిక ప్రకారం 'కొత్త ఆదాయపు పన్ను చట్టం పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టబడుతుంది. ఇది కొత్త చట్టం అవుతుంది. ఇది ప్రస్తుత చట్టానికి సవరణ కాదు. ప్రస్తుతం చట్టం ముసాయిదాను పరిశీలిస్తోంది. మంత్రిత్వ శాఖకు దీనికి ఆమోద ముద్ర వేయనుంది. బడ్జెట్ సమావేశాల రెండో భాగంలో ఇది ఆమోదించ బడుతుంది. ఆ తర్వాత దీనిని పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ 4 వరకు జరుగుతాయి. బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ 4 వరకు జరుగుతాయి. 2025-26 కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1న సమర్పించబడుతుంది. పార్లమెంటు మార్చి 10న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు కొనసాగుతుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం సమగ్ర సమీక్ష కోసం సీతారామన్ బడ్జెట్ ప్రకటనను అనుసరించి, సమీక్షను పర్యవేక్షించడానికి, చట్టాన్ని సంక్షిప్తంగా అర్థం చేసుకోవడానికి సులభంగా రూపొందించడానికి ఒక అంతర్గత కమిటీని ఏర్పాటు చేసింది. ఇది వివాదాలు, వ్యాజ్యాలను తగ్గిస్తుంది. పన్ను చెల్లింపుదారులకు ఎక్కువ పన్ను నిశ్చయత లభిస్తుంది. అదనంగా చట్టంలోని వివిధ అంశాలను సమీక్షించడానికి 22 ప్రత్యేక ఉప కమిటీలను ఏర్పాటు చేశారు. నాలుగు విభాగాలలో ప్రజల నుంచి సూచనలు, సమాచారాన్ని ఆహ్వానించారు. ఈ చట్టం సమీక్షకు సంబంధించి వాటాదారుల నుంచి ఆదాయపు పన్ను శాఖకు 6,500 సూచనలు అందాయి. నిబంధనలు, అధ్యాయాలు గణనీయంగా తగ్గించబడతాయి. వాడుకలో లేని నిబంధనలు తొలగించబడతాయి. వ్యక్తిగత ఐటీ, కార్పొరేట్ పన్ను, సెక్యూరిటీల లావాదేవీల పన్ను, సంపద పన్నుతో పాటు ప్రత్యక్ష పన్నుల విధింపుతో వ్యవహరించే ఆదాయపు పన్ను చట్టం, 1961లో ప్రస్తుతం దాదాపు 298 విభాగాలు, 23 అధ్యాయాలు ఉన్నాయి. ఈ విభాగాలు, అధ్యాయాలను దాదాపు 60 శాతం తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయా వర్గాలు తెలిపాయి. జూలై 2024 బ్జడెట్ ప్రసంగంలో సీతారామన్ ఈ చట్టాన్ని సంక్షిప్తంగా, స్పష్టంగా, చదవడానికి, అర్థం చేసుకోవడానికి సులభంగా ఉండేలా చేయడమే సమీక్ష లక్ష్యం అని అన్నారు. ఇది వివాదాలు, వ్యాజ్యాలను తగ్గిస్తుంది. తద్వారా పన్ను చెల్లింపుదారులకు పన్ను ఖచ్చితత్వాన్ని అందిస్తుంది. ఇది వ్యాజ్యంలో చిక్కుకున్న డిమాండ్‌ను కూడా తగ్గిస్తుంది.

# కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు

నిర్వహించే గంగా హారతిని నిలివేస్తున్నామని.. స్థానిక ప్రజలు అవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని పోలీస్ కమిషనర్ మోహిత్ అగర్వాల్ విజ్ఞప్తి చేశారు. ఘాట్‌ల వద్ద ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రయాగ్‌రాజ్‌కు వచ్చిన భక్తులు వారణాసికి పెద్ద సంఖ్యలో వస్తుండడంతో కొందరు ప్రయాణికులు వారణాసి, బనారస్ రైల్వే స్టేషన్‌లలో చిక్కుకుపోయినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ఎటువంటి ఘటనలు జరగకుండా భద్రతా బలగాలు నిరంతరం గస్తీ తిరుగుతున్నాయని తెలిపారు. మౌని అమావాస్య నుంచి కాశీలో భక్తుల రద్దీ పెరిగిందని.. వారి సంఖ్య తగ్గేవరకు ఇతరులు ఎవరూ వారణాసికి రావద్దని విజ్ఞప్తి చేశారు. మహా కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటన నేపథ్యంలో ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం రద్దీ నియంత్రణకు పలు కీలక నిర్ణయాలు తీసుకొంది. ఈ క్రమంలోనే కుంభమేళా ప్రాంతంలోకి వాహనాల రాకపోకలను నిషేధించారు. వీవీఐపీ, స్పెషల్ పాసులను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రయాగ్‌రాజ్ పొరుగున ఉన్న జిల్లాల నుంచి వచ్చే వాహనాలను సరిహద్దుల వద్దే నిలిపివేయనున్నారు. భక్తుల సౌకర్యార్థం వన్ వే ట్రాఫిక్ వ్యవస్థను అమల్లోకి తెచ్చారు. ఇప్పటివరకు 29.64 కోట్లమంది భక్తులు కుంభమేళాకు వచ్చినట్లు అంచనా వేస్తున్నారు.

# బిఆర్ఎస్ హయాంలో పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

### తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కెటిఆర్

హైదరాబాద్ : బిఆర్ఎస్ హయాంలో పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో కెసిఆర్ ముందుకు సాగారని పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. ఆనాడు ప్రత్యేకంగా నిధులు విడుదల చేశామని అన్నారు. అందుకే ఆర్థిక ఇంజిన్లుగా ఉన్న పట్టణాలను, వాటిని సమగ్రంగా డెవలప్ చేయాలని అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. సమైక్య రాష్ట్రంలో మున్సిపాలిటీలు మురికి కూపాలుగా ఉండేవని.. బల్దియాలు అంటే ఖాయా.. పియా.. చల్దియా.. అనే సామెత ఉండేది కెటి రామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మున్సిపల్ చైర్‌పర్సన్ సన్మాన కార్యక్రమంలో కేటీఆర్, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కేసీఆర్ పట్టణాల అభివృద్ధి కోసం ప్రత్యేక విజన్‌తో పని చేయాలని దిశా నిర్దేశం చేశారన్నారు. పట్టణీకరణ ఆపాలని కొన్ని దేశాలు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయన్నారు. పట్టణాల విస్తరణ ఆపడం వీలు కాదు.. కానీ ప్రభుత్వాలకు వాటిని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి మాత్రం అవకాశం ఉంటుందన్నారు. అందుకే ఆ దిశగా పదేళ్లు పనిచేశామన్నారు. చేసిన పనిని అభివృద్ధి నివేదికల రూపంలో ప్రజల ముందుంచామన్నారు. దేళ్ల పాటు జరిగిన పట్టణాలు అభివృద్ధి కేవలం డైలాగులు కొడితే కాలేదన్నారు. పక్కా ప్రణాళికతో పాటు అవసరమైన సంస్కరణలు, నిరంతర పర్యవేక్షణ అవసరమైన నిధులు అందించడం తదితర నిరంతర ఫోకస్‌తోనే తెలంగాణలోని పట్టణాలు ఈ రోజు మోడల్ పట్టణాలుగా తయారయ్యాయన్నారు. తెలంగాణ పట్టణాలకు పదేళ్లలో అనేక జాతీయ అవార్డులు దక్కాయన్నారు. గత పది సంవత్సరాలుగా మున్సిపల్ చైర్‌పర్సన్లు కౌన్సిలర్లుగా పట్టణాల అభివృద్ధి కోసం పని చేశారన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి పూర్తి చేశారని చెప్పారు. పదవీ కాలం ముగిసిన చైర్మన్లు, కౌన్సిలర్లు ప్రజల్లోనే ఉండాలని.. మళ్లీ ఎన్నికలు వస్తే ప్రజలు గెలిపించుకుంటారన్నారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున పరిపాలన వికేంద్రీకరణ కార్యక్రమాలు చేపట్టామన్నారు. కొత్త జిల్లాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు పరిపాలన మరింత దగ్గరైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధితో పట్టణాలతో పాటు ప్రజల ఆస్తుల విలువ కూడా పెరిగిందన్న కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పట్టణాలు అభివృద్ధి కుంటుపడడంతో పాటు ప్రజల ఆస్తుల విలువ కూడా భారీగా పడిపోయిందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన కొత్తగా కట్టాల్సింది పోయి హైడ్రా, మూసి ప్రాజెక్టుల పేరుతో కూలగొడు తున్నారన్నారు. ప్రభుత్వాన్ని నడిపే వారి ఆలోచనలు సానుకూలంగా ఉంటే రాష్ట్రం, పట్టణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గతంలో నల్లగొండ పట్టణాన్ని సమూలంగా అభివృద్ధి చేసిన మనల్ని కాంగ్రెస్ మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని.. కానీ అదే నల్లగొండ పట్టణంలో నాలుగు నెలలుగా సిబ్బందికి జీతాలు లేకున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నల్లగొండ పర్యటన తర్వాత నన్ను బచ్చగాడు అంటున్న మంత్రి.. సీనియర్ అయ్యుండి పట్టణ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. మోసపూరిత 420 హమీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదన్నారు. టకీ టకీ మని పైసలు పడుతాయన్నారని.. కానీ, టకీ టకీమని ఢిల్లీలో పైసలు పడుతున్నాయన్నారు.

# ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా భారత్

బాధిత కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ఇటీవలే తుదిశ్వాస విడిచిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. 'మహా కుంభమేళా జరుగుతున్న సమయంలో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభించుకుంటున్నాం. ఇటీవల గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నాం' అని రాష్ట్రపతి హర్షం వ్యక్తంచేశారు. బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఉంటుందని ఆమె తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే సర్కారు.. గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే మూడు రెట్లు వేగంతో పనిచేస్తోంది. త్వరలో ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా భారత్ మారనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నాం. 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చాం. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలను వేగంగా అమలుచేస్తున్నాం అని అన్నారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం. అదనంగా మూడు కోట్ల కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజనను పొడిగించాం అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద.. 70 ఏళ్లు పైబడిన ఆరు కోట్ల మంది వృద్ధులకు ఆరోగ్య బీమా అందిస్తోంది. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రవేశపెడుతున్నాం. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. యువతకు నూతన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నూతన విద్యా విధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటుచేశాం. సంస్కరణలు వేగవంతం చేశాం. ఒకే దేశం-ఒకే ఎన్నిక, వక్ఫ్ సవరణ బిల్లు అమలు దిశగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నాం అని అన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు మహిళలు నాయకత్వం వహిస్తున్నారు. ఒలింపిక్ పతకాలు సాధిస్తూ దేశం గర్వించేలా చేస్తున్నారు. వారి సాధికారకతకు కృషి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల్లో డిజిటల్ సేవల కల్పనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు గొప్ప ముందడుగు. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ కింద 91 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలకు సాధికారికత కల్పిస్తున్నాం. 3 కోట్ల మందిని లక్‌పతీ దీదీగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించాం. కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'ను మొదలుపెట్టాం. భారత్ తన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌ను ప్రయోగించే రోజు ఎంతో దూరంలో లేదు. ఎంఎస్ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ పథకాలు, ఇ-కామర్స్ ఎగుమతి కేంద్రాలు దేశంలో అన్ని రంగాల్లో వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నాయి. సైబర్ సెక్యూరిటీలో సమర్థత కోసం నిరంతరం కృషి చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు, డీప్‌ఫేక్ వంటివి సామాజిక, ఆర్థిక, దేశ భద్రతకు పెను సవాళ్లుగా మారాయి. ప్రపంచ వేదికపై డిజిటల్ టెక్నాలజీలో భారత్ కీలకపాత్ర పోషిస్తోంది. మన యూపీఐ లావాదేవీల వ్యవస్థ విజయాన్ని అభివృద్ధి చెందిన దేశాలు కూడా ప్రశంసించాయి. భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచింది.

ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం దేశవ్యాప్తంగా 1.75లక్షల ఆరోగ్య మందిర్‌లను ఏర్పాటుచేశాం. క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం వారు ఉపయోగించే పలు ఔషధాలపై కస్టమ్ సుంకాన్ని రద్దు చేశాం. గర్భిణులు, పిల్లల వ్యాక్సినేషన్ కోసం యు-విన్ పోర్టల్‌ను ప్రారంభించాం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు సాగు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందిస్తున్నాం. కచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో 'మిషన్ మౌసం'ను ప్రారంభించాం. సహకార రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం అని వివరించారు. ఆర్టికల్ 370 తర్వాత జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు మెరుగయ్యాయి. సంస్కరణలు, పనితీరు, పరివర్తన అనేవి ప్రభుత్వ పాలనకు బలమైన స్తంభాలుగా మారాయన్నారు. సరిహద్దుల రక్షణ, అంతర్గత భద్రత కోసం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. వామపక్ష అతివాదానికి వ్యతిరేకంగా పోరాటం చివరిదశకు చేరింది. నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య 38కు తగ్గింది. రక్షణ రంగంలో స్వావలంబన దిశగా కీలక అడుగులు వేస్తున్నాం అని రాష్ట్రపతి అన్నారు. బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. పేద, మధ్యతరగతి ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్లమందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. దేశంలో లక్షా 15 వేల మంది మహిళలు లక్‌పతీ దీదీలుగా మారారు. మూడు లక్షలమంది మహిళలను లక్‌పతీ దీదీగా మార్చాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం' అని రాష్ట్రపతిముర్ము తన ప్రసంగంలో వివరించారు. రాజ్యాంగం ముందునాటి చట్టాలను సమీక్షిస్తున్నాం..ప్రస్తుత కాలానికి తగినట్లు ఆ చట్టాలను మారుస్తున్నాం. అటల్ టన్నెల్, సోన్‌మార్గ్ టన్నెల్ వంటివి నిర్మించాం. భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచింది భావితరాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకుంటున్నాం. చ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో మిషన్ మౌసంను ప్రారంభించాం అని వివరించారు. ఆమె ప్రసంగిస్తున్నంత సేపు ప్రధాని మోడీ సహా అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు. అంతకుముందు రాష్ట్రపతి సంప్రదాయ పద్ధతిలో పార్లమెంట్‌కు చేరుకోగానే ఉప రాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓంబిర్లాలు స్వాగతం పలికారు.

# దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్

న్యూఢిల్లీ : పార్లమెంటులో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశిస్తున్నాను. ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుంది. ఇన్నేవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళు న్నట్లు' మోడీ చెప్పారు. కొత్త విధానాలైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. ఈ సమావేశాల్లో కీలక బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు మోడీ తెలిప్పారు. ఇప్పుడు జరిగే పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిపేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని మోడీ విజ్ఞప్తి చేశారు. జనవరి 31 నుండి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం 16 బిల్లులను ప్రవేశపెట్టాలని చూస్తోంది. వీటిల్లో వక్ఫ్ (సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లుతోపాటు పలు బిల్లులను ప్రభుత్వం పెట్టనుంది. బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని భరోసా ఇచ్చారు. అలాగే పదేళ్ల కాలంలో పార్లమెంట్ సెషన్‌కు ముందు ఈసారే విదేశీ జోక్యం కనిపించలేదని విపక్షాలకు చురకలు అంటించారు. 'పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కృప ఎప్పటికీ ఉండాలి. భారత శక్తిసామర్థ్యాలు మనకు విశేష గుర్తింపును ఇస్తాయి. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారు. మూడోసారి పార్లమెంట్‌లో సంపూర్ణ బ్జడెట్ ప్రవేశపెడుతున్నాం. ఈ వార్షిక పద్దు ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుంది. భారత్ అభివృద్ధి లక్ష్యంతో మిషన్ మోడ్‌లో ముందుకెళ్తున్నాం. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నాం. కొత్త విధానాల పైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. పార్లమెంటులో చరిత్రాత్మక బిల్లులు ప్రవేశపెడుతున్నాం. పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరుగుతుందని, ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నాను' అని మోడీ ఆశాభావం వ్యక్తంచేశారు.

# నేను కొడితే మామూలుగా ఉండదు

సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలువలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై అంతా అసంతృప్తే ఉందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచిందన్నారు. పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదని దుయ్యబట్టారు. 'రాష్ట్రాన్ని కైలాసంలో పెద్దపాము మింగినట్లైంది. తెలంగాణకు ఇదో మంచి గుణపాఠం. కొందరు అత్యాశకు పోయి చెప్పుడు మాటలు విని మోసపోయారు. రైతు భరోసా ఇస్తారో.. లేదో. ఇచ్చినా కూడా మోసమే.. ఎన్నికల కోసమే ఇస్తారు. రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయింది. భారాస హయాంలో ఆదాయం ఏటా పెరిగితే ఇప్పుడు పడిపోయింది. రూ.13 వేల కోట్ల ఆదాయం పడిపోయిందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. పరిస్థితులు ఇంకా దారుణంగా తయారవుతాయి. మరో నాలుగు నెలల గడిస్తే జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుంది. భూముల ధరలు బాగా పడిపోయాయి, రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతింది. గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారని తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకెళ్తున్నారు. మళ్లీ పాత కాంగ్రెస్ మొదలైంది. విద్యుత్ కోతలు ఉన్నాయి, తాగునీరు సరిగా రావడం లేదు. సాగునీటి ప్రాజెక్టులను పండపెట్టారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల కోసం పోరాడదాం. ఇప్పుడే కరెంటు కోతలు ఉంటే.. ఏప్రిల్, మే లో ఎలా ఉంటుందో? రాజ్యం అంటే ఇలానే ఉంటుందా? ఏడాది పూర్తయింది.. ఎండగట్టాలని మన వాళ్లు అంటున్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ బహిరంగసభ పెట్టి ప్రభుత్వాన్ని ఎండగడదాం. నేను గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నాను. కొడితే మామూలుగా కాదు.. గట్టిగా కొట్టడం నాకున్న అలవాటు. నేను ఎన్నో ప్రభుత్వాలను చూశాను కానీ, ఇలాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఏడాదిలోనే ఇంత వ్యతిరేకత కాంగ్రెస్ ప్రభుత్వంపై వచ్చింది. కాంగ్రెస్ వాళ్లు కనిపిస్తే జనాలు కొట్టేలా ఉన్నారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెడితే.. భారాస ప్రభుత్వం కావాలని ఓట్లు వేశారు. తెలంగాణ శక్తి ఏమిటో చూపించి కాంగ్రెస్ మెడలు వంచుదాం. ఫాం హౌస్... ఫాం హౌస్ అని అంటారు. ఇక్కడ అల్లం, ఉల్లిపాయ తప్ప ఏమున్నాయి? కాంగ్రెస్ వాళ్లు ఇక్కడకు వస్తే తలో పార ఇచ్చి తవ్వుకోమందాం. కచ్చితంగా రాబోయేది మన ప్రభుత్వమే. అందులో అనుమానం ఏమీ లేదు' అని కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హరీస్ రావు, ఎమ్మెల్యేలు సునీతా మహేందర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఆదేశాలు ఇచ్చిందని రోహత్గి గుర్తు చేశారు. "బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి...మీ దృష్టిలో



తగిన సమయం అంటే ఎంత? రీజనబుల్ టైమ్ అంటే.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా?" అంటూ తెలంగాణ స్పీకర్‌ను సుప్రీం ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. స్పీకర్‌ను అడిగి నిర్ణయం చెపుతామని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. ఎంత సమయం కావాలో మీరే స్పీకర్‌ను కనుక్కొని చెప్పాలని రోహత్గికి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావుపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద ఈ పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి కడియం, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావు సహ పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. దీనిపై జస్టిస్ బి ఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం విచారణ జరిపింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు తెల్లం, కడియం, దానంపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై నాలుగు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్ వేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ కనీసం నోటీసు ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

# ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు

10 గ్రాముల మేలిమి బంగారం ధర సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఈ ఒక్క రోజులోనే రూ.1100 పెరిగి దేశ రాజధాని దిల్లీలో రూ.84,900కి చేరింది. దేశీయంగా కొనుగోళ్ల మద్దతు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో బంగారం ధరలు రెక్కలు రావడానికి కారణమని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ పేర్కొంది. దేశీయంగా జనవరి 1న 10 గ్రాముల బంగారం ధర రూ.79,390 ఉండగా.. నెల చివరకు రూ.5,510 మేర పెరగడం గమనార్హం. అటు కిలో వెండి ధర సైతం రూ.95 వేలు దాటింది. గురువారం వెండి కిలో రూ.94,150గా ఉండగా.. ఒక్కరోజులో ఏకంగా రూ.850 పెరిగింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాముల) బంగారం ధర 2800 డాలర్ల మార్కు దాటి ఇంట్రాడేలో 2859 డాలర్లకు ఎగబాకింది. అదే సమయంలో మన రూపాయి బలహీనంగా ఉండడం బంగారం ధర పెరుగుదలకు కారణమని అనలిస్టులు చెబుతున్నారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఇప్పటికే భారీగా క్షీణించింది. దీన్ని అడ్డుకొనేందుకు, బంగారం దిగుమతులను నిరుత్సాహ పరిచేందుకు దిగుమతి సుంకాన్ని వచ్చే బ్జడెట్లో పెంచుతారనే అభిప్రాయం వ్యాపార వర్గాల్లో ఉంది. అందువల్ల ధర మరింత పెరుగుతుందనే అంచనాతో కొనుగోలు చేసి ఉంచుతున్నారని అనలిస్టులు చెబుతున్నారు. ఒకవేళ ఎలాంటి మార్పులూ లేకపోతే బంగారం ధరలు దిగి రావొచ్చు. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. మెక్సికో, కెనడా, చైనా వంటి దేశాలపై టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరిస్తుండడంతో వాణిజ్య యుద్ధ భయాలు ఉన్నాయి. ఇవి కూడా పసిడి ధర పెరిగేందుకు కారణం కావొచ్చని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు.

# నూతన ఉస్మానియా ఆసుపత్రికి సీఎం శంకుస్థాపన

ప్రపంచస్థాయి ప్రమాణాలతో కొత్త ఆస్పత్రికి డిజైన్ చేశారు. స్టాఫ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేక భవనాలు నిర్మించనున్నారు. ప్రతీ గదిలో గాలి, వెలుతులు ఉండేలా డిజైన్లు చేశారు. అత్యాధునిక టెక్నాజీలతో కూడిన మార్చురీ ఏర్పాటు చేయనున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నలువైపులా రోడ్లు వేయనున్నారు. అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఇందులో ఉండేలా ఏర్పాటు చేస్తారు. ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేక ఆపరేషన్ థియేటర్లు ఉండనున్నాయి. ప్రతి థియేటర్‌కు అనుబంధంగా పోస్ట్ ఆపరేటివ్, ఐసీయూ వార్డులను నిర్మిస్తారు. ప్రస్తుతం అఫ్జల్‌గంజ్‌లో ఉన్న ఉస్మానియా ఆస్పత్రి శిథిలావస్థకు చేరడంతో కొత్త ఆస్పత్రిని గోషామహల్ స్టేడియంలో నిర్మించాలని నిర్ణయించారు. భూమి పూజ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కే కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ,రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ఫామ్‌హౌజ్‌లో కెసిఆర్ కుంభకర్ణ నిద్ర

### అసెంబ్లీకి రావాలంటేనే భయపడుతున్న నేత

### మంత్రి కోమటిరెడ్డి ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్ : అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలపై చర్చించాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాంహౌస్ లో కుంభకర్ణుడిలా నిద్రపోతున్నాడని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. అసెంబ్లీకి రావాలంటే భయపడుతున్నాడంటూ.... బిచ్చగాళ్లు అవగాహన లేకుండా మాట్లాడుతుంటే సమాధానం చెప్పాల్సిన అవసరంలేదన్నారు. కాంగ్రెస్ ఎంపీలు కొట్లాడితేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్న మంత్రి కోమటిరెడ్డి... తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పాత్ర శూన్యమన్నారు. అప్పట్లో రాజీనామా చేయడం.. బైఎలక్షన్ నిర్వహించడం.. ఆంధ్రనేతల దగ్గర డబ్బులు తీసుకోవడం కేసీఆర్‌కు అలవాటుగా మారిందన్నారు. మ్మడి నల్గొండ జిల్లా, పాలమూరుకు నీళ్లు అందించే ఎస్ ఎల్‌బీసీ ప్రాజెక్టు లపై కక్షగట్టి కేసీఆర్ పూర్తి చేయలేదన్నారు. అందుకే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారంటూ... ఇప్పుడు బయటకు వచ్చిన కేసీఆర్?.. దెబ్బ కొడితే లేవలేరు అంటున్నారు ... మేము తిరగబడితే కేసీఆర్, కేసీఆర్ పార్టీ ఉండదని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కొంతమంది బీఆర్?ఎస్? నేతలు ఫోన్ టాపింగ్ కేసులో తప్పించుకొని తిరుగుతున్నారు ... అమెరికా నుంచి ఇండియాకు రావాలంటే భయపడుతున్నారని .. కేసిఆర్ కుటుంబంపై అవినీతి.. అక్రమాలపై అనేక కేసులు ఉన్నాయి . పదేళ్లలో పేదలకు ఇల్లు ఇవ్వకపోగా.. కనీసం ఎన్నికల్లో హామీ ఇచ్చిన పథకాలు అమలు చేయలేదని విమర్శించారు మంత్రి కోమటిరెడ్డి.

# దేశ జీడీపీ 6.3-6.8శాతం వృద్ధిరేటుకు చాన్స్



న్యూఢిల్లీ : ఆర్థిక సర్వే ప్రకారం, 2024-25లో దేశీయ ఆర్థిక వ్యవస్థ మందకొడిగా కొనసాగే అవకాశం ఉంది. తయారీ రంగం బలహీనపడటం, కార్పొరేట్ పెట్టుబడులు తగ్గడం వృద్ధి రేటును ప్రభావితం చేస్తోంది. 2024ఆర్థిక సంవత్సరంలో భారతదేశ జిడిపి 8.2శాతంగా ఉంటే, కొత్త ఆర్థిక సంవత్సరంలో ఇది 6.4శాతం స్థాయికి తగ్గొచ్చని అంచనా వేసింది. రబీ పంట దిగుబడి బాగుంటే.. 2026 తొలి అర్ధభాగంలో ఆహార పదార్థాల ధరలు తగ్గే అవకాశం ఉంటుందని అంటున్నారు. ఖరీఫ్ పంట రావడంతో ఆహార పదార్థాల ధరలు తగ్గాయి. దీంతో 2024-25 నాలుగో త్రైమాసికంలో ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చని భావిస్తున్నారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2024-25 ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. పార్లమెంట్ ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగం పూర్తయిన తర్వాత ఆమె ఆర్థిక సర్వేను సభ ముందు ఉంచారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా సభను శనివారానికి వాయిదా వేశారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను నిర్మలమ్మ సభకు సమర్పించనున్నారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనామిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అఫ్లై÷ర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒకరోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణ భయాలు కాస్త తగ్గుముఖం పట్టొచ్చు. అయితే, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల రూపంలో ఇంకా ముప్పు పొంచే ఉంది. ప్రభుత్వ మూలధనం పెరగడం, వ్యాపార అంచనాలు మెరుగుపడటంతో పెట్టుబడులు పుంజుకుంటాయని అంచనా వేస్తున్నారు. దేశీయంగా నెలకొన్న వాతావరణ పరిస్థితులు, అంతర్జాతీయంగా బలహీన డిమాండ్ నేపథ్యంలో గతేడాది తయారీ రంగం ఒత్తిడికి గురైంది. తయారీ రంగం నెమ్మదించడం, కార్పొరేట్ పెట్టుబడులు తగ్గడంతో 2024-25లో భారత వృద్ధి రేటు 6.4శాతానికి పరిమితం కావొచ్చు. గత నాలుగేళ్లలో ఇదే అత్యల్పం. 2023-24లో వృద్ధి రేటు 8.2శాతంగా ఉండగా.. 2022-23లో 7.2శాతం, 2021-22లో 8.7శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో ఐపీఓ లిస్టింగ్‌లు గణనీయంగా నమోదయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఐపీఓ లిస్టింగ్‌ల్లో మన వాటా 30శాతంగా ఉంది. 2023తో పోలిస్తే ఇది 17శాతం ఎక్కువ. గత ఐదేళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దీని వల్ల భారీ మౌలికవసతుల రంగాల్లో కేంద్ర మూలధన వ్యయం 2020 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 38.8శాతం పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 5853 కిలోమీటర్ల జాతీయ రహదారులను నిర్మాణం పూర్తి చేశారు. జల్ జీవన్ మిషన్ కింద ఇప్పటివరకు 12 కోట్లకు పైగా కుటుంబాలకు కొళాయిల ద్వారా తాగు నీరు సదుపాయం లభించింది. 2023-24లో నమోదైన 8.2శాతం వృద్ధి రేటితో పోలిస్తే గణనీయంగా తక్కువని చెప్పొచ్చు. ఆర్థిక సర్వే ప్రకారం, దేశీయ ఆర్థిక వ్యవస్థకు కొన్ని బలమైన అంశాలు కూడా ఉన్నాయి. బలమైన బాహ్య ఖాతాలు, సమతుల్య ఆర్థిక ఏకీకరణ, స్థిరమైన ప్రైవేట్ వినియోగం భారత ఆర్థిక వ్యవస్థను నిలబెడతాయని పేర్కొంది. ఆర్థిక సర్వేలో కీలక అంశాలు గమనిస్తే.. తయారీ రంగం బలహీనత, పెట్టుబడుల తగ్గుదల ప్రధాన ప్రతికూలతలుగా మారనున్నాయి. బలమైన బాహ్య ఖాతాలు, స్థిరమైన ప్రైవేట్ వినియోగం వృద్ధికి సహాయపడతాయి. ఇది ప్రస్తుతం దేశ ఆర్థిక పరిస్థితిని, ఎదురవుతున్న సవాళ్లను విశ్లేషిస్తుంది. అలాగే, సంస్కరణలు, అభివృద్ధికి సంబంధించిన మార్గదర్శకాలను అందిస్తుంది. కేంద్ర బ్జడెట్‌ను శనివారం ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టనున్నారు. పెట్టుబడి దారులు, వ్యాపార వర్గాలు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి!

# రాష్ట్రపతి ముర్ముపై సోనియా అసహజ వ్యాఖ్యలు

### తీవ్రంగా ఖండించిన రాష్ట్రపతి భవన్

### సోనియాది పూర్ టేస్ట్ అంటూ కామెంట్స్

న్యూఢిల్లీ : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సోనియా గాంధీ వ్యాఖ్యలపై ఇప్పటికే బీజేపీ నేతలు విరుచుకుపడుతుండగా.. తాజాగా సోనియా గాంధీ కామెంట్స్‌పై రాష్ట్రపతి కార్యాలయం స్పందించింది. సోనియా వ్యాఖ్యలకు ధీటుగా అదే రేంజ్‌లో సెటైరికల్‌గా రాష్ట్రపతి కార్యాలయం కౌంటర్ ఇచ్చింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్లో చేసిన ప్రసంగంపై సోనియా గాంధీ వ్యాఖ్యలు దురదృష్టకరం. ఆమె వ్యాఖ్యలు పూర్తిగా ఖండించదగినవి. రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీది పూర్ టేస్ట్ అంటే పేలవమైన అభిరుచి అంటూ రాష్ట్రపతి కార్యాలయం కౌంటర్ ఇచ్చింది. సోనియా కామెంట్స్‌కు ఏకంగా రాష్ట్రపతి ఆఫీస్ రియాక్ట్ కావడం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ క్రమంలోనే రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీ స్పందించారు. పార్లమెంట్ ప్రాంగణంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రసంగం చివరికి రాష్ట్రపతి చాలా అలసిపోయారు. ఆమె మాట్లాడలేకపోయింది. అంతగా చదవాల్సింది కాదు. పూర్ థింగ్' అంటూ ప్రెసిడెంట్ స్పీచ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సోనియా వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ బద్ధమైన అత్యున్నత స్థానంలో ఉన్నప్పటికీ గిరిజనులను అవమానించడం కాంగ్రెస్‌కు అలవాటు అయిపోందని బీజేపీ నేతలు విమర్శలు గుప్పించారు. ఆదివాసీ, గిరిజనులు అంటే కాంగ్రెస్ కు చిన్నచూపని.. సోనియా గాంధీ వ్యాఖ్యలతో ఆ విషయం మరోసారి స్పష్టమైందన్నారు.

# మెడికల్ సీట్లలో స్థానిక కోటాపై పోరుకు సర్కారు నిర్ణయం

హైదరాబాద్ : విద్య విద్య పోస్ట్ గ్రాడ్యుయేట్(పీజీ) సీట్లలో స్థానిక కోటా రద్దుపై పోరాటం చేయాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించుకుంది. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేలా ఉన్న సుప్రీంకోర్టు తీర్పుపై రాజ్యాంగ ధర్మాసనం వద్దకు వెళ్లడంపై న్యాయనిపుణుల సలహాలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు స్థానిక విద్యార్థులకు తీవ్ర నష్టం చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. దక్షిణాదిలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రానికి పీజీ మెడికల్ సీట్ల కోటా రద్దుపై లెటర్ రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటల రాష్ట్రాల ముఖ్యమంత్రులతోనూ ఈ అంశం ప్రస్తావించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఎంబీబీఎస్ లో స్థానిక కోటా కింద రాష్ట్రంలో అర్హత పొందిన వారే.. పీజీలో స్థానిక కోటా రిజర్వేషన్లకు అర్హులు అవుతారని రాష్ట్ర సర్కారు జీవో148, 149లను తీసుకువచ్చింది. ఇతర రాష్ట్రాల వారు రాష్ట్రంలో ఎంబీబీఎస్ చదివినంత మాత్రాన పీజీ స్థానిక కోటా వర్తించదని ఆ జీవోలో పేర్కొంది. ఈ క్రమంలో రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు స్థానిక కోటా కింద పీజీ ప్రవేశాల్లో ఎక్కువగా అవకాశాలు లభిస్తాయి. తాజాగా స్థానిక కోటాను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో సీట్లన్నీ ఆలిండియా కోటాలోకి వెళ్లనున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో ఉన్నస్థానిక విద్యార్థులకు సీట్లు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో ఎంబీబీఎస్, బీహెచ్‌ఎంఎస్/బీఏఎంఎస్ చేసిన వారికి పీజీలో స్థానిక కోటా పరిధిలోనే ప్రవేశాలు కల్పించాల్సి ఉంటుందని తెలంగాణ సర్కారు పేర్కొంది. తెలంగాణ స్థానికులై ఉండి రాష్ట్రంలోనే ఎంబీబీఎస్, ఇన్ సర్వీస్ అభ్యర్థులకు రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం పీజీ ప్రవేశాలు కల్పించాల్సి ఉంటుందని అధికారులుల చెబుతున్నారు. రాష్ట్రంలో విద్యకు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు అమల్లోనే ఉన్నాయని పేర్కొంటున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో దాదాపు 13 వేల మందికి ఒక పీజీ స్టూడెంట్ సేవలు అందిస్తుండగా.. ఉత్తరాదిలో అంతకు మూడింతల మందికి ఒక పీజీ స్టూడెంట్ సేవలు అందిస్తున్నారు. రాష్ట్రంలో కాలేజీల సంఖ్య పెరిగిపోయింది. 2014 వరకు 5గా ఉన్న మెడికల్ కాలేజీల సంఖ్య ఇప్పుడు పెరిగి 34కు చేరింది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారు. 2025 నాటికి రాష్ట్రంలో 2,924 పీజీ సీట్లు అందుబాటులో ఉంటే అందులో 50 శాతం స్థానిక కోటా రిజర్వేషన్ ప్రకారం 1,462 పీజీ సీట్లు రాష్ట్రంలోని విద్యార్థులకు మాత్రమే రాగా.. తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో 1462 సీట్లు కూడా ఆలిండియా కోటాలోకి వెళ్లిపోనున్నాయి. ఈ నిర్ణయంతో ఆయా రాష్ట్రాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు దెబ్బతింటాయని అధికారులు పేర్కొంటున్నారు.

# త్వరలోనే మోడీ అమెరికా పర్యటన

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటించే అవకాశంపై కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టత ఇచ్చింది. కొద్దిరోజుల క్రితమే ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఫోనులో సంభాషించుకున్నారని, సాధ్యమైనంత త్వరగా మోదీ అమెరికాలో పర్యటించేందుకు ఇరుదేశాల అధికారులు కసరత్తు చేస్తున్నారని విదేశాంగశాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఇండో-అమెరికా సంబంధాలు మరింత బలోపేతం చేసే దిశగా మోదీ పర్యటన ఉంటుందని, ఏ తేదీల్లో అమెరికా వెళ్తారనేది త్వరలోనే తెలియజేస్తామని వివరించారు. 26/11 ముంబై పేలుళ్ల నిందితుడు తహవూర్ రాణాను ఇండియాకు రప్పించే విషయమై జైశ్వాల్ మాట్లాడుతూ, నిందితుడి పిటిషన్‌ను అమెరికా సుప్రీంకోర్టు కొట్టేసిందని, దీంతో సాధ్యమైనంత త్వరగా అతన్ని భారతదేశానికి అప్పగించేందుకు అవసరమైన విధివిధానాలపై అమెరికాతో సంప్రదింపులు సాగిస్తున్నామని చెప్పారు. అక్రమ వలసలపై ఇండియా వైఖరి చాలా స్పష్టంగా ఉందని, వీటిని ఎట్టపరిస్థితుల్లోనూ అంగీకరించరాదన్నదే భారత్ వైఖరి అని తెలిపారు.

# ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌కు భారీ షాక్

### రాజీనామా చేసిన ఆప్ ఎమ్మెల్యే నరేశ్ యాదవ్

న్యూఢిల్లీ : మరో ఐదు రోజుల్లో దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. గెలుపే లక్ష్యంగా అధికార ఆప్, ప్రతిపక్ష బీజేపీ పార్టీలు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ఓ పక్క ప్రచారం హోరెత్తిస్తూనే.. మరో పక్క హామీల వర్షం గుప్పిస్తూ ప్రజలను ఆకర్శిస్తున్నాయి. ఈ క్రమంలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి బిగ్ షాక్ తగలింది. ఎన్నికలకు ముందు ఆప్ ఎమ్మెల్యే నరేష్ యాదవ్ పార్టీకి రాజీనామా చేశారు. ప్రస్తుతం మెహ్రౌలీ నియోజవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న నరేష్ యాదవ్ అదును చూసి కేజ్రీవాల్ పార్టీని దెబ్బకొట్టారు. ఎమ్మెల్యే నరేష్ యాదవ్ ఖురాన్‌ను అపవిత్రం చేసిన కేసులో దోషిగా తేలాడు. దీంతో అతడికి ఈ ఎన్నికల్లో ఆప్ ఎమ్మెల్యే టికెట్ నిరాకరించింది. నరేష్ యాదవ్ స్థానంలో మెహ్రౌలీ నియోజకర్గం నుంచి ఆప్ మహేందర్ చౌదరిని బరిలోకి దించింది. ఆప్ టికెట్ నిరాకరించడంతో అసంతృప్తికి గురైన నరేష్ యాదవ్.. సరిగ్గా ఎన్నికలకు ఐదు రోజుల ముందు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు రాజీనామా లేఖను ఆప్ జాతీయ కన్వీనర్ కేజీవ్రాల్?కు పంపారు. ఎన్నికలకు ముందు పార్టీ ఎమ్మెల్యే రాజీనామా చేయడం అధికార ఆప్ కు ఇబ్బందికరంగా మారింది. ఆప్?కు గుడ్ బై చెప్పిన నరేష్ యాదవ్ బీజేపీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5వ తేదీన ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. 70 స్థానాలకు సింగల్ ఫేజ్?లో ఎన్నికలు నిర్వహిస్తామని ఇప్పటికే ఈసీ ప్రకటించింది. ఫిబ్రవరి 8వ తేదీన ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెలువడనున్నాయి. రెండు పర్యాయాలుగా తిరుగులేని విజయం సాధించిన ఆప్.. హ్యాట్రిక్ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఎన్నో ఏళ్లుగా ఢిల్లీ అధికార పీఠానికి దూరంగా ఉన్న బీజేపీ.. ఈ సారి ఎలాగైన దేశ రాజధానిలో కాషాయ జెండా ఎగరేయాలని ఉవ్విళ్లూరుతోంది. గతంలో వరుసగా దశాబ్దం పాటు ఢిల్లీని పాలించిన కాంగ్రెస్.. హస్తినాలో తిరిగి పునర్వైభవం సాధించాలని ప్రయత్నిస్తోంది. ఆప్, కాంగ్రెస్, బీజేపీల ట్రయాంగిల్ పోరుతో ఢిల్లీ ఎన్నికలపై దేశ వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.

# కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి అసెంబ్లీకి రావాలి

### కెసిఆర్ గంభీర వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి పొంగులేటి

హైదరాబాద్ : కేసీఆర్ గర్జనలు, గంభీరాలు గమనిస్తున్నామని మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఫామ్ హౌస్‌లోనే ఉండి మాట్లాడతారా.. లేక అసెంబ్లీకి వస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. అసెంబ్లీకి రాకుండా ఎక్కడికి పోతాడో చూద్దామని అన్నారు. అసెంబ్లీకి వస్తే అప్పుడు మాట్లాడతామని అన్నారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ ఏడాది కాలంలో నల్గొండ, కరీంనగర్ బీఆర్ఎస్ సభల్లో కూడా.. ఈరోజు మాదిరిగానే గంభీర ప్రకటనలే చేశారు. ఆ తర్వాత ఏమయ్యారో అందరికీ తెలిసిందేనని అన్నారు.ప్రతిపక్షనేతగా అసెంబ్లీ ముఖం చూడని వ్యక్తి తన ఉనికిని చాటుకోవడానికి, తానున్నానని చెప్పుకోవడానికి తుపాకీ రాముడిలా, పిట్టల దొర మాదిరి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.13 నెలల పాటు ఫామ్ హౌస్‌కే పరిమితమై ఇంతకాలం మౌనంగా ఉన్నానని ఇప్పుడేదో అంటే సరిపోదన్నారు. ప్రతిపక్ష నాయకుడంటే ప్రజల్లో తిరగాలని చెప్పారు. ప్రజా సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించాలని అన్నారు. వర్షాలు వచ్చినా.. వరదలు వచ్చినా కనీసం ప్రజలను పరామర్శించలేదని.. ఫామ్ హౌస్ దాటలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా రాలేదని గుర్తుచేశారు. ప్రతిపక్ష నేతగా ఏడాది నుంచి అసెంబ్లీకి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజల్లోకి రాలేదని చెప్పారు. కేసీఆర్ జీవితమంతా ఫామ్ హౌసే అని విమర్శించారు. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ కు ఓటేశారని కేసీఆర్ వ్యాఖ్యలు నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలను అవమానించేలా ఉన్నాయని మండిపడ్డారు. ప్రజా తీర్పును అగౌరవ పరుస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలన్నా.. ప్రజాతీర్పు అన్నా కేసీఆర్‌కు ఏనాడూ గౌరవం లేదని చెప్పారు. పదేళ్లు అధికారం ఇచ్చిన ప్రజలకు ఓడిపోయిన తర్వాత ఈ రోజు వరకు కూడా కనీసం కృతజ్ఞత తెలపలేదని చెప్పారు. ప్రజాతీర్పును శిరసావహిస్తున్నామని కూడా ప్రకటించలేదని మండిపడ్డారు. 'ప్రజలు ఏదో నమ్మి ఓటేశారని అంటున్నావు. వాస్తవాలు గ్రహించి నీ గడీల పాలన వద్దనుకుని ప్రజలు నిన్ను నీ కుటుంబాన్ని ఛీత్కరించారు. పథకాలు అమలు కాలేదని ఫామ్ హౌజ్‌లో కూర్చొని మాట్లాడటం కాదు. ఇప్పటికైనా ప్రజల్లోకి రావాలనే మేమంటున్నాం. అసెంబ్లీ సమావేశాలకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదే పదే ఆహ్వానించారు. 80 వేల పుస్తకాలు చదివినారన్నారు. నీవంటున్న గురుకులాలను సందర్శిద్దామా. మాతో వస్తారా. నీవెక్కడికంటే అక్కడికి రావడానికి మేము సిద్ధంగా ఉన్నాం. అ÷-దదె గదుల్లో పెట్టి విద్యార్థులను నానా ఇబ్బందులకు గురిచేసిన మీరా మాట్లాడేది. రైతుల రుణమాఫీ కోసం రూ.20 వేల కోట్లు ఇచ్చిన సంగతి కళ్లకు కనిపించడం లేదా..? అభివృద్ధి మీద చర్చకు సిద్ధమా. .? ఏదైనా మాట్లాడితే దానికొక ప్రాతిపదిక ఉండాలి. ముస్లింలను కాంగ్రెస్ వాడుకుంది అంటున్నావు. వాడుకుని వదిలేసే చరిత్ర కేసీఆర్‌ది' అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.

# పేదల బాధలను పట్టించుకోని ఆప్

### అందరికీ ఇల్లు ఉండాలన్నదే నా కల

### ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలన్నదే తన కల అని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ద్వారకా ప్రాంతంలో మోడీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో మోడీ మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తనకు సొంతిల్లు లేదని.. పేదోడికి మాత్రం ఇల్లు ఉండాలన్నది తన కల అని చెప్పారు. ఢిల్లీలో పేదల కోసం కేంద్రం నిర్మించిన ఇళ్లను ఆప్ కేటాయించడం లేదని కోట్ల రూపాయలతో శీష్‌మహల్‌ను నిర్మించుకున్నవారికి పేదల బాధ అర్థంకాదని ధ్వజమెత్తారు. పేదల సొంతింటి కల నెరవేరాలంటే ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు. తమ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవడానికి దేశ రాజధాని ఆప్‌కు ఏటీఎంలా మారిందని విమర్శించారు. ఢిల్లీలో ఉన్న మహిళలంతా బ్యాంక్ ఖాతాతో ఫోన్ నెంబర్ లింక్ చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే ఖాతాలో డబ్బు జమ అయిన సందేశాన్ని అందుకుంటారన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి మంత్రివర్గ సమావేశంలో మహిళల బ్యాంక్ ఖాతాల్లో రూ.2,500 పథకంపై నిర్ణయం ఉంటుందని మోడీ స్పష్టం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న ఎన్నికల పోరు తుది అంకానికి చేరుకుంది. మరో మూడు రోజుల్లో ప్రచారం ముగియనుంది. ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం ఫిబ్రవరి 8న విడుదల కానున్నాయి. ప్రధానంగా ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

# ఎక్సైజ్ అకాడమీలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకస్మిక తనిఖీ

### అకాడమీ పనితీరుపై ఆరా తీసిన జూపల్లి

హైదరాబాద్ : బండ్లగూడలోని ఎక్సైజ్ అకాడమీలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకస్మిక తనిఖీ చేశారు. అకాడమీ పనితీరును అధికారులు మంత్రికి వివరించారు. అకాడమీ అంతా కలియతిరిగిన మంత్రి ఆయా విభాగాల పనితీరు తెలుసుకున్నారు. అనంతరం ప్రస్తుతం అకాడమీలో శిక్షణ పొందుతున్న 129 మంది మంది మహిళా ట్రైనీ కానిస్టేబుళ్లతో సంభాషించారు. శిక్షణ తరగతుల్లో చెబుతున్న పాఠాలు, ఫిజికల్ ట్రైనింగ్ గురించి చర్చించారు. అకాడమీలో భోజనం ఎలా ఉందని? నీటి సమస్య ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. అకాడమీలో అందుతున్న సేవలు, అక్కడి సౌకర్యాలు, శిక్షణ తరగతులు, ఇతర అంశాల గురించి శిక్షణ పొందుతున్న ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్స్ ను అడిగి తెలుసుకున్నారు. ట్రైనీలను ఉద్దేశించి మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న పోటీని తట్టుకుని.. మీరంతా ఎంతో కష్టపడి, స్వయంకృషితో ఈ ఉద్యోగానికి ఎంపికయ్యారని అభినందించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సమాజానికి మేలు చేసేలా సేవలు అందించాలని, అంకితభావంతో పని చేయాలని కోరారు. సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని, గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, సారా అమ్మకాలు, రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టి, వాటి బారి నుంచి యువతను కాపాడేందుకు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. మంత్రి వెంట ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ, అబ్కారీ శాఖ కమిషనర్ చేవూరు హరికిరణ్ ఉన్నారు.

# నీళ్లమీద రేవంత్‌రెడ్డి నీచ రాజకీయం

### రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మేలు చేయాలి

### కేసీఆర్ పథకాలను కొనసాగించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్

హైదరాబాద్,జనవరి31(ఆర్‌ఎన్‌ఎ): నీళ్ళ మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం చేస్తోందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో "నీళ్లు - నిజాలు"పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. నీటి విషయాల్లో రాజకీయం చేయడం మానేసి నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయానికి గోదావరి వరదను కూడా తట్టుకొని మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా నిలబడిందన్నారు. కేసీఆర్ పూర్తి చేసిన ప్రధాన ప్రాజెక్టుల్లో మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను ప్రభుత్వం పూర్తి చేయాలన్నారు. రాజకీయాలకు అతీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజనీతజ్ఞతను ప్రదర్శించాలన్నారు. వైఎస్ఆర్ ప్రారంభించిన ఆరోగ్య శ్రీని కేసీఆర్ కొనసాగించారని.. కాంగ్రెస్ ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తుచేశారు. అదే తరహాలో కేసీఆర్ ప్రారంభించిన పనులను సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మిస్ గైడెడ్ మిస్సైల్‌లా పనిచేస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్ శత్రువు అని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని.. కానీ మన జలాలను తరలిస్తున్న ఆంధ్రా పాలకులు మన శత్రువులని ఆయన గమనించాలి. ఆంధ్ర కేడర్‌లో పనిచేసిన ఆదిత్యానాథ్ దాస్‌ను బాధ్యతల నుంచి తొలగించాలి. కృష్ణ ట్రైబ్యునల్‌లో రాష్ట్రం తరపున బలంగా వాదనలు వినిపించాలి" అని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అవిశ్రాంతంగా పని చేస్తేనే కోటి ఎకరాల మాగాణంగా మారిందని చెప్పుకొచ్చారు. ఎంతో మంది మేధావుల, ఇంజనీర్ల కృషి ఫలితమే అనేక ప్రాజెక్టుల నిర్మాణమన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధిలో నీటి వనరులు ఒక ప్రధాన అంశంగా పెట్టుకొని ముందుకెళ్లామని.. కానీ ఈ ప్రభుత్వం జలవనరుల రంగాన్ని విర్మిస్తోందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్లలో కేవలం 50 లక్షల ఎకరాలకు నీళ్లందించారని.. కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లలో కోటి ఎకరాలకుపైగా నీళ్లందించామని వెల్లడించారు. కాలంతో పోటీ పడి ప్రపంచంలోనే అత్యద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారన్నారు. కోటి 24 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రాజెక్టులను పూర్తి చేశామని ఎమ్మెల్సీ తెలిపారు. ఇన్నాళ్లు కాంగ్రెస్, టీడీపీలే అన్యాయం చేశాయనుకుంటే... ఇప్పుడు వాటికి బీజేపీ తోడయ్యిందని విరుచుకుపడ్డారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద కేంద్ర బలగాలను మోహరింపజేశారని.. కేసులు వేసి ప్రాజెక్టులను అడ్డుకున్న నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అంటూ విమర్శించారు. జలవనరుల విషయాల్లో ఇతర రాష్ట్రాల్లో పార్టీలకు అతీతంగా ఒక్కటవుతారని.. కానీ తెలంగాణ మాత్రం కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు పనికిరావని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. నీళ్లు ఇవ్వక రైతుల పొట్టకొడుతున్నారని విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా, ఇరిగేషన్ శాఖ మంత్రి సొంత జిల్లాలో పంటను ఎండగొట్టారన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే సీతారామ ఎత్తిపోతల పథకం పనులు దాదాపు పూర్తి అయ్యిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని ఆర్భాటంగా ప్రారంభించినా ఆ ప్రాజెక్టు ద్వారా చుక్క నీరు కూడా ఇవ్వలేదని ఎమ్మెల్సీ కవిత విమర్శలు గుప్పించారు.



# సంపాదకీయం

## బడ్జెట్ అంటే..... ప్రజల నడ్డి విరచడమేనా?

బడ్జెట్ అంటే పన్నులతో పీక్కు తినడం అన్న భావన రూఢీ అయ్యింది. ఎక్కడి నుంచి ఏ రూపంలో ఎంత వసూలు చేయవచ్చో అన్న లెక్కలు కట్టి..దానికి కొంత జోడించి...కొన్ని పనులను కొంత కేటాయింపులు చేసి చూపడమే బడ్జెట్. ఈ లెక్కల ప్రకారం వచ్చే ఆదాయానికి, చెల్లించే ఖర్చులకు లెక్కల పొంతన కుదరాలి. నిజానికి ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన మొత్తాన్ని దేశాన్ని నడపడానికి ఉపయోగించాలి. జీతాలు, ఆస్పత్రులు, విద్యా, రైలు, రోడ్డు తదితర అభివృద్ధి పనులకు వినియోగించాలి. అంతేగానీ ఉచితపథకాలతో దుబారా చేయరాదు. పన్నులు కూడా హేతుబద్దంగా ఉండాలి. ప్రజల నడ్డి విరిచేలా పన్నులు ఉంటే...వారు పన్నులు కట్టలేని దుస్థితి ఏర్పడుతుంది. ఇకపోతే ప్రజలు సంపాదించు కున్న డబ్బుల్లో నేరుగా 30 శాతం ప్రభుత్వం లాగేసుకుంటుంది. ఉద్యోగుల నుంచి కూడా టిడిఎస్ ద్వారా నేరుగా లాగేసుకుంటుంది. అంటే మనం ఎంత సంపాదించినా ముందుగా 30శాతం బొక్క పెట్టుకోవాల్సిందే. అలాగే మనం పెట్టుకునే ఖర్చులకు లెక్కలు చెప్పుకోవాలి. ఇలా ఏటా మన సంపాదన నుంచి కాబూలీవాల వడ్డీలాగా చెల్లించుకోవాల్సిందే. తేడా వస్తే ప్రభుత్వం వారు దాడి చేసి, కేసులు పెట్టి వేధించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇలా మన ఆర్థిక చట్టం నిర్దేశించుకున్నాం. అందుకే ఇన్‌కమ్ ట్యాక్స్ అనగానే ఉద్యోగులు, వ్యాపారులు భయపడుతుంటారు. నిజానికి ఇలాంటి భయాలు లేని ఆదాయపు చట్టం రావాలి. పెరుగుతున్న ధరల నేపథ్యంలో వాటిని ఎలాగే కంట్రోల్ చేయడం లేదు. కనీసం పన్నుల భారం అయినా తగ్గుతుందా అంటే అదీ ఉండడం లేదు. కట్టిన డబ్బులతో అధికారంలో ఉన్న నేతలు వారి జల్సాలకు ఎక్కువగా వినయోగిస్తున్నారు. మంత్రులు, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, రాష్ట్రపతి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలకు కూడా మనం చెల్లించే పన్నుల నుంచే జీతభత్యాలు చెల్లించాలి. ఉద్యోగులకు కూడా జీతాలు, పెన్షన్లు కూడా ఇందులో నుంచే ఇవ్వాలి. ఇవి గాకుండా దేశంలో ఏ పని చేపట్టాలన్నా ఇందులో నుంచే ఖర్చు చేయాలి. ఇవన్నీ సమతూకం పాటించేలా, లెక్కలు బేరీజు వేసుకుని బడ్జెట్ రూపొందిస్తారు. ఈ క్రమంలో దేశ ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్న బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం రాష్ట్రపతి ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి.ఫిబ్రవరి 1న అంటే శనివారం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వరసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఏటాలాగానే పేద, మధ్యతరగతి ప్రజలు తమకు చేకూరే లబ్ది గురించి ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే చాలా మందికి బడ్జెట్ లెక్కలు పెద్దగా అర్థం కావు. బడ్జెట్‌లో దేనికి పెంచారు..దేనికి తగ్గించారు అని చూస్తుంటారు. సిగరెట్లు, మద్యం వంటి వాటికి ఏటా పన్నుపోటు తప్పదు. ఎలక్ట్రానిక్స్ తదితర దిగుమతి వస్తువలపైనా సుంకాలు పెంచుతూనే ఉంటారు. ఇలా పత్రికల్లో వచ్చిన, లేదా టీవీల్లో వచ్చిన వార్తల ఆధారంగా ప్రజలు బడ్జెట్ గురించి బేరీజు వేసుకుంటారు. తమ జేబులకు ఎంత చిల్లు పడబోతున్నదో లెక్కలేసుకుంటారు. స్థూలంగా చెప్పాలంటే బడ్జెట్ ఇదే. కొన్ని ప్రధాన అంశాలపై దృష్టి పెట్టగలిగితే బ్జడెట్ గురించి తెలుసుకునే అవకాశం లభిస్తుంది. వాటిలోని గణాంకాలను అర్థం చేసుకోగలిగితే ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేందు కు దేనిపై దృష్టి పెట్టాలో అర్థమవుతుంది. రుణాలు కాకుండా ప్రభుత్వ మొత్తం ఖర్చులు దాని ఆదాయాన్ని మించిపోయినప్పుడు ఆర్థికలోటు ఏర్పడుతుంది. అప్పులు తెచ్చి వాటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకూ ఉంటుంది. ఇందులో రాబడి ఎంత..ఖర్చులు ఎంత అన్నది లెక్కలు వేస్తారు.బడ్జెట్లో ఆర్థికలోటును జీడీపీలో 4.9 శాతంగా కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక లోటుపై కేంద్రం ఏం చెప్తుందోనని మార్కెట్ వర్గాలు ఆసక్తిగా ఎదరుచూస్తున్నాయి. అంవటే ఈ లోటు ఎలా పూర్తి చేస్తారన్నదే ఇక్కడ ప్రశ్న. అందుకు పన్నులు వేయడం వంటివి ప్రధానంగా ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం తన ఆర్థిక లోటును తీర్చుకునేందుకు పలు రకాలుగా రుణాలు సేకరిస్తుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం స్థూల రుణ బడ్జెట్ రూ. 14.01 లక్షల కోట్లుగా ఉంది. కాగా, వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన స్థూల రుణ బ్జడెట్ గురించి మార్కెట్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కేంద్రం పన్నుల ద్వారా ప్రభుత్వ నిర్వహణకు అవసరమయ్యే ఆదాయం సమకూర్చుకుంటుంది. 2024-25 బ్జడెట్‌లో స్థూల పన్ను ఆదాయాన్ని రూ.38.40 లక్షల కోట్లుగా కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీంట్లో ప్రత్యక్ష పన్నుల ద్వారా రూ.22.07 లక్షల కోట్లు, పరోక్ష పన్నుల ద్వారా రూ.16.33 లక్షల కోట్లు వస్తాయని అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయం రూ.11.1 లక్షల కోట్లుగా కేంద్రం అంచనా వేసింది. అయితే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా 2024 మొదట్లో ఖర్చులు బాగా నెమ్మదించాయి. దీనికి ఎన్నికల కోడ్ కారణమనే చెప్పొచ్చు. కాగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్లో మూలధన వ్యయం ప్రకటనపై ఉత్కంఠ నెలకొంది. ఈ ఏడాది కేంద్రం వివిధ పథకాలు, అభివృద్ధి పనుల కింద ఎంత ఖర్చు చేయనుందో బడ్జెట్ సమావేశాల్లో తెలియనుంది. 2024లో సాధారణ ప్రభుత్వ రుణం- జీడీపీ నిష్పత్తి 85 శాతం ఉండగా.. అందులో ఒక్క కేంద్ర ప్రభుత్వ రుణమే 57 శాతంగా ఉంది. నిర్మలా సీతారామన్ 2024-25 బడ్జెట్ ప్రసంగంలో 2026-27 నుంచి జీడీపీలో ద్రవ్యలోటు తగ్గించేందుకు నిరంతరం ప్రయత్నిస్తామని చెప్పిన విషయం తెలిసిందే. స్తు, సేవల పన్ను అంటే జీఎస్టీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.10.62 లక్షల కోట్లకు చేరుకుంటుందని అధికార వర్గాలు అంచనా వేశాయి. కావున 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీఎస్టీ రాబడి భారీగానే ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భారతదేశ జీడీపీ వృద్ధి రేటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 10.5 శాతంగా కేంద్రం అంచనా వేసింది. కాకపోతే వాస్తవ జీడీపీ వృద్ధి 6.4 శాతంగా ఉంటుందని ఆర్థిక పండితులు చెబుతున్నారు. అయితే జిఎస్టీ పన్నులు తలకు మించిన భారంగా ఉన్నాయి. హెల్త్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్ లాంటి వాటిపైనా 18శాతం జిఎస్టీ విధించడం వల్ల సామాన్యులు గగ్గోలు పెట్టినా కేంద్రం పట్టించుకోలేదు. మొత్తంగా పన్నుల హేతుబ్దీకరణతో పాటు, ఖర్చులు తగ్గించుకునే ప్రయత్నం చేసినప్పుడే ప్రజలకు ఊరట కలుగుతుంది. అలాగే ధరల స్థిరీకరణకు చర్యలు కూడా అవసరం. ఈ రకమైన చర్యలు లేకుండా ఏ ప్రభుత్వం ఉన్నా ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు.

# ట్యాక్స్ ఫ్రీ రాష్ట్రంగా సిక్కిం




### అక్కడ ఆదాయపు పన్ను వర్తించదు
### ఎంత సంపాదించుకున్న నో ట్యాక్స్

న్యూఢిల్లీ : రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఆదాయ పన్ను కూడా ఒక అంశం కావడంతో దీనిపై ఎలాంటి నిర్ణయాలు ఉంటాయన్న దానిపై ఉద్యోగుల్లో ఏటా ఆశలు ఉంటాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభం కానుండగా, ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. టాక్స్ శ్లాబ్‌లు, మినహాయింపులపై ఎలాంటి ప్రకటన వస్తుందోనని ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. అయితే, ఆదాయ పన్ను గురించి పట్టింపే లేని రాష్ట్రం మన దేశంలోనే ఒకటి ఉంది. ఎందుకంటే, ఆ రాష్ట్రంలో ఆదాయ పన్ను 100శాతం రద్దయింది. ఆ రాష్ట్రం.. 'సిక్కిం' ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వరుసగా ఎనిమిదో బ్జడెట్ సమర్పణకు సిద్ధమయ్యారు, ఫిబ్రవరి 01 శనివారం రోజున కేంద్ర బ్జడెట్ 2025ను సమర్పిస్తారు. ఈ నేపథ్యంలో, భారతదేశంలోని ఏకైక పన్ను రహిత రాష్ట్రమైన సిక్కిం ఇప్పుడు హెడ్‌లైన్స్‌లోకి వచ్చింది. ఆదాయ పన్ను చట్టంలోని ఆర్టికల్ 371(ఈ) కింద, సిక్కిం నివాసితులు పూర్తి ఆదాయ పన్ను మినహాయింపును పొందుతారు. 1975లో, ఇండియన్ యూనియన్‌లో సిక్కిం రాష్ట్రం విలీనమైన సమయంలో, భారత ప్రభుత్వంతో ఈ రాష్ట్రం ప్రత్యేక ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందం ప్రకారం సిక్కిం ప్రజలకు పన్ను చెల్లింపు నుంచి మినహాయింపు లభించింది. ఈ ప్రత్యేక హక్కు అక్కడి ప్రజల ఆదాయాన్ని పెంచుతోంది .. పెట్టుబడులను ఆకర్షిస్తోంది. భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల మాదిరిగా కాకుండా, సిక్కిం నివాసితులు ఆదాయ పన్ను నుంచి 100 శాతం మినహాయింపు పొందారు, రూ.కోట్ల సంపాదించినా ఒక్క రూపాయి కూడా పన్ను కట్టక్కరలేదు. ఈ పన్ను రహిత ప్రత్యేకత సిక్కిం ఆర్థిక వృద్ధిని వడివడిగా నడిపిస్తోంది. పర్యాటకం, వ్యవసాయం / చిన్న వ్యాపారాలకు ప్రయోజనం చేకూరుస్తోంది. సిక్కిం సబ్జెక్ట్స్ రెగ్యులేషన్ 1961 కింద 'సిక్కిమీస్' గా గుర్తింపు పొందిన అందరు వ్యక్తులు.. తాము సంపాదించే వడ్డీ రాబడి, డివిడెండ్‌లతో సహా ప్రతి రూపాయి ఆదాయంపైనా పూర్తి పన్ను మినహాయింపు పొందుతారు. సిక్కిం ప్రజలకు లభించే ఈ ప్రత్యేక హక్కుకు భద్రత కూడా కల్పించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 371 (ఈ) / ఆదాయ పన్ను చట్టం 1961లోని సెక్షన్ 10 ద్వారా ఈ మినహాయింపునకు రక్షణ ఏర్పాటు చేశారు. భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల ప్రజలు ఒక పరిమితిని దాఖలు చేయడానికి, సాధారణంగా, జులై 31 చివరి తేదీగా ఉంటుంది. అయితే, సిక్కిం నివాసితుల ఆదాయం రూ.కోట్లకు చేరుకున్నప్పటికీ వాళ్లకు ఇన్‌కమ్ టాక్స్ రూల్స్ వర్తించవు. కాబట్టి, సిక్కిం నివాసితులు ఆదాయ పన్ను పత్రాలను కూడా సమర్పించాల్సిన అవసరం లేదు, ఐటి దాఖలు నుంచి మినహాయింపు పొందారు. ఆదాయ పన్ను చెల్లింపు మినహాయింపు మాత్రమే కాదు.. మార్కెట్ రెగ్యులేటర్ 'సెబీ', సిక్కిం నివాసితులకు పాన్ కార్డ్ అంశంలోనూ ప్రత్యేక మినహాయింపు ఇచ్చింది. భారతదేశంలోని ఇతర రాష్ట్రాల ప్రజలు షేర్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలంటే పాన్ కార్డ్ కచ్చితంగా అవసరం. ఈ విషయంలో సిక్కిం ప్రజలకు మినహాయింపు ఉంది. వాళ్లు పాన్ కార్డ్ లేకుండా కూడా స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేయవచ్చు.

# గజిబిజిగా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్

### రెండు విధానాలతో చెల్లింపు దారుల్లో గందరగోళం
### సరళీకరణ కోసం దేశ ప్రజల ఎదురుచూపు




న్యూఢిల్లీ : 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ ను, ఫిబ్రవరి 1న, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సమర్పించబోతున్నారు. ఈ బడ్జెట్ లో, కేంద్ర ప్రభుత్వం, దేశ ఆర్థిక విధానాల బ్లూప్రింట్‌ను వెల్లడిస్తుంది. పన్ను చెల్లింపుదార్లు ఈసారి బడ్జెట్ పై అధిక అంచనాలతో ఉన్నారు. పన్ను రేట్లు, రాయితీలు / మినహాయింపులపై ప్రకటనల కోసం ఎదురు చూస్తున్నారు. పాత ఆదాయ పన్ను విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి ప్రకటించవచ్చున్న చర్చ కూడా జరుగుతోంది. గత కొన్నేళ్లుగా, భారతీయ పన్నుల విధానంలో చాలా కీలక మార్పులు వచ్చాయి. ప్రస్తుతం, మన దేశంలో రెండు ఆదాయ పన్ను వ్యవస్థలు ఉన్నాయి. సంప్రదాయంగా వస్తున్న పాత పన్ను విధానానికి ప్రత్యామ్నాయంగా, 2020లో, కేంద్ర ప్రభుత్వం కొత్త పన్ను విధానాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ డేటా ప్రకారం, ఆదాయ పన్ను పత్రాలు దాఖలు చేస్తున్న వ్యక్తిగత పన్ను చెల్లింపుదార్లలో 73 శాతం మంది కొత్త పన్ను విధానాన్ని అనుసరిస్తున్నారు. ఆదాయ పన్ను చట్టంలో సెక్షన్ 80అ కింద, రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడులను మీ మొత్తం ఆదాయం నుంచి తీసివేయవచ్చు. తద్వారా పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం తగ్గుతుంది. ఉదాహరణకు, మీ ఆదాయం రూ.6 లక్షలు / మీరు రూ. 1.5 లక్షలను 80అ కింద పెట్టుబడి పెడితే, పన్ను పరిధిలోకి వచ్చే మీ ఆదాయం రూ.4.50 లక్షలు అవుతుంది, మీరు పను చెల్లించాల్సిన అవసరం లేదు. వార్షికాదాయం రూ. 6.50 లక్షల వరకు ఉన్నా మీరు పన్ను నుంచి పూర్తి మినహాయింపు పొందవచ్చు. రూ. 5 లక్షల వరకు ఆదాయంపై పన్ను లేదు / సెక్షన్ 80అ కింద రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడిపై మినహాయింపు లభిస్తుంది. అంటే మీ రూ. 6.50 లక్షల ఆదాయంపై ఎలాంటి పన్ను ఉండదు. పాత పన్ను విధానంలో స్లాబ్ రేట్లు ప్రకారం రూ. 2.50 లక్షల వరకు ఆదాయంపై పూర్తిగా పన్ను మినహాయింపు ఉంది. రూ. 2.5 లక్షల నుంచి రూ. 5 లక్షల మధ్య ఆదాయంపై 5 శాతం పన్ను, రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల మధ్య ఆదాయంపై 20శాతం పన్ను, రూ. 10 లక్షల కంటే ఎక్కువ ఆదాయంపై 30శాతం పన్ను, సీనియర్ సిటిజన్ (60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు) కొన్ని అదనపు తగ్గింపులు పొందవచ్చు. పాత పన్ను విధానంలో, మీ ఖర్చులను లెక్కించడంలో మీకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. మీ ఆదాయాన్ని ప్లాన్ ప్రకారం ఖర్చు చేస్తే, పన్ను ఆదా చేయడానికి అనేక అవకాశాలు ఉన్నాయి. కానీ ఇది సంక్లిష్టమైన ప్రక్రియ / అందరికీ సులంభంగా అర్థం కాదు. కొత్త వ్యవస్థలో పన్ను దాఖలు చేయడం సులభం. ఇందులో మీరు ఎలాంటి పెట్టుబడి లేదా వ్యయానికి సంబంధించిన లెక్కలు సమర్పించాల్సిన అవసరం లేదు. పాత విధానంలో, మీ పెట్టుబడులు / ఖర్చుల వివరాలు ఇవ్వాలి, ఇది కొంచెం గజిబిజిగా ఉంటుంది. పన్ను రేట్లు - పాత విధానంలో, పన్ను రేట్లు కొంచెం ఎక్కువగా ఉన్నాయి. కొత్త విధానంలో పన్ను రేట్లు తక్కువగా ఉండగా, రూ. 3 లక్షల వరకు ఆదాయంపై పన్ను లేదు, రూ. 6 లక్షల వరకు ఆదాయంపై కేవలం 5శాతం పన్ను మాత్రమే. ఫ్లెక్సిబిలిటీ- పాత విధానంలో, వివిధ పెట్టుబడులు / ఖర్చుల ద్వారా పన్నును తద్వారా మీ ఆదాయాన్ని ఆదా చేసుకోవచ్చు. కొత్త వ్యవస్థలో ఈ సౌలభ్యం లేదు. కానీ. పన్ను స్లాబ్‌లలో తగ్గింపు కారణంగా పన్ను తక్కువ పడుతుంది. మీ ఆదాయం, ఖర్చులు / పెట్టుబడి పద్ధతులపై ఇది ఆధారపడి ఉంటుంది. మీ ఆదాయం తక్కువగా ఉంటే / పన్ను ఆదా చేసే ఎలాంటి పెట్టుబడి లేకపోతే, కొత్త పన్ను విధానం అతనికి ప్రయోజనకరంగా ఉంటుందని టాక్స్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. మీరు పన్ను ఆదా చేయడానికి ఖఖఈ, ఇఒ÷ూ, ఔఖా లేదా ఇతర పథకాలలో పెట్టుబడి పెడితే, పాత పన్ను విధానాన్ని ఎంచుకోవడం సమంజసం. ఇందులో, పన్ను మినహాయింపుల ద్వారా ఎక్కువ ప్రయోజనాలు పొందుతారు.


# ప్రధానులుగా ఉంటూ బడ్జెట్ సమర్పణ

### నెహ్రూ నుంచి రాజీవ్ వరకు పలువురికి అవకాశం
### ఎక్కువసార్లు మొరార్జీకి దక్కిన ఛాన్స్

న్యూఢిల్లీ : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో పార్లమెంట్ ఉభయసభలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. కేంద్ర బడ్జెట్ 2025ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ప్రవేశపెట్ట నున్నారు. దీంతో మోదీ 3.0 పాలనలో మిగిలిన కాలంలో ముఖ్యమైన ఆర్థిక ప్రకటనలు, ప్రభుత్వ నిర్ణయాలు, పథకాలపై ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఈ బడ్జెట్ కీలకంగా మారనుంది. భారతదేశ బడ్జెట్ చరిత్రను చూస్తే అనేక ముఖ్యమైన అంశాలు ఉన్నాయని చెప్పవచ్చు. వాటిలో ముఖ్యంగా ఆర్థిక మంత్రులు మాత్రమే కాకుండా, ప్రధానమంత్రులు కూడా బ్జడెట్ ప్రవేశపెట్టిన సందర్భాలు ఉన్నాయి. భారతదేశ తొలి ప్రధానమంత్రి అయిన జవహర్‌లాల్ నెహ్రూ 1958లో కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టిన తొలి ప్రధానమంత్రిగా నిలిచారు. ఈ సంవత్సరంలో ముంద్రా కుంభకోణం నేపథ్యంలో అప్పటి ఆర్థిక మంత్రి టీటీ కృష్ణమాచారి రాజీనామా చేయవలసి వచ్చింది. ఆ క్రమంలో నెహ్రూ స్వయంగా ఆర్థిక మంత్రిత్వ శాఖ బాధ్యతలు స్వీకరించి, 1958లో కేంద్ర బ్జడెట్‌ను సమర్పించారు. మొరార్జీ దేశాయ్ 1977 నుంచి 1979 వరకు భారతదేశంలో జనతా పార్టీతో ప్రధానమంత్రిగా సేవలందించారు. మొత్తం 10 బడ్జెట్లతో ఆయన రికార్డు సృష్టించారు. ఇందులో 8 వార్షిక బడ్జెట్, 2 తాత్కాలిక బడ్జెట్లు ఉన్నాయి. 1959 నుంచి 1963 వరకు ఆర్థిక మంత్రిగా పనిచేసిన ఆయన, 1962లో తాత్కాలిక బడ్జెట్ ను సమర్పించారు. భారతదేశ తొలి మహిళా ప్రధాన మంత్రి అయిన ఇందిరా గాంధీ 1969లో ప్రధానమంత్రి అయ్యారు. ఆ సంవత్సరం, మొరార్జీ దేశాయ్ రాజీనామా చేసిన తర్వాత, ఆయన ఆర్థిక మంత్రిత్వ శాఖ బాధ్యతలను స్వీకరించి ఆమె 1970లో బడ్జెట్ ను సమర్పించారు. భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 1987లో, అప్పటి ఆర్థికమంత్రి వి. పి. సింగ్‌ను పదవి నుంచి తొలగించిన తర్వాత కొంతకాలం ఆర్థిక శాఖ బాధ్యతలను చేపట్టారు. ఆ సమయంలో, ఆయన కొన్ని కీలక ఆర్థిక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రపంచ ప్రఖ్యాత ఆర్థిక నిపుణుడు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 1991 నుంచి 1996 వరకు పి.వి. నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఆయన సమర్పించిన 1991 బడ్జెట్ భారతదేశ ఆర్థిక చరిత్రలో ఒక మలుపు మలుపు అని చెప్పవచ్చు. ఇది భారత ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి, సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ వంటి నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టింది. 1994లో ఆయన సమర్పించిన బ్జడెట్‌లో సేవా పన్ను ప్రవేశపెట్టడం ద్వారా ప్రస్తుతం ఇది ప్రభుత్వం ప్రధాన ఆదాయ వనరుగా నిలిచింది.

# ఆత్మకు లేవు దూరభారాలు

'ఆత్మ ఒక చోట ఉన్నా.. దూరంగా పయనించగలదు. పడుకొని ఉన్నా.. అన్ని వైపులకూ వెళ్లగలదు..'అని పై ఉపనిషత్ వాక్యానికి భావం. శరీరానికి తప్ప ఆత్మకు దూరభారాలు లేవు. తరించిపోయిన పరమాత్మ స్వరూపులైన మహానుభావులకు అసలే లేవు. ప్రేమావతారులైన శ్రీ కుసుమ హరనాథుని జీవితంలో ఇలాంటి సంఘటనలెన్నో కనిపిస్తాయి. 'ఆత్మ ఒక చోట ఉన్నా.. దూరంగా పయనించగలదు. పడుకొని ఉన్నా.. అన్ని వైపులకూ వెళ్లగలదు..'అని పై ఉపనిషత్ వాక్యానికి భావం. శరీరానికి తప్ప ఆత్మకు దూరభారాలు లేవు. తరించిపోయిన పరమాత్మ స్వరూపులైన మహానుభావులకు అసలే లేవు. ప్రేమావతారులైన శ్రీ కుసుమ హరనాథుని జీవితంలో ఇలాంటి సంఘటనలెన్నో కనిపిస్తాయి. ఆయన ఎక్కడెక్కడి భక్తులనో వెళ్లి పలకరించేవాడనీ, రక్షించేవాడనీలోక ప్రసిద్ధి. హరనాథ భక్తులైన భావనారుషి అనుభవం పరిశీలిస్తే ఈ విషయం అవగతం అవుతుంది. ప్రభు హరనాథుని భక్తకోటిలో భావనారుషి గురించి తెలియనివారు ఉండరు. విజయనగరం జిల్లా, శృంగవరపు కోట సమీపంలోని తెన్నుబొడ్డవరలో ఉండేవారాయన. ఒక వేసవిలో దువ్వాడ శ్రీ హరనాథ ఆశ్రమంలో శ్రీమతి వీరమాచనేని అనసూయమ్మగారు ఏడు రోజులు శ్రీమద్భాగవత కాలక్షేపం జరిపారు. సప్తాహం అనంతరం భావనారుషి బస్సులో అరకులోయ మార్గంలో బయల్దేరారు. దారిలో ఒక లారీ అతి వేగంగా ఎదురుగా వచ్చింది. లోయ పక్కగా వెళ్తున్న వీరి బస్సు.. పట్టుదప్పి ఒక తాటిచెట్టు లోతు లోయలో పడిపోయింది. చాలామంది ప్రయాణికులు క్షతగాత్రులయ్యారు. భావనారుషి భయంతో 'కుసుమహరా' అని గట్టిగా గురునామం స్మరించారు. ఆశ్చర్యం. వెనుకనుంచి రెండు చేతులతో నడుమును గట్టిగా పట్టుకొని, లోతైన ఆ లోయ నేలపై తనను కూర్చుండబెట్టినట్టు అనిపించింది. భావనారుషి కండ్లు తెరిచి చూస్తే నేలపై ఉన్నారు.



ఆధ్యాత్మికం

# బ్యాంకింగ్ సేవలు ప్రజలకు అందేలా చర్యలు

- ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి
- యువతకి స్వయం ఉపాధి అందేలా రుణాలను సత్వరం మంజూరు చేయాలి
- బ్యాంకర్లతో డీసీసీ డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బ్యాంకింగ్ సేవలు జిల్లాలోని ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి బ్యాంకర్లతో డీసీసీ ,డీ.ఎల్.ఆర్.సి సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ మాట్లాడుతూ, బ్యాంకుల ద్వారా ప్రజలకు అందే రుణాలు పెరగాలని, జిల్లాలో డిసెంబర్ 31 నాటికి క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తి 102% ఉందని, జిల్లాలో ప్రతి బ్యాంకు సిడి నిష్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రైతులకు పంట రుణాల క్రింద 1864 కోట్లు పంపిణీ చేయడం లక్ష్యం కాగా డిసెంబర్ చివరి నాటికి 1037 కోట్ల పంపిణీ చేశామని, పెండింగ్ లక్ష్యాన్ని చివరి క్వార్టర్ లో యాసంగి పంటకు పూర్తి చేసేందుకు కృషి చేయాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ పంట పెట్టుబడి కోసం పంట రుణాలు బ్యాంకుల నుంచి మాత్రమే తీసుకునేలా చూడాలని అన్నారు.రైతు రుణ మాఫీ సంబంధించి 54 ఖాతాలలో సోమ్ము జమ జరిగినా రైతులకు అందించడంలో ఆలస్యం వల్ల రుణమాఫీ కాలేదని, ఆ నిధులు రిటర్న్ వెళ్ళాయని అన్నారు. దీని పై పూర్తి స్థాయిలో నివేదిక అందించాలని, ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చించి ఆ నిధులు మళ్ళీ వచ్చేలా చేయాలని అన్నారు.ఆధార్ తప్పులు, ఇతర సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగని ఖాతాల సమస్యలు పరిష్కరించి సదరు రైతులకు కూడా రుణమాఫీ అందేలా చూడాలని అన్నారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ కు నిర్దేశించిన లక్ష్యంలో 79% చేరుకున్నాం అని, ఇదే దిశగా మిగిలిన లక్ష్యం సైతం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని అన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1164 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా 650 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి బ్యాంకు బ్రాంచీ నుంచి కనీసం 5 వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు చేపట్టాలని, అర్హులైన యువతకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జనవరి 27 నాటికి 4 వేల 559 స్వశక్తి సంఘాలకు 386 కోట్ల 99 లక్షలు, మెప్మా కింద 411 సంఘాలకు 49 కోట్ల 34 లక్షల బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. స్వశక్తి సంఘాలకు నిర్దేశించుకున్న లక్ష్యంలో 80 శాతం మాత్రమే పూర్తి కావడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. మహిళా సంఘాల రుణాలలో ఎన్.పి.ఏ ప్రస్తుతం 1.34 శాతం ఉందని దీనిని మరింత తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు వివిధ పథకాల క్రింద యువతకు రుణాలు అందించాలని, స్టాండ్ అప్ ఇండియా క్రింద డిసెంబర్ చివరి నాటికి 20 యూనిట్లకు 3 కోట్ల 62 లక్షల, ముద్రా రుణాల కింద 20 వేల 417 మంది లబ్ధిదారులకు 156 కోట్ల 94 లక్షల రుణాలు అందించామని తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద ప్రస్తుత సంవత్సరంలో మూడు కోట్ల 32 లక్షల విలువగల 64 యూనిట్లను గ్రౌండ్ చేయడం జరిగిందని తెలిపారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ



చూపాలని , ఈ పథకాల పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. పి.ఎం.ఎఫ్.ఎం.ఈ ను వినియోగిస్తూ ఇందిరా మహిళా శక్తి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న 28 డి.పి.ఆర్ లను పరిశీలించి అర్హులైన యూనిట్ల గ్రౌండింగ్ చేయాలని, బ్యాంకు మేనేజర్ వద్ద పెండింగ్లో ఉన్న దరఖాస్తుల పై వెంటనే నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి స్వానిధి క్రింద జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధి వ్యాపారులకు రుణాలు అందించాలని, రెండవ సారి తీసుకున్న రుణాలు చెల్లించిన ప్రతి వ్యాపారికి మూడవ సారి 50 వేల వరకు రుణం మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా జిల్లాలో 45 మరి అర్హులకు 91 లక్షల రుణం పంపిణీ చేశామని, మత్స్య శాఖ ద్వారా 81 మందికి 2 కోట్ల 54 లక్షల రుణ పంపిణీ జరిగిందని అన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ ఇన్ ఫ్రా, ఎఫ్.పి.ఓ , పశుసంవర్ధక వసతుల కల్పన క్రింద కేంద్ర ప్రభుత్వం నాబార్డ్ ద్వారా అమలు చేసే సబ్సిడీ పథకాలపై అవగాహన కల్పిస్తూ అవసరమైన వారు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ 2025-26 సంవత్సరానికి సంబంధించి వార్షిక ప్రణాళిక బుక్ లెట్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ , వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల విక్రేతలపై ఉక్కుపాదం మోపాలి

- విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి నేతల ఫిర్యాదు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో రెచ్చిపోతున్న మాదకద్రవ్యాల విక్రేతలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి విభాగం నేతలు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టరు అరుణశ్రీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయోజక్ ఠాకూర్ తారాబాయి మాట్లాడుతూ, పెద్దపల్లి కేంద్రంలోని పలు టీ కేఫ్, హెూటల్లలో మైనర్లు అడ్డాలు పెడుతూ యథేచ్చగా గంజాయి, సిగరెట్లు సేవిస్తున్నారని పేర్కొన్నారు. వారంక్రితం అమర్ నగరులోని ఒక హెూటల్లో మైనర్లకు సిగరేట్లు విక్రయిస్తుండగా తాము అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. అయినప్పటికీ సంభందిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా గంజాయి విక్రేతల ఆగడాలకు అడ్డులేకుండా పోయిందని ఆరోపించారు. ఇప్పటికైన ప్రభుత్వం కల్పించుకొని మాదకద్రవ్యాల విక్రేతలపై కొరడా ఝులిపించాలని, మైనర్ల భవిశ్యత్తు ప్రశ్నార్థకం కాకుండా చూడాలని ఫిర్యాదులో డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ప్రఖండ సంయోజక్ మూల కవిత, సహ సంయోజక్ రంగు వాణి, శ్రీవాణి, స్రవంతి తదితరులు ఉన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా నిశాంత్ రావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మండలం లోని 30 గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం మండల నూతన కమిటీ ని రాఘవ పూర్ రైతు వేదిక లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు గా దేవరానేని నిశాంత్ రావు, ప్రధాన కార్యదర్శి గా కల్లేపల్లి శ్రీలత, కోశాధికారీగా జనగామ శరత్ బాబు, ఉపాధ్యక్షులు గా కలవేణి శైలజ, సంయుక్త కార్యదర్శి గా తూముల రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ని ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో ఫయాజ్ లతో పాటు పంచాయతీ కార్యదర్శి లు శాలువా లతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# దుమ్ము రేపుతున్న ఓవర్ లోడ్ బూడిద లారీలు

- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు - రోడ్డు రవాణా శాఖ అధికారులు దృష్టి సారించాలి
- బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రాజీవ్ రహదారిపై దుమ్ము రేపుతూ వెళ్తున్న ఓవర్ లోడ్ బూడిద లారీలతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపై రోడ్డు రవాణా శాఖ అధికారులు దృష్టి సారించాలని బి ఆర్ ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.ఎన్టిపిసి బూడిదతో ఓవర్ లోడ్ తో వెళ్తున్న లారీలతో నిత్యం పలు ప్రమాదాలు జరుగుతున్నాయని,ఈ లారీలు కనీస నిబంధనలు పాటించకుండా, రోడ్డుపై ఓవర్ లోడుతో బూడిద తీసుకువెళు తుండడంతో, అతివేగం మూలంగా లారీలో ఉన్న బూడిద వెనకాలనుండి రోడ్డుపై వెదజల్లుతూ వాహనదారులు, రోడ్డుకి ఇరువైపులా ఉన్న ఇంటి ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎన్ టి పి సి నుండి నిత్యం కరీంనగర్, జగిత్యాల, వరంగల్ మొదలగు అనేక పట్టణాలకు వందల లారీలలో ఈ బూడిదను ఓవర్ లోడ్ తో తీసుకు వెళ్తున్న వాటిని అరికట్టాల్సిన అధికార యంత్రంగా మాత్రం చూసి చూడనట్లు ఉండడం ప్రజలకు శాపంగా మారిందని,ఈ బూడిద గాలిలో విపరీతంగా చేరడంతో శ్వాస పీల్చుకోవడం ద్వారా ప్రజలు అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందని, లారీలు వెనకాల వెళుతున్న వాహనదారులకు కూడా బూడిద పైకి రావడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, రోడ్డుపై కుప్పలుగా అక్కడక్కడా పడుతున్న బూడిద, దానిమీద వాహనాలు వెళ్లడంతో, ఒకేసారి దుమ్ముగా రోడ్డుపై ఆ బూడిద లేచి, ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలియజేశారు.ప్రజల ఆరోగ్యానికి, ప్రమాదాలకు నిలయంగా ఈ బూడిద లారీలనుండి వెదజల్లుతున్న బూడిద కారణమవుతుందని, ఇప్పటికైనా ఈ ఓవర్ లోడ్ తో వెళ్తున్న బూడిద లారీలపై రోడ్డు రవాణా శాఖ అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# డాక్టర్ మమతారెడ్డి - ప్రశాంత్ రెడ్డిని సన్మానించిన కెటిఆర్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గత ఐదు సంవత్సరాలుగా పెద్దపల్లి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, పెద్దపల్లి పట్టణన్ని సుందరంగా తీర్చిదిద్ది, పదవి విరమణ చేసిన మన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ మమతారెడ్డి-ప్రశాంత్ రెడ్డి గారిని తెలంగాణ భవన్లో సన్మానించిన మాజీ మంత్రివర్యులు మరియు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయినటువంటి కె తారక రామారావు ఘనంగా సన్మానించారు.

# ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

- తెలంగాణ సాంస్కృతిక సారధి ఛైర్మన్ డాక్టర్ వెన్నెల



**అల్వాల్, శుక్రవారం 31 (ది క్రైమ్ న్యూస్):** అట్టడుగు వర్గాల, ముఖ్యంగా దళితులు, వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం కలం, గళం ద్వారా పోరాడిన మహా గాయకుడు గద్దర్ అని తెలంగాణ సాంస్కృతిక సారధి ఛైర్మన్ డాక్టర్ వెన్నెల కొనియాడారు. మేడ్చల్ జిల్లా తరపున శుక్రవారం, "మహా బోధి" విద్యాలయం, భూదేవి నగర్, వెంకటాపురం, అల్వాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలకు తెలంగాణ సాంస్కృతిక సారధి ఛైర్మన్ డాక్టర్ వెన్నెల ముఖ్య అతిథిగా విచ్చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అట్టడుగు వర్గాల, ముఖ్యంగా దళితులు మరియు వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం కలం, గళం ద్వారా పోరాడిన మహా గాయకుడు గద్దర్ అన్నారు. తెలంగాణరాష్ట్ర సాధనలో ముందుండి పోరాడిరాష్ట్ర సాధనలో తన వంతు కృషి చేసారని, ప్రేరేపిత పాటలను రచించి పాడి ప్రజలలో చైతన్యం నింపారని ఛైర్మన్ అన్నారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని అల్వాల్ లో గద్దర్ స్థాపించిన మహా బోధి పాఠశాలలో గద్దర్ జయంతి వేడులకు నిర్వహించడం చాలా అనందంగా ఉందన్నారు. ఛైర్మన్ గద్దర్ పాటలను పాడి అందరిని ఉత్తేజపరిచారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు గద్దర్ రచించిన పాటలు పాడి గద్దర్ జయంతి వేడుకలను విజయవంతంగా పూర్తి చేసారు. ఈ వేడుకలలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సహాంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమునికి పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం వారు ఎంతగానో సహాకరించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన



స్టాళ్లు ఎంతో ఆకర్షనీయంగా నిలిచాయి.ఈ కార్యక్రమానికి గద్దర్ సతీమణి విమల, కుమారుడు సత్యం హాజరై గద్దర్ కు ఘనంగా నివాళులర్పించారు.

# జేఎన్టీయూహెచ్ జేఏసీ ఆధ్వర్యంలో గద్దర్ జయంతి కార్యక్రమం



**కూకట్ పల్లి జనవరి 31 (ది క్రైమ్ న్యూస్):** ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి లోని జేఎన్టీయూ లో జేఏసీ ఆధ్వర్యంలో గద్దర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జేఎన్టీయూ జేఏసీ చైర్మన్ బొట్ల బిక్షపతి మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడిన గద్దర్ కి పద్మశ్రీ ఇవ్వాలని జేయన్టీయు జేఏసీ తరపున కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆదిమల్ల పవన్ కుమార్, సుకుమార్, కె.దిలీప్, ఆర్.శివాజీ, సైద రాజ్ పుత్, టి.తేజ, ఆర్.తేజ, వేణు, ప్రభాస్, ఉదయ్ విద్యార్థులు ప్రణీత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెడదారి పట్టకుండా చదువు, క్రీడల వైపు దృష్టి సారించాలి

## • విద్యార్థులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు



**కరీంనగర్ టౌన్, జనవరి31(ది క్రైమ్ న్యూస్):** పెడదారి పట్టకుండా విద్యార్థులు చదువు, క్రీడల వైపు దృష్టి మళ్లించాలని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి కాలేజీ అఫ్ ఫార్మసీ వారు నెహ్రూ యువ కేంద్రం సహకారంతో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజతయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నవీన పోకడలకు పోకుండా చిన్నతనం నుంచే పిల్లలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. యువత పెడ దారి పట్టి జీవితాలలో నాశనం చేసుకుంటున్నారని, అందులో కూడా విద్యార్థులు ఉండడం ఆందోళన ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మాదకద్రవ్యాలకు బానిసలు కావడం అత్యంత ప్రమాదకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువకులు, విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. ఆరోగ్యంగా దేహదారోగ్యంగా ఉండాలంటే చదువు,క్రీడలు రెండింటిని సమతుల్యం చేసుకొని ముందుకు సాగాలన్నారు. క్రీడల వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన కార్యదర్శి గంద్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డి.శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు డి.వినోద్, సీహెచ్ ప్రకాశ్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ రెడ్డి, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమణారెడ్డి, ఎస్.ఎల్ గౌడ్ నాయకులు శ్రీనివాస్ రావు ,గోపు మల్లారెడ్డి, బండారి రమేశ్,పోలు రాము, రమేశ్,కొండల్ రావు తోపాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- పెద్దమ్మగుడి సంఘటనకు నాకు ఎం సంబంధం లేదు
- పేర్లు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- పెద్దపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దమ్మగుడి పేర్లు ధ్వంసంపై నాకు ఎలాంటి సంబంధం లేదని నాపై ఎమ్మెల్యే విజయరమణరావుపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని పేర్లు ధ్వంసం చేసిన వారిపై పోలీస్ కేసు పెట్టాలనే ఆలోచన లేకుండా, అది ప్రక్కన పెట్టి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పెద్దపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి పట్టణంలోని ముదిరాజుల కులస్థుల దైవం పెద్దమ్మతల్లి దేవాలయంలో కొందరు వ్యక్తులు గుడిలోకి చొరబడి బుధవారం సాయంత్రం పేర్లు ధ్వంసం చేయడంపై, కొలిపాక శ్రీనివాస్ అతని అనుచరులు తప్పుడు ఆరోపలు చేశారని శుక్రవారం రోజున ఆర్యవైశ్య భవన్లో భూతగడ్డ సంపత్ ప్రెస్ మీట్ నిర్వహించారు.తనపై వచ్చిన ఆరోపణలపై ఘాటుగా మాట్లాడుతూ పెద్దమ్మ గుడిలో ఉన్న పేర్లను ధ్వంసం చేస్తే అందులో నా ప్రామేయం ఉందనడంలో వాస్తవం లేదని నన్ను రాజకీయంగా దెబ్బ తీయాలని తప్పుడు ఆరోపణలు చేస్తూ పన్నాగాలు చేస్తున్నారని, ఎవరు ఎన్ని చేసినా ప్రజలు అందరూ గమనిస్తున్నారని అన్నారు. గుడి కట్టించిన వారి పేర్లు ధ్వంసం చేసిన వ్యక్తులు నా అనుచరులు కాదని మా కుటుంబ సభ్యులు కాదని కేవలం కుల సభ్యులు మాత్రమే అన్నారు. అలాంటిది కావాలని నాపై కక్ష కట్టి నన్ను బదునం చేయాలని చూస్తున్నారని, కమాన్ దగ్గర డబ్బులు ఇచ్చి వేరే ఉరి మహిళలను ఇతరులను తీసుకువచ్చి ధర్నా చేస్తే విలేఖరి అడిగిన ప్రశ్నలకు వారికి ఏ గుడి అనే ప్రశ్నలకు వారి దగ్గర సమాధానాలు లేవని తెలియడం లేదని అన్నారు.మీడియా ముందు రియల్ స్టేట్ చేసి భూములను కబ్జా చేస్తున్నట్లు నాకు అండగా ఎమ్మెల్యే ఉన్నట్లు ఆరోపణలు చేయడం నేను త్రీవంగా ఖండిస్తూనని నేను కాని ఎమ్మెల్యే విజయరమణారావు భూమి కబ్జా చేసినట్టు నిరూపిస్తే నేను రాజకీయాల నుండి తప్పుకుంటా అని సవాల్ చేశారు. ఎలాంటి పొరపాట్లు చేయలేదని మా తాత గారి ఆస్తిని అమ్ముకొని స్వతహాగా బతుకుతున్నాను అన్నారు, కొలిపాక శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు భూములు కొని వారికి డబ్బులు ఇవ్వకుండా వారిని వేధిస్తున్నారని చాలామందికి డబ్బులు ఇచ్చేది ఉన్నదని వీరిపై ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, అనంతరం మత్స్యశాఖ ఉపాధ్యక్షులు భూతగడ్డ శ్రీనివాస్ మాట్లాడుతూ కొలిపాక నర్సయ్యను మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ గా ఎన్నుకుంటే గుడి నిర్మాణంకి అయ్యే ఖర్చు అంత భరించుకుంటానని తెలపడంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నామని తెలిపారు. కాని గుడి నిర్మాణం చేపట్టి అందులో వారి పేర్లను కొలిపాక నర్సయ్య శంకరమ్మ వేసుకున్నారని వాటి గురించి ముదిరాజ్ సంఘంలో ఎవరికి సమాచారం ఇవ్వలేదని దానిపై కుల సభ్యులు అందరూ అభ్యంతరం తెలపగా వాటిని తొలగిస్తామన్నారని చెప్పారు కాని గడిచిన కాలంలో తొలగించకుండా ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ హింసిస్తున్నారని తన అన్న కొడుకును కారుతో గుద్ది చంపడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఆ కేసు ఇంకా పోలీస్ స్టేషన్లో ఉందన్నారు. తెలుగువాడలోని గడ్డి వినాయక మండపం తొలగించి అప్పుడు గొడవ సృష్టించారని. ఇప్పుడు తెనుగువాడలో రౌడీ వాతావరణం నెలకొందని దీనిపై అధికారులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఉపాధ్యక్షులు భూతగడ్డ శ్రీనివాస్, ముత్యాల సాగర్, కొలిపాక లక్ష్మీనారాయణ, భూతగడ్డ గణేష్, ముత్యాల భీమరాజ్, రేగుల రాయమల్లు, కొలిపాక మల్లేష్, నూనె సతీష్, నక్క సతీష్, నక్క సంతోష్, మామిడి కొమురయ్య, ముత్యాల శ్రీకాంత్, చీకట్ల సంతోష్, భూతగడ్డ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు

## - రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బి.వెంకయ్య





**శామీర్ పేట, శుక్రవారం 31 (ది క్రైమ్ న్యూస్):** పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు, శుక్రవారం తుంకుంట మునిసిపల్ దేవరయంజాల్ గ్రామంలో గల కమ్యూనిటి హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బి.వెంకయ్య హాజరయ్యారు. అంబేద్కర్ ఫోటోకు, విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజలు ఇచ్చిన అభ్యర్థనలను ఛైర్మన్ స్వీకరించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొని వారితో కలిసి భోజనం చేసారు. వెంకయ్య మాట్లాడుతూ పేదప్రజలకు న్యాయంచేయాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఒక మంచి ఆలోచన అందరూ కలిగినందుకు మనమంరం ఇకనైనా బాబా సాయబు అడుగులో నడపాలనరు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఒ ఉపేందర్ రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు

## - ముత్తారం ఎస్సై గోపతి నరేష్



**ముత్తారం.జనవరి.31.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం కేంద్రంలోని కాసర్లగడ్డ చౌరస్తా వద్ద శుక్రవారం ఎస్సై గోపతి నరేష్ వాహనాల తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు.ప్రతి ఒక్కరు వాహనాలకు సంబంధించిన పత్రాలు వాహనంలో ఉంచుకోవాలని అన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వారు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని, పరిమితికి మించిన వేగంతో వెళ్ళవద్దని సూచించారు. ద్విచక్ర వాహనాలు,ప్రైవేట్ బస్సులు,కార్లను ఆపి తనిఖీలు చేపట్టి సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అర్చరీలో మెడల్స్ సాధించిన ఆర్ఐ సంపత్



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రస్థాయి అర్చరీలో ఒక సిల్వర్, రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించిన ఆర్ఐ సంపత్ కరీంనగర్లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో కాళేశ్వరం జోన్ తరుపున ప్రాతినిధ్యం వహించిన రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో ఆర్ఐ ఎంటిఓగా పని చేస్తున్న సంపత్ రాష్ట్రస్థాయి అర్చరీలోని రికార్వ్ విభాగంలో ఒక సిల్వర్, రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఆల్ ఇండియా పోలీస్ అర్చరీ టీంకి ఈ సందర్భంగా ఆయన ఎంపికయ్యారు. ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించిన ఆర్ఐ ఎంటిఓ సంపత్‌ని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అభినందించారు.

# రోడ్డు ప్రమాద రహిత సమాజం కోసం ప్రతీ ఒక్క వాహనదారుడు పాటు పడాలి

## - రామగుండం ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వర్



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రోడ్డు ప్రమాద రహిత సమాజం కోసం ప్రతీ ఒక్క వాహనదారుడు పాటు పడాలని రామగుండం ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వర్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గోదావరిఖని ఆర్టీసీ బస్ డిపోలో శుక్రవవారం ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా రామగుండం ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్క వాహనదారుడుబాధ్యతాయుతంగా వ్యవహరించాల అన్నారు. బస్సు నడిపేటప్పుడు ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, మద్యం తాగి వాహనం నడప రాదని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, రాంగ్‌రూట్లో ఎట్టిపరిస్థితిలో డ్రైవింగ్ చేయరాదని సూచించారు. తెలియజేశారు. అనంతరంఉత్తమడ్రైవర్లనుఅభినందించారు. ఈకార్యక్రమంలో రామగుండం ఎంవిఐ కె.సంతోష్ రెడ్డి, గోదావరిఖని ఆర్టీసీ బస్ డిపో మెనేజర్ తదితరులున్నారు.

# భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు విధిస్తూ గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు శుక్రవారం తీర్పునిచ్చారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లికి చెందిన కన్నం స్వరూపను 22 సంవత్సరాల క్రితం జూలపల్లి గ్రామానికి చెందిన కోల తిరుపతికి ఇచ్చి వివాహం చేశారు. వీరికి కుమారుడు పవన్, కుమార్తె శృతి ఉన్నారు. కోల తిరుపతి నిత్యం స్వరూపను శారీరకంగా వేధిస్తూ కొట్టేవాడని, ఈ క్రమంలో నవంబర్ 6, 2020న ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో తిరుపతి తన భార్య స్వరూపను దిండుతో శ్వాస ఆడకుండా చేసి హత మార్చాడు. దీంతో మృతురాలి సోదరుడు కన్నం రాజేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి కమాన్‌పూర్ ఎస్ఐ శ్యాం పటేల్ కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టగా, అప్పటి గోదావరిఖని టూ టౌన్ సిఐ కె.లక్ష్మీనారాయణ గోదావరిఖని కోర్ట్‌లో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. అనంతరం గోదావరిఖని అదనపు జిల్లా న్యాయ స్థానంలో ఈ కేసు విచారణ జరుగగా, ప్రాసిక్యూషన్ తరుపున కమాన్‌పూర్ కోర్ట్ కానిస్టేబుల్ అశోక్, కోర్ట్ ల్యైజన్ ఆఫీసర్ కొత్తకొండ శంకర్, టూ టౌన్ ప్రస్తుత సీఐ కె.ప్రసాదరావు ఆధ్వర్యంలో 16 మంది సాక్షులను కోర్ట్‌లో ప్రవేశ పెట్టగా, కోర్టు పబ్లిక్ ప్రాసెక్యూటర్ జ్యోతి రెడ్డి ప్రాసిక్యూషన్ తరుపున తన వాధనలు వినిపించారు. నిందితునిపై నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు నిందితుడు కోల తిరుపతికి జీవిత ఖైదుతోపాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. నేరస్థునికి శిక్ష విధించటంలో కఅషి చేసిన పోలీసులను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్, డిసిపి చేతన, గోదావరిఖని ఎసిపి మడత రమేష్ అభినందించారు.

# అట్రాసిటీ నివారణ చట్టాలను ఖచ్చితంగా అమలయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలి

## - ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ వెంకటయ్య, మేడ్చెల్ జిల్లా కలెక్టరేట్



**శామీర్ పేట, జనవరి 31 (ది క్రైమ్ న్యూస్):** అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను మానవీయ కోణంగా ఆలోచించి ఒత్తిడులకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా చట్టపరమైన న్యాయం అందించే దిశగా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ వెంకటయ్య కోరారు. శుక్రవారం మేడ్చెల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ వెంకటయ్య హాజరైనారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి వాటిని తక్షణమే పరిష్కరించి బాధితులకు వెంటనే న్యాయం చేయాలని ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టే పౌరహక్కుల రక్షణ చట్టం (ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్) పీసీఆర్), అట్రాసిటీ నివారణ చట్టం (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ పీవోఏ) చట్టాలను ఖచ్చితంగా అమలయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు ఉన్న కేసుల వివరాలు వాటి పురోగతి ని ఛైర్మన్ అడిగి తెలుసుకొన్నారు. ఈ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏమాత్రం పెండింగ్లో ఉంచరాదని ఆయన సూచించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కేసులపై విచారణ చర్యలను వేగవంతం చేసి సకాలంలో బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీంతో పాటు అధికారులు ఎఫ్ఐఆర్ కేసులు నమోదు అయిన వెంటనే విచారణ దశలో ఉన్న బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విజిలెన్స్ అండ్ మానిటరింగ్కు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సభ్యులను ఈ సందర్భంగా ఛైర్మన్ కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత అధికారులు పూర్తి నిబద్ధతతో తమ విధులు నిర్వర్తించాలని అధికారులకు సూచించారు. కేసులు పెట్టిన వారిపై రకరకాల ఒత్తిడులు వస్తుంటాయని దీనిని దృష్టిలో పెట్టుకొని వారికి పోలీసులు, ఇతర శాఖలు అండగా నిలవాలని ఛైర్మన్ స్పష్టం చేశారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు లేకుండా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయంలో కేసులు నమోదైన వెంటనే త్వరితగతిన దర్యాప్తు ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ మానిటరింగ్ కమిటీకి అధ్యక్షత వహించిన మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం మాట్లాడుతూ కమీషన్ అందించిన సూచనలు పాటిస్తూ, సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీకి సంబంధించిన భూసమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను 15 పని దినాలలో అందజేయాలని ఆర్డీఓలను, తహాసీల్దార్లను ఆదేశించారు. అనంతరం ప్రజలు అందించిన వినతులను ఛైర్మన్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపిలు కోటిరెడ్డి, పద్మజారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, రాచకొండ, సైబరాబాద్ పోలీసు అధికారులు, జిల్లా ఏస్సి,ఎస్టి కమీటీ మెంబర్లు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ప్రజా యుద్ధనౌక గద్దర్ 77 వ జయంతి వేడుకలు..

**• కోట్లాది మంది అభిమానం కంటే అవార్డులు గొప్పవి కావు - మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోధ భాస్కర్**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31(ది క్రైమ్ న్యూస్,):** జాతీయ మాల మహానాడు మానుకోట జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్ ఆద్వర్యంలో ప్రజా యుద్దనౌక గద్దర్ 77 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోధ భాస్కర్ . పాల్గొని,ప్రజా యుద్ధ నౌక గద్దర్ చిత్రపటానికి నివాళులు అర్పించినారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... మనువాదుల చెప్పులు మోసే బండి సంజయ్ ప్రజా ఉద్యమ నౌక గద్దర్ అన్న గురుంచి మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు ఎట్టి పరిస్థితుల్లోనూ గద్దర్ కీ ఇచ్చేది లేదు చెప్పిన వాక్యలపై జాతీయ మాల మహానాడు భగ్గుమన్నది. గుట్కాలు అమ్ముతూ పోలీసులకు దొరికి అరెస్టు అయిన బండి సంజయ్ గద్దర్ అన్ననీ విమర్శించే స్థాయి నీకు లేదు.. అన్నారు. కోట్లాది మంది అభిమానం కంటే అవార్డులు గొప్పవి కావు. గద్దర్ అన్న పైన బండి సంజయ్ చేసిన వాక్యలను వెంటనే వెనక్కి తీసుకుని ఆ కుటుంబానికి, యావత్ గద్దరన్న అభిమానులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి లేదంటే మాలల సత్తా ఏంటో చూపిస్తాం.గద్దర్ అన్న ఆశయ సాధన కోసం అందరం కలిసి పోరాటం చేస్తేనే గద్దరన్న ఆత్మకు శాంతి కలుగుతుందని అన్నారు. జాతిని తాకట్టు పెట్టి పద్మశ్రీ అవార్డు తెచ్చుకునే దౌర్భాగ్యం మాకు లేదు అని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. ఈ కార్యక్రమములో ప్రధాన కార్యదర్శి బెజ్జం ప్రేమ్ కుమార్, పోలిట్ బ్యూరో సభ్యులు ఐలయ్య, మానుకోట ఇన్చార్జి కందుకూరు వెంకటాద్రి, నెల్లికుదురు మండల అధ్యక్షుడు, కారం ప్రశాంత్, డివిజన్ నాయకులు చెదలు ఏలియా తదితరులు పాల్గొన్నారు.

# విప్లవకారుల ఐక్యతే పీడిత ప్రజలకు విముక్తి మార్గం..

## - న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31(ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలోకి అఖిల భారత రైతు కూలి సంఘం (ఏ ఐ కే ఎం ఎస్ చంద్రన్న వర్గం) నుండి మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్కే బాబన్న తో పాటుగా 23 కుటుంబాలు న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య సమక్షంలో చేరడం జరిగింది. ఈ చేరికను స్వాగతిస్తూ గౌని ఐలయ్య మాట్లాడుతూ... భారతదేశంలో పార్లమెంట్ పాసిజం అమలు చేస్తూ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను రూపొందించి అమలు చేస్తున్నారని ఈ విధానాల వ్యతిరేకిస్తూ ప్రజాపోరాటాలను ఉద్యమాలను నిర్మిస్తున్న రైతాంగం పై, కార్మిక వర్గం విప్లవకారుల పై తీవ్ర నిర్బంధకాండ కొనసాగిస్తున్నారని అందులో భాగమే ఆపరేషన్ కగార్ అని ఈ నిర్బంధ కాండను యావత్ ప్రజానీకం, మేధావులు, బుద్ధి జీవులు, ప్రజాస్వామ్యవాదులు, ఖండించాలని ఇటువంటి పరిస్థితులలో విప్లవకారులు విడివిడిగా ఉండి సాధించేది ఏమీ ఉండదని విప్లవకారుల ఐక్యత తోనే భారత దేశంలో నూతన ప్రజాస్వామ్యక విప్లవం సాధించవచ్చుని అప్పుడు మాత్రమే భారత ప్రజలకు విముక్తి దొరుకుతుందని చెబుతూ కామ్రేడ్ ఎస్కే బాబాన్న తో పాటు 23 కుటుంబాలు న్యూడెమోక్రసీ పార్టీలకు చేరడాన్ని ఆహ్వానిస్తూ విప్లవ స్వాగతాన్ని తెలియజేస్తూ అందరికీ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి చేర్చుకోవడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు బండారి ఐలయ్య గుజ్జు దేవేందర్ శివారపు శ్రీధర్ గజ్జి లింగన్న సామ పాపయ్య తదితరులు పాల్గొన్నారు. చేరిన కుటుంబాలు (పి వై ఎల్, పి ఓ డబ్ల్యు, రైతుకూలీ సంఘాల నుండి) షేరు సత్యం, పాముల కలమ్మ, కందుకూరి యశోద, చిన్నబోయిన కొమురయ్య, చేన్నబోయిన వెంకన్న, కందుకూరి చార్వాక, లింగంపల్లి ఐలయ్య, జమ్మల దిలీప్,వెన్నం రామన్న, కత్తుల వెంకన్న, బొబ్బల లింగన్న, పిప్పాల సోమన్న, కసరబోయిన గణేశ్,మటగజం గణేష్, మర్రి ఉమా, ఆలకుంట్ల మల్లయ్య, కత్తుల ధర్మన్న, బైరి సుధాకర్, పాణిగంటి పరదేశి, నేలకుర్తి వెంకన్న, మోర లింగయ్య, వద్దుల చంద్రన్న తో పాటు తదితరులు చేరారు.




# మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దు

**- చాకచక్యంతో గంజాయి విక్రయదారులను పట్టుకున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీస్లకు అభినందనలు**

**- జనసేన పార్టీ నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**




**కూకట్ పల్లి జనవరి 31 (ది క్రైమ్ న్యూస్):** మత్తు పదార్థాలు గంజాయి, డ్రగ్స్ మొదలైన వాటి జోలికి వెళ్లి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జనసేన పార్టీ నేత, కూకట్ పల్లి నియోజకవర్గం కాంటెస్ట్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. ప్రచారమాధ్యమాల ద్వారా తనకు తెలిసిన సమాచారం ప్రకారం సుమారు 2 లక్షల విలువచేసే 24 కేజీల గంజాయి చాక్లెట్లను రాజస్థాన్ నుండి కూకట్ పల్లి ప్రాంతానికి అక్రమంగా తీసుకొచ్చి విక్రయించడానికి సిద్ధపడగా చాకచక్యంగా వల పన్ని ఉత్తర్ ప్రదేశ్ ప్రాంత వాసిని అరెస్టు చేసినందుకు ప్రేమ కుమార్ పోలీసులను అభినందించారు. ఇటీవల కాలంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో గంజాయి విక్రయం అధికంగా జరుగుతోందని వార్తలు వస్తున్నాయన్నారు. పాఠశాల దశలోనే యువత గంజాయి మత్తులో పడడం చాలా బాధాకరంగా ఉందనీ, యువత భవిష్యత్తు యమగండంగా మారుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను, పాఠశాలల, కాలేజీల ఉపాధ్యాయులు తమ విద్యార్థులను జాగ్రత్తగా గమనిస్తుండాలని, ముఖ్యంగా హాస్టల్ నిర్వాహకులు తమ హాస్టల్లో ఉంటున్న యువతీ, యువకులను పరిశీలిస్తుండాలని సూచించారు. నేటి యువత రేపటి దేశ భవిష్యత్తు అని, యువత భవిష్యత్తును కాపాడటం తల్లిదండ్రులతో పాటు ప్రజలందరి పై ఉందని ప్రేమ కుమార్ అన్నారు. గంజాయి సేవించిన, విక్రయించిన వారిపై పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రేమ కుమార్ పోలీసు అధికారులను కోరారు.

# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## - సిపిఐ డిమాండ్...




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 (ది క్రైమ్ న్యూస్):** అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి, లేకుంటే భూ పోరాటాలు తప్పవని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్ సారధి రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధర్మన్న భవన్ లో సిపిఐ మండల సమితి సమావేశం నాగర బోయిన కోటయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య వాదులను తరిమి కొట్టడంలో సిపిఐ కీలక పాత్ర నిర్వహించింది అన్నారు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి బుక్తి విముక్తి నినాదంతో సిపిఐ సిపిఐ పోరాటాల నిర్వహించి 4,500 మంది త్యాగ ఫలితంతో నిజాం పాలన నుంచి విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమి పంచి 3000 గ్రామాలను చేసిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలతో పాటు, భూ పోరాటాలు చేసి పేదలకు భూమి పంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మందభాస్కర్, పాండురంగ చారి, చింతకుంట్ల వెంకన్న,వీరవెల్లి రవి, ఎస్ కే ఇమామ్ పూజారి చొప్పరి వెంకటయ్య గుండెల కొమరయ్య మంగి సురేష్ జూకంటి రవి, రాజబోయిన శీను మండ శీను గుండెల కొమరయ్య మంగి సురేష భూక్య దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్కు కళాకారుల ఘన నివాళి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 31:** ప్రజా యుద్ధ నౌక గద్దర్ 77 వ జయంతి సందర్భంగా మంథని పట్టణంలో కళాకారులు గాన నివాళి జోహార్లు అర్పించడం జరిగింది. శుక్రవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌక్లో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా గద్దర్ సేవలను పోరాటాలను కొనియాడుతూ పాటలు పాడుతూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మంథని వెంకటస్వామి (ఢిల్లీ), దుబాస్ శ్రీనివాస్, చిలక సమ్మన్న, పులిపాక భావన, వడ్లకొండ రవి వర్మ, కోట మహేష్, నాగరాజు, మడిపల్లి దేవా, గొరింకల సురేష్ అంజలి, స్వరూప కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజాపూర్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణి..!



**రామగిరి(ది క్రైమ్ న్యూస్), జనవరి 31:** కమాన్పూర్ మండలంలోని గుండారం గ్రామ పంచాయతీ పరిధిలోని రాజాపూర్లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం నోట్ పుస్తకాలు పంపిణి చేశారు. యైటింక్లన్ కాలనీకి చెందిన లక్ష్మి బుక్ సెల్లర్ నిర్వాహకులు వరమణి లక్ష్మణ్ సోదరుడు వరమణి సత్యనారాయణ 13వ వర్ధంతిని పురస్కరించుకుని ఉద్యార్థులకు నోట్ పుస్తకాలతో పాటు పెన్నులు, పెన్సిల్లు అందజేశారు. ఈ సందర్బంగా విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నోట్ పుస్తకాలు పంపిణి చేసిన లక్ష్మణ్ కు పాఠశాలతరుపునకృతజ్ఞతలుతెలియజేశారు. ఈకార్యక్రమంలోపాఠశాలప్రధానఉపాధ్యాయులు మేరుగు రాజమౌళి, ఉపాధ్యాయులు మమత, సమతలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సత్వరంగా స్పందించండి..

## - నేరాల నివారణ, నేర చేదనే లక్ష్యంగా పనిచేయండి..

## - శాంతిభద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించండి...

## - మల్టీ జోన్-1ఐజీ చంద్రశేఖర్ రెడ్డి..



**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి):** జిల్లాలోని నేరాల నివారణ, నేరాల చేదనే లక్ష్యంగా పోలీసులు పనిచేయాలని, అలాగే ప్రజా సమస్యలపై సత్వరంగా స్పందించాలని మల్టీ జోన్ -1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ అధికారులకు సూచించారు. శుక్రవారం మల్టీజోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి జగిత్యాల జిల్లాలోనీ డిఎస్పి, సి.ఐ,ఎస్.ఐ స్థాయి అధికారులతో జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐజి చంద్ర శేఖర్ రెడ్డికి పులమొక్కను అందజేసి స్వాగతం పలికి అనంతరం సాయుధ బలగాలచే గౌరవవందనం స్వీకరించారు. ఈ సదర్భంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు, పోలీస్ అధికారుల యొక్క పనితీరు, జిల్లాలో నమోదైన కేసుల యొక్క వివరాలను ఐజికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ఉమెన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, నేర నియంత్రణ, కేసుల విచారణ తీరు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవలసిన ప్రత్యేక చర్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మల్టీజోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. సమర్థవంతమైన పోలీసు వ్యవస్థతోనే శాంతి భద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉంటాయని అన్నారు. సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని నిజాయితీ తో విధులు నిర్వహిస్తూ, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ఠలు తీసుకవచ్చే పోలీస్ అదికారులకు,సిబ్బందికి అండగా నిలుస్తానన్నారు. జిల్లాలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపులోనే ఉన్నాయని, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నేతృత్వంలో పోలీస్ అధికారులు, సిబ్బంది శాంతిభద్రతల గురించి చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొంటూ పనితీరు భేషుగ్గా ఉందని కితాబు ఇచ్చారు. ఎస్పి, డిఎస్పి లు క్రమం తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను ప్రత్యక్షంగా సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక ఆధారాలు,సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వలని, మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని ఐజీ పోలీసు అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పి లు రఘు చంధర్, రాములు , రంగా రెడ్డి, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీఖాన్, రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు, సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి,నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సురేష్ , ఎస్.ఐ లు,డిసి ఆర్ బి,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం..



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** వైరా లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం కులదేవత వాసవి మాత పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గణపతి పూజ వాసవి మాత అభిషేకాలు మహా మంగళహారతి అమ్మవారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆర్యవైశ్య మహిళలు కుంకుమార్చన భజనలు ప్రదక్షిణలు చేశారు ఆర్యవైశ్యుల కులదేవత ఆరాధ్యదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి చరిత్ర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆర్యవైశ్య సామాజిక వర్గం యొక్క ఆదిదేవతగా విశ్వసించబడతారు ఆమె కథ నైతికథ ధర్మం త్యాగం మరియు భక్తికి మార్గదర్శకంగా నిలుస్తుంది ఈ చరిత్ర ఆదిశేషుని అవతారమైన రాజశేఖర్ వంశస్తుడైన కూస్మాండ రాజు కాలంలో చోటుచేసుకుంది పుట్టుపూర్వత్తురాలు పూర్వజన్మ కథనం స్వర్గలోకంలో దేవతలు మరియు రాక్షసుల మధ్య యుద్ధం జరిగినప్పుడు దేవతలకు సహాయపడడానికి మహాలక్ష్మి మైనా దేవి మరియు పార్వతి దేవి తమ శక్తులు ఒకే రూపంగా సమకూర్చి ఓ మహా శక్తిని సృష్టించారు ఈ శక్తి భూలోకంలో వాసవి దేవిగా అవతరించింది వాసవి కన్యకా పరమేశ్వరి దేవి తన భౌతిక దేహాన్ని విడిచి భగవంతునితో ఐక్యమైన రోజునే ఆత్మార్పణ దినోత్సవంగా నిర్వహిస్తారు భూమిని విడిచి వెళ్లే ముందు తాను ఆదిపరాశక్తి దేవత అవతారం అని స్త్రీల గౌరవాన్ని కాపాడటానికి మరియు ధర్మాన్ని కాపాడటానికి ఆమె వాసవి మాత యొక్క అవతారాలు వచ్చినట్టు మహిళ భక్తులకు వివరించారు ఈ వేడుకల్లో వర్త క సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షుడు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి సెక్రటరీ నూకల శ్రీనివాసరావు నూకల వాణిశ్రీ ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు నూకల ప్రసాద రావు నూకల అన్నపూర్ణ దారా వెంకటకృష్ణ సముద్రాల మురళి కృష్ణ చల్ల వెంకటరమణ శివశంకర్ నంబూరు ప్రసాద్ తేజ సుజిత్ కిషోర్ వనమా మణి కుమారి రంగా వాసవి మిట్టపల్లి మహాలక్ష్మి మిట్టపల్లి మంజుల రాయల రోజా రాయల అన్నపూర్ణ రాయపూడి రజిని అనుమో లు సుజాత గజ్జల మణి కొదుమూరి భాగ్యలక్ష్మి అనుమో లు కుమారి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో అన్నదానం




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 31:** సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓసిపి టు లో హెడ్ ఓవర్ మెన్ గా పనిచేస్తూ, సెంటీనరీకాలని లో నివాసం ఉంటున్న సింగరేణి ఉద్యోగి దొంతుల శ్రీనివాస్ సంతోషరాణి పెళ్లి రోజు సందర్భంగా నెలకు రూ.వంద - ఆపదలో అండ అనే స్ఫూర్తితో ఏర్పడిన సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో రోడ్డు పక్కన గుడిసెలో నివసిస్తూ దినసరి కూలీ పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారికి భోజనం పాకెట్స్ లను అందివ్వడం జరిగింది. అనంతరం దొంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల సింగరేణి యువ బలగం ప్రతినిధి బుడిగే క్రాంతి పెళ్లి రోజున చేసిన కార్యక్రమం చూసిన తరువాత మేము కూడా అన్నదానం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది వెంటనే సింగరేణి యువబలగం టీం వారిని సంప్రదించగా వారు ఒప్పుకోవడంతో పాటు అన్ని ఏర్పాట్లు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలా పెద వారికి ఒక పూట భోజనం పెట్టడం చాలా ఆనందం ఇచ్చిందని ఇలాంటి ఒక గొప్ప మధుర జ్ఞాపకాన్ని మా కుటుంబానికి అందించినందుకు సింగరేణి యువ బలగం సభ్యులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. మీరు కూడా మీ ఇంట్లో జరిగే సంతోషకరమైన సమయంలో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలని ఉండి వీలు కాకపోతే మీరు సింగరేణి యువ బలగం టీం ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉల్యువ బలగం సభ్యులు బుడిగే క్రాంతి, మేకల మారుతి యాదవ్, పాశం శ్రీనివాస్, కట్ల రవి, గంది శ్రీనివాస్, అంబటి చిరంజీవి, అడిగొప్పుల శ్రావణ్, గౌడ సత్యం, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్టంపైన అవగాహన సదస్సు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 31:** లింగ నిర్ధారణ చేసే కఠిన చర్యలు తప్పవని పలువురు హెచ్చరించారు.జూలపల్లి మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ ఆడపిల్లల సంరక్షణ, లింగ నిర్ధారణ, అస్పృశ్యత, బాలల హక్కులు మరియు చట్టాలు, మహిళల హక్కులు, అలాగే బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశం వివరిస్తు , అంగన్వాడీ సేవలను, బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని, చైల్డ్ హెల్ప్ లైన్, సఖి సేవలు, సీనియర్ సిటిజన్స్ , పని ప్రదేశాల్లో మహిళల పైన జరుగుతున్న దాడులకు సంబంధించిన చట్టం, ఋతు క్రమం, సైబర్ నేరాలపై, మాదక ద్రవ్యాలు, అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్ లపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సంపత్ రెడ్డి, సిహెచ్ఓ - కలీముద్దీన్, హెల్త్ సూపర్వైజర్ వసంత, ఏ.ఎన్.ఎం లు - శారద, సరిత, రమాదేవి, కవిత, ఆశ వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

## - తెలంగాణ ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 31: మంథని:** జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంథని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని పట్టణంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేపిస్తానని, ప్రెస్ క్లబ్ సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగస్వామ్యం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని ఆయన పేర్కొన్నారు. నిత్యం ప్రజల కష్టాలతో మమేకమవుతున్న జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో మంథని నియోజక వర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దే క్రమంలో జర్నలిస్టులు సహకరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం నుండి వచ్చేటువంటి సంక్షేమ పథకాలాలో అర్హులైన జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామని ఆయన మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, కోశాధికారి తగరం రాజు, సభ్యులు దొరగోర్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# పెనాల్టీ పేరిట కాంట్రాక్ట్ కార్మికుని వేతనము నుండి రికవరీ






**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 31:** కాంట్రాక్ట్ కార్మికులకు పెనాల్టీ వేయడానికి నిరసిస్తూ సీఎంపిఎఫ్ చిట్టీలు ఇవ్వాలని డిమాండ్తో ఐఎఫ్టియూ ఆధ్వర్యంలోఆర్.జి-త్రీ జి.ఎం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. కాంట్రాక్ట్ కార్మికులు ఒక్కరోజు డ్యూటీకి రాకపోతే గైరాజర్ పేరిట సింగరేణియాజమాన్యం కార్మికుని వేతనము నుండి 720 రూపాయలు పెనాల్టీ పేరిట రికవరీ చేయడానికి నిరసిస్తూ ధర్నా చేశారు.అదేవిధంగా పెనాల్టీల వల్ల కాంట్రాక్టర్స్ టెండర్స్లో పాల్గొనలేక పోవడం వల్ల ఓసిపి-వన్, ఓసిపి-టు లోకార్మికులు రోడ్డు పాలయ్యారు. ఇలాంటి నల్ల చట్టాలను రద్దు చేయాలని ధర్నా సందర్భంగా జిఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. అదేవిధంగా గత మూడు సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుల యొక్క వేతనాల నుండి రికవరీ చేయబడ్డ సీఎం పీఎఫ్ లెక్కలను నేటికీ కార్మికులకు చిట్టీల రూపంగా ఇవ్వకపోవడం కూడా కార్మికులు ఆందోళన చెందుతూ ఈరోజు ధర్నాలో పాల్గొన్నా అనంతరం ఆర్జి-త్రీ జి.ఎం సురేంద్ర రావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్, రాష్ట్ర నాయకులు పి.రమేష్, డివిజన్ నాయకులు జి.నర్సయ్య, పీ.మొండయ్య, జి.లింగయ్య, ఎం.ఓదేలు,కనకలక్ష్మీ,శ్యామల,ఈ లక్ష్మి, ఎన్.సత్తి, ఆర్. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ తీసుకొన్న నిర్ణయం వల్ల ఇద్దరికీ చూపు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 31:** రామగిరి మండలం సెంటినరీకాలనీలో నివాసం ఉండే మాదారపు కేశవరావు కూతురు మదారపు మమత సంస్కరణ సభ వారి సగృహంలో లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ, సదాశయ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి విచ్చేసిన లయన్స్ ఆఫ్ సెంటినరీకాలనీ డైరెక్టర్స్ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, మాజి జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, సదాశయ ఫౌండేషన్ తరుపున నూక రమేష్, కొండ సమ్మయ్య హాజరై మాట్లాడుతూ కేశవరావు తమ కూతురు తమ నుండి భౌతికంగా దూరమైన చూపు ఇద్దరు అందులకు చూపు ప్రసాదించి ప్రపంచాన్ని చూసేలా చేయడానికి వారు బాధలో ఉండి కూడా గొప్పగా ఆలోచించి తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదని, దీనికి సహకరించిన కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి వారు పంపిన అభినందన పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి, సభ్యులు అల్లంకి రామారావు,సత్య రెడ్డి,మేకల మారుతి యాదవ్, పాశం శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ ,రాజశేఖర్ రెడ్డి , అరెండ ప్రకాష్, సురేందర్ రావు, శ్రీకాంత్ రావు, బుడిగే క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# సొర్ట్స్

# విరాట్ కంటే స్మిత్ గొప్ప ఆటగాడు

## ఆస్ట్రేలియా దిగ్గజ కెప్టెన్ రికీ పాంటింగ్

కరెంట్ జనరేషన్లో ఫ్యాబ్ 4గా పేరుపడిన విరాట్ కోహ్లీ, కేన్ విలియమ్సన్, జో రూట్, స్టీవ్ స్మిత్ లలో ఎవరు గొప్పవారో చెప్పమంటే మొగ్గు కచ్చితంగా కోహ్లీ వైపే ఉంటుంది. ఫార్మాట్లకు అతీతంగా పరుగులు చేయడమే కాకుండా, ఛేదనలో చేజ్ మాస్టర్ అని బిరుదులు కూడా అదుకున్నాడు. ప్రజెంట్ జనరేషన్లో 81 అంతర్జాతీయ సెంచరీలు చేశాడు. తనకు దరిదాపుల్లో ఎవరూ కూడా లేరు. అయితే గత కొంతకాలంగా కోహ్లీ విఫలమవుతుండటంతో ఫ్యాబ్ 4లో అతని స్థాయిని తగ్గించేలా వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. తాజాగా ఆస్ట్రేలియా దిగ్గజ కెప్టెన్ రికీ పాంటింగ్.. కాస్త వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ నలుగురిలో స్టీవ్ స్మితే గొప్ప ఆటగాడని తేల్చి పారేశాడు. శ్రీలంకతో జరుగుతున్న తొలిటెస్టులో అజేయ శతకాన్ని స్మిత్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టెస్టుల్లో పది వేల పరుగుల మార్కును కూడా చేరుకున్నాడు. దీంతో స్మిత్ గొప్పతనాన్ని పాంటింగ్ వర్ణిస్తున్నాడు. ఇక ఫ్యాబ్ ఫోర్లో లోని ముగ్గురితో పోల్చుకుంటే స్టీవ్ స్మిత్ అన్ని మైదానల్లో రాణించిన చరిత్ర ఉందని పాంటింగ్ గుర్తు చేశాడు. 53కిపైగా యావరేజీతో విదేశాల్లో సత్తా




చాటాడని, ఈ నెంబర్లతోనే అతనేంటో తెలుస్తోందని ఎలివేషన్లు ఇస్తున్నాడు. స్మిత్ కెరీర్లో 57 ఓవర్సీస్ టెస్టులాడి 53కిపైగా సగటుతో 5084 పరగులు చేశాడు. ఇందులో 17 సెంచరీలు, 33 ఫిఫ్టీలు ఉన్నాయి. అందులో అత్యధిక స్కోరు 215 కావడం విశేషం. ఈ గణాంకాలతో అతని జనరేషన్లో గొప్ప బ్యాటర్ గా అభివర్ణించవచ్చని పాంటింగ్ పేర్కొంటున్నాడు. ఇది ఎవరూ కాదనలేని సత్యమని పేర్కొన్నాడు. ఫ్యాబ్ ఫోర్ లో ఎవరు గొప్ప అని అడిగితే, ఆయా దేశాల వారు ఆయా దేశాల క్రికెటర్లకే ఓటు వేస్తారని, అయితే ఆటతీరును చూస్తేనే ఈ విషయంతో స్పష్టత వస్తుందని తెలిపాడు.

సొంతగడ్డపై పరుగులు ఎవరైనా సాధిస్తారని, విదేశాల్లోనే నిలకడగా రాణిస్తే గొప్పని వ్యాఖ్యనించాడు. గతంలో ఫ్యాబ్ 4 గురించి తొలిసారి వర్ణించినప్పుడు విరాట్ కోహ్లీ జోరు మీద ఉండేవాడని, జో రూట్ కాస్త దిగువన ఉండేవాడని, కానీ గత నాలుగేళ్లుగా రూట్ సత్తా చాటుతున్నాడని పాంటింగ్ పేర్కొన్నాడు. గత నాలుగేళ్లలోనే తను 19 సెంచరీలు చేసిన విషయాన్ని గుర్తు చేశాడు. ఇక టెస్టుల్లో 12వేలకు పరుగులు చేసి ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నాడు. స్మిత్ తాజాగా 10వేల పరుగుల మార్కును చేరితే, కోహ్లీ, విలియమ్సన్ ఇంకా 9వేల మార్కు దగ్గరే ఉన్నాడు. మరోవైపు పదివేల పరగుల మార్కును చేరుకోవడంతోపాటు అజేయ సెంచరీని చేసి గాలే టెస్టును స్మిత్ మరింత మధురంగా మలుచుకున్నాడు. ఈ మ్యాచ్ కు తనే కెప్టెన్ కావడం విశేషం. ఇక పదివేల పరుగుల మార్కును చేరిన 15వ బ్యాటర్ గాను నిలిచాడు. ఈ జాబితాలో ఇండియా నుంచి ముగ్గురు, ఆస్ట్రేలియా నుంచి నలుగురు, ఇంగ్లాండ్ నుంచి ఇద్దరు, పాకిస్థాన్ నుంచి ఒక్కరు, శ్రీలంక నుంచి ఇద్దరు, సౌతాఫ్రికా నుంచి ఒక్కరు, వెస్టిండీస్ నుంచి ఇద్దరు ఉన్నారు. ఇక కెరీర్లో 205వ ఇన్నింగ్స్ లోనే స్మిత్ పది వేల పరుగుల మార్కును చేరి, అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన బ్రియాన్ లారా, సచిన్ టెండూల్కర్, కుమార సంగక్కర, పాంటింగ్ తర్వాత నిలిచాడు.



## జాన్సన్ చార్లెస్ అద్భుత ఇన్నింగ్స్

### 35 బంతుల్లో 65 పరుగుల చేసిన చార్లెస్

కరేబియన్ బ్యాట్స్‌మెన్ జాన్సన్ చార్లెస్ 35 బంతుల్లో 65 పరుగులతో తుఫాను ఇన్నింగ్స్‌తో చెలరేగిపోయాడు. షార్జా వారియర్స్ ఇంటర్నేషనల్ లీగ్ టీ20 25వ మ్యాచ్‌లో అబుదాబి నైట్ రైడర్స్‌పై 4 వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. 9 మ్యాచ్‌ల్లో వారియర్స్‌కు ఇది నాలుగో విజయం కాగా, 8 పాయింట్లతో పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేరుకుంది. కాగా, నైట్ రైడర్స్‌కి 8 మ్యాచ్‌ల్లో ఇది 5వ ఓటమి కాగా, ఆరు జట్ల ఈ టోర్నీలో 6 పాయింట్లతో 5వ స్థానంలో ఉంది. తొలుత బ్యాటింగ్ చేసిన నైట్ రైడర్స్ 8 వికెట్లకు 161 పరుగులు మాత్రమే చేయగలిగింది. నైట్ రైడర్స్ తరపున కైల్ మేయర్స్ అత్యధికంగా 56 పరుగులు చేశాడు. వీరితో పాటు రోస్టన్ చేజ్ 21 బంతుల్లో 33 పరుగులు, జాసన్ హెూల్డర్ 17 బంతుల్లో 26 పరుగులు చేశారు. వారియర్స్ ఆటగాడు ఆడమ్ జంపా 4 ఓవర్లలో 27 పరుగులిచ్చి మూడు వికెట్లు తీయగా, ఆడమ్ మిల్నే 33 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. 162 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వారియర్స్ 19 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి ఛేదించింది. చార్లెస్ 35 బంతుల్లో 65 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను ఆరు ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదాడు. అతనితో పాటు టామ్ కూల్హర్ కాడ్మోర్ 21 బంతుల్లో 39 పరుగులు చేశాడు. వీరిద్దరి మధ్య 66 పరుగుల భాగస్వామ్యం కూడా ఉంది. ఈ లీగ్ సీజన్‌లో చార్లెస్‌కి ఇది మూడో అర్ధశతకం. వరుసగా రెండో హాఫ్ సెంచరీ బాదేశాడు. ఐపీఎల్ 2025 వేలంలో ఈ ఆటగాడిపై ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపలేదు. కాగా, ఈ లీగ్‌లో 9 మ్యాచ్‌లలో 291 పరుగులు చేశాడు. నిజానికి, %ఖూా% 2025 మెగా వేలంలో చార్లెస్‌కు కొనకపోవడం గమనార్హం. వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మెన్ చార్లెస్ రూ. 75 లక్షల బేస్ ధరతో వేలంలోకి ప్రవేశించాడు. అయితే ఏ ఫ్రాంచైజీ అతనిపై ఆసక్తి చూపలేదు. అతను అమ్ముడవ్వలేదు. అతను %ఖూా% 2023లో కోల్‌కతా నైట్ రైడర్స్‌లో భాగమయ్యాడు. లిటన్ దాస్ స్థానంలో అతడిని రూ. 50 లక్షలకు నైట్ రైడర్స్‌లో చేర్చారు. కానీ, అతనికి అరంగేట్రం చేసే అవకాశం రాలేదు.






## సచిన్ ఖాతాలో మరో ఘనత

### టెండూల్కర్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ గతంలో ఎన్నో ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్నాడు. భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న తో పాటు అర్జున్ అవార్డు, ఖేల్ రత్న, పద్మశ్రీ, పద్మ విభూషణ్, మహారాష్ట్ర భూషణ్ తదితర పురస్కారాలు సచిన్ కీర్తి కిరీటంలో చేరాయి. అలాగే, ఐసీసీ, బీసీసీఐ కూడా సచిన్‌ను పలు క్రీడా అవార్డులతో సత్కరించాయి. ఇప్పుడు మరో గొప్ప గౌరవాన్ని అందుకోనున్నాడు సచిన్. శనివారం (ఫిబ్రవరి 1న) అంటే రేపు జరిగే బీసీసీఐ వార్షిక అవార్డు వేడుకలో క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్‌ను లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించనున్నట్లు సమాచారం. ముంబైలోని ప్రధాన కార్యాలయంలో జరగనున్న ఈ అవార్డు వేడుకలో బీసీసీఐ సచిన్ టెండూల్కర్‌ను లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించనుంది. గతేడాది జరిగిన వార్షిక అవార్డు వేడుకలో రవిశాస్త్రి, మాజీ వెటరన్ వికెట్ కీపర్ ఫరూక్ ఇంజనీర్ కల్నల్ %జఖ% నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకున్నారు. సచిన్ భారత్ తరఫున రికార్డు స్థాయిలో 200 టెస్టులు, 463 %ాణ×%లు ఆడాడు. అంటే మొత్తం 664 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఈ కాలంలో టెస్టుల్లో 15921 పరుగులు, వన్డేల్లో 18426 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీల రికార్డు కూడా సచిన్ పేరిట ఉంది. ఈక్రమంలోనే బీసీసీఐ సచిన్ ను కల్నల్ నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు తో సత్కరించేందుకు సిద్ధమైంది. సికే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు విషయానికి వస్తే.. సచిన్ కంటే ముందు భారత క్రికెట్‌లోని కొందరు మాత్రమే ఈ గౌరవాన్ని అందుకున్నారు. చివరిసారి అంటే 2023లో టీమిండియా మాజీ కోచ్ రవిశాస్త్రికి ఈ అవార్డు లభించింది. అతని కంటే ముందు లాలా అమర్‌నాథ్, సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హజారే, కెఎన్ ప్రభు, హేము అధికారి, సుభాష్ గుప్తే, మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ కూడా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు. వీరితో పాటు సునీల్ గవాస్కర్, బిబి నింబాల్కర్, చందు బోర్డే, బిషన్ సింగ్ బేడి, ఎ వెంకటరాఘవన్, ఇఎఎస్ ప్రసన్న, బిఎస్ చంద్రశేఖర్, మొహిందర్ అమర్‌నాథ్, సలీం దురానీ, అజిత్ వాడేకర్, కపిల్ దేవ్, దిలీప్ వెంగ్‌సర్కర్, సయ్యద్ కిర్మాణి, పద్మాకర్ గోయల్, రాజిందర్ గోయల్ కె. ఫరూక్ ఇంజనీర్‌కు సికె నాయుడు అవార్డు లభించింది.

## భారీ ఆధిక్యం దిశగా ఢిల్లీ

### కెప్టెన్ ఆయుష్ బదోని కీలక ఇన్నింగ్స్

### దారుణంగా విఫలమైన విరాట్ కోహ్లీ

ప్రతిష్ఠాత్మక రంజీ ట్రోఫీ 2024-25లో భాగంగా రైల్వేస్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 96 ఓవర్లలో 7 వికెట్లకు 334 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌తో దేశవాళీ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(15 బంతుల్లో 6) దారుణంగా విఫలమైనా.. కెప్టెన్ ఆయుష్ బదోని(77 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో 99) జట్టును ఆదుకున్నాడు. తృటిలో శతకాన్ని చేజార్చుకున్నా.. టీ20 తరహా బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అతనికి తోడుగా సుమిత్ మథుర్(189 బంతుల్లో 7 ఫోర్లతో 78 బ్యాటింగ్) రాణించాడు. లోయరార్డర్ బ్యాటర్ ప్రణవ్ రాజ్‌వంశీ(90 బంతుల్లో 7 ఫోర్లతో 39) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. సుమిత్ మథుర్‌తో పాటు సిద్దాంత్ శర్మ(15 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం ఢిల్లీ ఆధిక్యం 93 పరుగులకు చేరింది. సౌరాష్ట్ర బౌలర్లలో హిమాన్షు సంగ్వాన్, కునాల్ యాదవ్ రెండేసి వికెట్లు తీయగా.. రాహుల్ శర్మ, అయాన్ చౌదరి, కర్ణ్ శర్మ తలో వికెట్ తీసారు. అందుబాటులో ఉన్న టీమిండియా ఆటగాళ్లంతా తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ అల్టిమేటం జారీ చేయడంతో 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత విరాట్ కోహ్లీ రంజీ ట్రోఫీ బరిలోకి దిగాడు. కానీ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. 15 బంతుల్లో 6 పరుగులే చేసి వెనుదిరిగాడు. హిమాన్షు సంగ్వాన్ వేసిన అద్భుతమైన ఇన్‌స్వింగర్‌ను కోహ్లీ కవర్ డ్రైవ్ ఆడే ప్రయత్నం చేశాడు. కానీ బంతిని అంచనా వేయడంలో విఫలమై మూల్యం చెల్లించుకున్నాడు. బ్యాట్‌ను మిస్సైన బంతి.. ప్యాడ్ గ్యాప్ నుంచి దూసుకెళ్లి ఆఫ్ సైడ్ వికెట్‌ను లేపేసింది. ఈ డెలివరీకి కోహ్లీ బిత్తరపోయాడు. నిరాశగా పెవిలియన్ చేరాడు. కోహ్లీ కోసం స్టేడియానికి పోటెత్తిన అభిమానులు.. అతని వైఫల్యంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. కోహ్లీ విఫలమైనా.. కెప్టెన్ ఆయుష్ బదోనీ, సుమిత్ అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో జట్టును ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు 133 పరుగులు జోడించారు. ఈ భాగస్వామ్యం ఢిల్లీకి ఆధిక్యాన్ని అందించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రైల్వేస్ 241 పరుగులకు ఆలౌటైంది. ఉపేంద్ర యాదవ్(177 బంతుల్లో 10 ఫోర్లతో 95) శతకం చేజార్చుకోగా.. కర్ణ్ శర్మ(105 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 50) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఢిల్లీ బౌలర్లలో నవ్‌దీప్ సైనీ, సుమిత్ మూడేసి వికెట్లు తీయగా.. సిద్దాంత్, మనీ గ్రేవల్ రెండేసి వికెట్లు పడగొట్టారు.

## టీమ్ఇండియా ప్లేయర్స్‌తో ఫ్రెండ్లీగా ఉండొద్దు!

### వాళ్లు అలా చేసే ఛాన్స్ ఉంది

### పాక్ క్రికెటర్లకు మాజీ కెప్టెన్ వార్నింగ్

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం అగ్ర టీమ్స్? అన్నీ సంసిద్ధమవుతున్న తరుణంలో పాకిస్థాన్ మాజీ కెప్టెన్ మొయిన్ ఖాన్ కీలక వ్యాఖ్యలు చేశారు వ్యాఖ్యానించారు. తమ ప్లేయర్లను భారత క్రికెటర్లతో స్నేహం చేయొద్దని ఆయన హెచ్చరించారు. అయితే ఈ క్రికెటర్ వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర దుమారం రేపుతోంది. కానీ ఆయన అనడానికి వెనక కారణం ఉందని తాజాగా మొయిన్ స్పష్టం చేశారు. తనకు ప్లేయర్లపై ఎటువంటి అగౌరవం లేదని తెలిపిన ఆయన, మైదానంలో వారితో స్నేహపూర్వకంగా ఉండటం సరైంది కాదన్నదే తన అభిప్రాయమని పేర్కొన్నారు. మైదానంలో పోటీతత్వం ఉంటేనే గెలవాలన్న పట్టుదల వస్తుందని పేర్కొన్నారు. గౌరవించడం మంచిదే కానీ, ప్రొఫెషనలిజానికి ఉన్న లిమిట్స్?ను క్రాస్? చేయకూడదని ఆయన హెచ్చరించాడు.'రీసెంట్?గా భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌లను చూస్తుంటే నాకు ఓ విషయం అర్థం కావట్లేదు. టీమ్ఇండియా క్రికెటర్లు క్రీజ్‌లోకి వచ్చినప్పుడల్లా మా ఆటగాళ్లు వెళ్లి వారి బ్యాట్లను చెక్ చేయడం వారి భుజాలను తట్టడం, వారితో స్నేహంగా మాట్లాడటం వంటివి చేస్తున్నారు. వారందరూ అలా ఎందుకు చేస్తున్నారో నాకు అస్సలు తెలియట్లేదు. ఇక్కడ నేను అపోనెంట్? ప్లేయర్?ను గౌరవించద్దని చెప్పట్లేదు. గతంలో మా సీనియర్లు ఒకటే మాట అనేవారు. భారత్‌తో క్రీజులోకి దిగినప్పుడు ఎటువంటి మినహాయింపులు ఇవ్వకూడదని అంటారు. మైదానంలో వారితో కనీసం మాట్లాడటం కూడా చేయొద్దని సూచించేవారు.

# టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌కు టీమిండియా

## ఇంగ్లండ్ తొమ్మిది వికెట్ల తేడాతో చిత్తుగా ఓటమి

అమ్మాయిలు అదరగొట్టారు. మలేషియా వేదికగా జరుగుతోన్నఐసీసీ అండర్ -19 మహిళల టీ20 ప్రపంచకప్ లో భారత జట్టు ఫైనల్ కు దూసుకెళ్లింది. శుక్రవారం (జనవరి 31) ఇంగ్లండ్ తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కాగా ఐసీసీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. ఇక ఆదివారం (ఫిబ్రవరి 02) జరిగే ఫైనల్ మ్యాచ్ లో భారత జట్టు దక్షిణాఫ్రికాతో అమీ తుమీ తేల్చుకోనుంది. ఇక సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే ఈ నిర్ణయం విఫలమైందనే చెప్పాలి.




ఎందుకంటే ఇంగ్లండ్‌ను భారత్ 113 పరుగులకే పరిమితం చేసింది. దేవినా పెర్రిన్, కెప్టెన్ అబి నార్గ్రోవ్ మినహా మరే ఇంగ్లండ్ బ్యాటర్లు రాణించలేకపోయారు. టీమిండియా బౌలర్లు ఆద్యంతం కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఇంగ్లండ్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 113 పరుగులు మాత్రమే చేసింది . సెమీ ఫైనల్‌లో పరుణికా సిసోడియా తన సత్తా చాటింది. ఇంగ్లండ్ బ్యాటర్లకు మూకుతాడు వేయడంలో ఆమె కీలక పాత్ర పోషించింది. ఈ మ్యాచ్ లో 4 ఓవర్లలో 21 పరుగులు ఇచ్చి 3 వికెట్లను తీసింది పరుణికా. ఆ తర్వాత ఈ టోర్నీలో అద్భుత ప్రదర్శన చేస్తోన్న వైష్ణవి శర్మ కూడా ఇంగ్లండ్ వెన్ను విరిచింది. 4 ఓవర్లలో 23 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టింది. ఆయుషి శుక్లా 2 వికెట్లు పడగొట్టింది. ఇక 114 పరుగుల లక్ష్యాన్ని భారత్ ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష 29 బంతుల్లో 5 ఫోర్ల సాయంతో 35 పరుగులు చేసి ఔటైంది. గొంగడి కమలినితో కలిసి 60 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మరోవైపు బ్యాటింగ్‌లో జి కమలిని రాణించింది. ఆమె 50 బంతుల్లో 8 ఫోర్ల సాయంతో అజేయంగా 56 పరుగులు చేసింది ఆ తర్వాత మిగిలిన పనిని కమలిని, సానికా షెల్కే విజయం సాధించారు. మొత్తానికి భారత్ 15 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి భారత్ టార్గెట్ ను అందుకుంది. తద్వారా భారత్ వరుసగా రెండోసారి ఫైనల్‌కు చేరింది. ఫైనల్‌లో భారత్ దక్షిణాఫ్రికాతో తలపడనుంది.

# విశ్వజ

# చేద్దామా.. 75 చాలెంజ్!



ఇప్పుడంతా.. '75 హార్డ్ చాలెంజ్' ట్రెండ్ కొనసాగుతున్నది. 2025 నూతన సంవత్సర తీర్మానాల్లో.. ఇప్పుడిదే వైరల్‌గా మారింది. దీని గురించి కొత్తగా వింటున్నవారు మాత్రం.. '75 హార్డ్ చాలెంజ్' అంటే ఏమిటి? దీని నియమాలేంటి? దీన్ని కొనసాగించడం వల్ల కలిగే లాభాలేంటి? నష్టాలేంటి? అనే విషయాలపై ఆరా తీస్తున్నారు. ఈక్రమంలో '75 హార్డ్ చాలెంజ్' గురించి వ్యాయామ నిపుణులు ఇలా వివరిస్తున్నారు. '75 హార్డ్ చాలెంజ్'లో కఠిన నియమాలను పాటించాల్సి ఉంటుంది. అందులో ప్రధానమైనది.. 75 రోజులపాటు ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలి. జంక్‌ఫుడ్‌కు, మద్యానికి దూరం పాటించాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా రోజుకు రెండుసార్లు చొప్పున 45 నిమిషాలపాటు వ్యాయామం చేయాలి. ఈ రెండు వ్యాయామాల్లో ఒకటి కచ్చితంగా ఇంటి బయటే చేయాల్సి ఉంటుంది. పార్క్, జిమ్, ఆరుబయట ప్రదేశాలను ఎంచుకోవచ్చు. రోజూ మూడు లీటర్ల మంచినీళ్లు తాగాలి. ప్రతిరోజూ కనీసం 10 నిమిషాలపాటు ఒక నాన్ ఫిక్షన్ పుస్తకం చదవాలి. కొంచెం కష్టమైనా.. ఇష్టంగా ఫాలో అయిపోతే మానసికంగా, శారీరకంగా ఎంతో మార్పు కనిపిస్తుందని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. ఈ చాలెంజ్‌లోకి దిగినవారిలో చాలామంది.. 75 రోజులు పూర్తయినా ఈ నియమాలను కొనసాగిస్తూనే ఉన్నారట. ప్రతిరోజూ వ్యాయామం చేయడం, ఆహార అలవాట్లు మెరుగుపడటం, పుస్తకాలు చదివే పద్ధతిలోనూ వారు చాలా మార్పులు గమనిస్తున్నారట. 75 రోజులపాటు ఫాలో కావడం వల్ల.. ఈ చాలెంజ్ ప్రభావాలు త్వరగా వదిలిపోవని నిపుణులు చెబుతున్నారు. బయటి ఆహారాన్ని మానేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు డబ్బుకూడా ఆదా అవుతుందని అంటున్నారు. ఇక పుస్తకాలు చదవడం.. ఆలోచనా విధానంలో మార్పులు తీసుకొస్తుంది. ఇలా.. ఇష్టపడి చేస్తే చాలెంజ్‌ను పూర్తి చేయడంతోపాటు దీర్ఘకాలంపాటు కొనసాగించవచ్చని సలహా ఇస్తున్నారు.



## జుట్టు పెరుగుదలను అడ్డుకుంటున్న ఈ ఆహారాలతో జాగ్రత్త!

చాలామంది తమ జుట్టు పెరగడం లేదని తమ జుట్టు ఆరోగ్యంగా లేదని బాధపడుతూ ఉంటారు. అటువంటి వారు జుట్టు పెరగడానికి తీసుకునే ఆహారాలను గురించి తెలుసుకొని వాటిని తింటే జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. మన జుట్టుకు కూడా పోషకాలు కావాలి. ఆ పోషకాలు ఏ ఆహారంలో ఉంటాయో తెలుసుకొని కచ్చితంగా తినాలి. అప్పుడే మన జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. జుట్టు పెరుగుదలను నిరోధించే ఆహారాలు ఇదే సమయంలో జుట్టు పెరగడానికి తినాల్సిన ఆహార పదార్థాలను తెలుసుకోవడమే కాకుండా మన జుట్టు పెరుగుదలను అడ్డుకుంటున్న ఆహారాల గురించి కూడా మనం తెలుసుకోవాలి.మన జుట్టు ఆరోగ్యాన్ని దెబ్బతీసి మన జుట్టు పెరుగుదలను అడ్డుకునే అనేక ఆహారాలు ఉంటాయి. కొన్ని రకాల చెత్త ఆహారాలు మీ జుట్టు రాలిపోయేలా చేస్తాయి. జుట్టు పెరుగుదలను అడ్డుకుంటాయి. అటువంటి వాటిలో ముఖ్యంగా చెప్పవలసింది ఎక్కువగా స్వీట్లు, కేకులు తినడం. %జుఇజూవతీం జఅవషం టతీశీఎ జుఇజూశ్రీశీతీవ వీశీతీవ చాశ్రీంశీ =ముం% ఒకప్పుడు ఐఏఎస్..ఇప్పుడు తెలుగు ఇండస్ట్రీలో కత్తిలాంటి హీరోయిన్ ఇవి తింటున్నారా? మీ జుట్టు రాలిపోవటం పక్కా చక్కెరతో తయారు చేసిన ఆహారాలను తింటే జుట్టు త్వరగా రాలిపోతుంది. చక్కెర అధికంగా ఉండే ఆహారాలు తినడం వల్ల ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది హార్మోన్లలో అసమతుల్యతకు కారణం అవుతుంది. జుట్టు రాలిపోవడానికి దోహదం చేస్తుంది. అధికంగా చక్కెర ఉన్న ఆహారాలు తీసుకోవడం జుట్టుకుదుళ్ళను దెబ్బతీస్తుంది. ఇవి తింటే జుట్టు పెరగటం కష్టమే ఇక వేపుళ్ళు.. కొంతమంది డీప్ ఫ్రై చేసిన ఆహారాలను ఎక్కువగా తింటారు. డీప్ ఫ్రై చేసిన ఆహారాలలో ట్రాన్స్ ఫ్యాట్, అనారోగ్య కరమైన నూనెలు ఉంటాయి. ఇవి జుట్టు ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తాయి. విపరీతంగా ఉప్పు వేసిన ఆహారాలు కూడా జుట్టు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఉప్పు ఎక్కువగా తినడం గుండె ఆరోగ్యానికి మంచిది కాదు. ఉప్పు ఎక్కువగా తినడం జుట్టు సమస్యలకు కూడా కారణం అవుతుంది. ఇవి తింటే చుండ్రు సమస్యతో జుట్టు రాలిపోతుంది అధికంగా ఉప్పు తీసుకోవడంతో డిహైడ్రేషన్ సమస్య వస్తుంది. ఇది మన జుట్టుకుదుళ్ళు సహజ నూనెలను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఫలితంగా జుట్టు పొడిబారిపోయి రాలిపోతుంది. జుట్టు పెరగకుండా నిరోధించే ఆహారాలలో పాల ఉత్పత్తులు ఒకటి. పాలు కొన్నిసార్లు మన జుట్టు నూనె ఉత్పత్తిని పెంచి చుండ్రు సమస్యకు మొటిమల సమస్యకు కారణం అవుతాయి. %=వషీఎవఅవవ ఖీశీతీశీబ% "పెదవుల రంగును బట్టి మీ ఆరోగ్య సమస్యలు తెలుసుకోవచ్చు!" జుట్టు ఆరోగ్యం కోసం వీటిని తినేటప్పుడు జాగ్రత్త జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే వాటిలో పాలు కూడా ఒకటి కాబట్టి పాల పదార్థాలు జుట్టు ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయి. హై మెర్క్యూరీ ఫిష్.. ట్యూనా, స్వోర్డ్ ఫిష్, మాకేరేల్ వంటి కొన్ని చేపలలో అధిక స్థాయిలో మెర్కురీ ఉంటుంది. ఇక ఈ చేపలను తినడం వల్ల ఇది జుట్టు రాలడానికి కారణం అవుతుంది. జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఈ ఆహారాల విషయంలో జాగ్రత్తగా ఉండండి.

## పైనాపిల్ తింటే గర్భిణి స్త్రీలకు ప్రమాదామా..?



గర్భధారణ సమయంలో పైనాపిల్ తినడం సురక్షితమా కాదా అనే ప్రశ్న చాలా మంది గర్భిణీ స్త్రీల మనసులో ఉంటుంది. పైనాపిల్‌లో ఉండే బ్రోమెలైన్ అనే ఎంజైమ్ గర్భాశయ సంకోచాలను ప్రేరేపిస్తుందని, దీని వల్ల గర్భస్రావం అయ్యే ప్రమాదం ఉందని చాలా మంది నమ్ముతారు. అయితే, ఈ నమ్మకం ఎంతవరకు నిజం? పైనాపిల్ గురించి తెలుసుకోవలసిన విషయాలు పైనాపిల్‌లో బ్రోమెలైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది మాంసాన్ని కరిగించే గుణం కలిగి ఉంటుంది. కొంతమంది ఈ ఎంజైమ్ గర్భాశయ కణజాలాన్ని కూడా కరిగించవచ్చు అని భావిస్తారు. పైనాపిల్ తినడం వల్ల గర్భస్రావం అయ్యే అవకాశం ఉందనే నమ్మకానికి శాస్త్రీయ ఆధారాలు చాలా తక్కువ. బ్రోమెలైన్ గర్భాశయ సంకోచాలను ప్రేరేపించవచ్చు అనేది నిజమే. కానీ, పైనాపిల్‌లో ఉండే బ్రోమెలైన్ మొత్తం గర్భాశయాన్ని సంకోచింపజేయడానికి సరిపోదు.గర్భస్రావానికి అనేక కారణాలు ఉంటాయి. వీటిలో హార్మోన్ల అసమతుల్యత, జన్యుపరమైన లోపాలు, గర్భాశయ సంక్రమణలు మొదలైనవి ఉన్నాయి. %జుఇజూవతీం జఅవషం టతీశీఎ జుఇజూశ్రీశీతీవ వీశీతీవ చాశ్రీంశీ =ముం% బాలకృష్ణతో సినిమాలు చేయకు..హీరోయిన్‌కు భర్త కండిషన్..? నిపుణులు ఏమి చెబుతున్నారు? చాలా మంది నిపుణులు పైనాపిల్‌ను మితంగా తీసుకోవడం గర్భధారణ సమయంలో సురక్షితమే అని చెబుతున్నారు. అయితే, ప్రతి గర్భధారణ భిన్నంగా ఉంటుంది కాబట్టి, పైనాపిల్ తినే ముందు మీ వైద్యునితో సంప్రదించడం మంచిది. ముఖ్యమైన అంశాలు పైనాపిల్‌ను మితంగా తీసుకోవడం ముఖ్యం. ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల అజీర్తి, గ్యాస్, హార్ట్ బర్న్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.మొదటి త్రైమాసికంలో పైనాపిల్ తినడం గురించి కొంతమంది నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే ఈ సమయంలో గర్భం బలహీనంగా ఉంటుంది.ఏదైనా ఆహారాన్ని గర్భధారణ సమయంలో తీసుకునే ముందు మీ వైద్యుని సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. చివరగా: పైనాపిల్ తినడం వల్ల గర్భస్రావం అయ్యే అవకాశం ఉందనే నమ్మకానికి శాస్త్రీయ ఆధారాలు చాలా తక్కువ. అయితే, ప్రతి గర్భధారణ భిన్నంగా ఉంటుంది కాబట్టి, పైనాపిల్ తినే ముందు మీ వైద్యునితో సంప్రదించడం మంచిది.

## జాదూ జడావు

ఫ్యాషన్ ప్రపంచంలో భారతదేశానికి చెందిన సంప్రదాయ దుస్తులు, నగలు ఎప్పుడూ ప్రత్యేకమే! మగువల మేనిపై మెరిసిపోయే ఆభరణాలకు మనదేశమే పుట్టినిల్లు. సంక్లిష్టమైన కళానైపుణ్యంతో రూపొందిన జడావు ఆభరణాలకు పూర్వం ఉన్న ఆదరణ అంతా ఇంతా కాదు. రాచరికపు శోభను ఇనుమడింప జేసేలా రాళ్లను పొదిగే ప్రత్యేక నైపుణ్యాన్ని జడావు కళగా పిలిచేవారు. అలా రూపుదిద్దుకున్న ఆభరణాలు జడావు నగలుగా ప్రసిద్ధి. నేటికీ పెండ్లిళ్లు, పండుగలు లాంటి సంప్రదాయ వేడుకల్లో ఈ భారీ నగలను ధరిస్తున్నారు. పట్టుచీర మీదికైనా, లంగావోణీ, గాగ్రా పైకి కూడా ఇవి అందంగా నప్పుతాయి. ఇందులో భారీ కంఠాభరణాలు, చోకర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కెంపులు, వజ్రాలు, పచ్చలు, వైడూర్యాలు ఇలా విలువైన రత్నాలను ఎలాంటి జిగురు లేకుండా నగల ఆకృతుల్లో పొదగడమే కాకుండా, ఎలాంటి ఎనామిల్ ఫినిషింగ్ లేకుండా రూపొందించడమే జడావు నగల ప్రత్యేకత. తరాల కిందటి నగలను ఈ తరం మెచ్చే విధంగా రూపొందిస్తున్నారు డిజైనర్లు. రాళ్ల కాంబినేషన్‌లోనూ వైవిధ్యాన్ని చూపుతూ అతివల మనసు దోచేస్తున్నారు. ఈ తరహా నగలు బంగారంలోనే కాకుండా ఇమిటేషన్ జువెలరీగానూ అందుబాటులోకి వచ్చాయి. వన్‌గ్రామ్ గోల్డ్, ఆక్సిడైజ్డ్ సిల్వర్‌లోనూ ఇవి దొరుకుతున్నాయి. ఎందుకు ఆలస్యం.. మీరూ ఒకసారి ట్రై చేయండి.



# మార్కెట్

## బంగారం, వెండి బిగ్ ట్విస్ట్..

బడ్జెట్ ముందే పెరిగిన ధరలు.. కొనేందుకు సామాన్యుల ఆందోళన..

ఈరోజు జనవరి 31 అంటే బడ్జెట్‌కు ఒక రోజు ముందు బంగారం, వెండి ధర భారీగా పెరిగింది. బడ్జెట్‌కు ముందు పసిడి ధర ఇంతలా పెరగడం ఇన్వెస్టర్లను ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు వరుసగా మూడో రోజు కూడా బంగారం ధర పెరగడం గమనార్హం. అయితే ఒక విధంగా బంగారం ధరలు సామాన్యులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. గత వరం రోజుల్లోనే పసిడి ధర వేలల్లో పెరిగింది. ఇక ఈ ఒక నెలలో చూస్తే సుమారు 5వేల వరకు ఎగబాకింది. ఈ నెల మొత్తంలో రెండు మూడు రోజులు మినహా మిగిలిన అన్ని రోజుల్లో పసిడి, వెండి ధరలు పెరుగుతూ వస్తున్నాయి. మరోవైపు రానున్న పెళ్లిళ్ల సీజన్లో బంగారం, వెండి ధరలు ఎ మేరకు పెరుగుతాయో అని ఆందోళన చెందుతున్నారు. నిపుణుల అంచనా ప్రకారం రానున్న బడ్జెట్ సమావేశాల తరువాత బంగారం, వెండి మరింతగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయని భావిస్తున్నారు. అలాగే ధరల పెంపు ట్రెండ్ ఇలానే కొనసాగితే తులం ధర లక్షకు చేరిన ఆశ్చర్యపోవాల్సిన పని లేదు అని చెబుతున్నారు. "బంగారం ధర రికార్డ్.. అల టైం హైకి పసిడి, వెండి.. సామాన్యులకు చుక్కలే.. " 22 క్యారెట్ల బంగారం 1 గ్రాము ధర రూ. 120 పెరిగి రూ.7,730, 24 క్యారెట్ల బంగారం ధర రూ.131 పెరిగి రూ.8,433, 18 క్యారెట్ల 1 గ్రాము ధర రూ.6,325తో రూ.98 పెరిగింది. వెండి ధర 10 గ్రాములకి రూ.985 వద్ద రూ.20 పెరిగింది. ఇవాళ 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర చూస్తే రూ.77,300, నిన్నటి ధర రూ.76,100, దింతో రూ.1,200 పెరిగింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర చూస్తే రూ.84,330 నిన్నటి ధర రూ.83,020 దింతో రూ.1,310 ఎగిసింది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర చూస్తే రూ.63,250, నిన్నటి ధర రూ.62,270 అంటే రూ.980 పెరిగింది.




## ఎల్ అండ్ టీ, ఐటీ స్టాక్స్ దన్నుతో సెన్సెక్స్ 740 పాయింట్లు లబ్ధి..




### 23,500 ఎగువన నిఫ్టీ..!

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు లాభాలతో ముగిశాయి. శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే ఆర్థిక సంవత్సరా (2025-26) నికి ప్రవేశ పెట్టనున్న వార్షిక బడ్జెట్ సానుకూలంగా ఉంటుందన్న అంచనాల మధ్య శుక్రవారం ఎల్ అండ్ టీ, ఐటీ స్టాక్స్ మద్దతుతో పుంజుకున్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం వృద్ధిరేటు 6.3-6.8 శాతం మధ్య ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం సమర్పించిన ఆర్థిక సర్వే కూడా దేశీయ స్టాక్ మార్కెట్లకు ఊతమిచ్చింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 740.76 పాయింట్లు లబ్ధి పొందితే, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 258.90 పాయింట్లు పుంజుకుని 23,500 పాయింట్ల ఎగువన 23,508.40 పాయింట్ల వద్ద స్థిర పడింది. నెస్లే ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంక్ నాలుగు శాతం చొప్పున లాభ పడ్డాయి.అంతర్గత ట్రేడింగ్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 790.11 పాయింట్ల లబ్ధితో 77,549.92 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 281.2 పాయింట్ల వృద్ధితో 23,530.70 పాయింట్ల గరిష్ట స్థాయికి చేరుకుంది. బీఎస్ఈ -30 సెన్సెక్స్‌లో టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్, మారుతి, ఐటీసీ భారీగా లబ్ధి పొందగా, ఐటీసీ హొటల్స్, బజాజ్ ఫిన్ సర్వ్, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు నష్టపోయాయి. ఆసియా మార్కెట్లలో టోక్యో మార్కెట్ పాజిటివ్‌గా ముగిసింది. సియోల్ నష్టపోగా, షాంఘై, హాంకాంగ్ స్టాక్ మార్కెట్లకు శుక్రవారం సెలవు. అమెరికా మార్కెట్లు గురువారం లాభాలతో ముగిశాయి. గురువారం భారత్ ఈక్విటీ మార్కెట్లలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.4,582.95 కోట్ల విలువైన వాటాలు కొనుగోలు చేశారు. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 0.13 శాతం పుంజుకుని 76.97 డాలర్లు పలుకుతోంది.

## దొడ్ల డెయిరీ 280 కోట్ల పెట్టుబడి

హైదరాబాద్, జనవరి 30: ప్రముఖ పాల ఉత్పత్తుల సంస్థ దొడ్ల డెయిరీ లిమిటెడ్ అంచనాలకుమించి రాణించింది. డిసెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను రూ. 63.56 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.41.33 కోట్లతో పోలిస్తే 54 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. కంపెనీ ఆదాయం రూ.752.5 కోట్ల నుంచి రూ. 912.20 కోట్లకు చేరుకున్నట్లు వెల్లడించింది. వ్యాపార విస్తరణలో భాగంగా రూ.280 కోట్ల పెట్టుబడితో మహారాష్ట్రలో నూతన పాల శీతలీకరణ ప్లాంట్‌ను నెలకొల్పబోతున్నట్లు కంపెనీ ఎండీ దొడ్ల సునీల్ రెడ్డి తెలిపారు. ఈ నిధులను కంపెనీ అంతర్గత వనరుల ద్వారా సేకరిస్తున్నట్లు, అలాగే రోజుకు 17.1 లక్షల లీటర్ల పాలను రైతుల నుంచి సేకరించి ప్రాసెసింగ్ చేస్తున్నట్లు చెప్పారు.

FOR HEALTHIER LIFE ®
DODLA DAIRY

## వరుసగా ఎనిమిదోసారి.. రికార్డు బ్రేక్ చేయనున్న నిర్మలమ్మ

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరో సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు (%మీనివ ఎఅర్శీతీఎ%). ప్రస్తుత ఆర్థిక సంవత్సరాని (2025-26)కి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను రేపు నిర్మలమ్మ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. వరుసగా ఎనిమిదో సారి కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించనున్నారు. తద్వారా వరుసగా ఎనిమిదిసార్లు (8%ష్ట జశీఅంవఎబఅజవ దీబఎస్త్రవ్%) పార్లమెంటలో కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు నెలకొల్ప నున్నారు. నిర్మలమ్మ ఇప్పటికే ఒక తాత్కాలిక బడ్జెట్, ఏడు పూర్తిస్థాయి బడ్జెట్‌లు సమర్పించిన విషయం తెలిసిందే. రేపు అంటే ఫిబ్రవరి ఒకటో తేదీన సమర్పించే బడ్జెట్ ఎనిమిదవది. ఈ బడ్జెట్‌తో వరుసగా ఎనిమిదోసారి బడ్జెట్‌ను సమర్పించిన ఆర్థిక మంత్రిగా నిర్మలమ్మ రికార్డు సృష్టించనున్నారు. ఈ బడ్జెట్‌తో మాజీ ప్రధాని మోరార్జీ దేశాయ్ 10 బడ్జెట్‌ల రికార్డుకు నిర్మలమ్మ చేరువకానున్నారు. మాజీ ప్రధాని మోరార్జీ దేశాయ్ 1959-1964 మధ్య ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో మొత్తం 6 బడ్జెట్‌లు, 1967-69 మధ్య 4 బడ్జెట్‌లు సమర్పించారు. మాజీ ఆర్థిక మంత్రులు పి చిదంబరం 9 బడ్జెట్‌లు, ప్రణబ్ ముఖర్జీ 8 బడ్జెట్‌లను సమర్పించారు. అయితే, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలో వరుసగా ఎనిమిది బడ్జెట్‌లను ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించబోతున్నారు. అంతేకాదు మోదీ హయాంలో అత్యధిక బడ్జెట్‌లను సమర్పించిన మంత్రిగా కూడా నిలవనున్నారు.

# ఇరిగేషన్ అధికారులపై మంత్రి ఆనం తీవ్ర ఆగ్రహం

### హాఫ్‌మైండ్‌తో పనులు చేయొద్దని సూచన



అమరావతి :ఇరిగేషన్ అధికారులపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 2058వ సంవత్సరం లోపు తాగునీటిని అందించాలనే లక్ష్యంతో అమృతధార పథకం చేపట్టినట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా 46 మండలాల్లోని గ్రామాలకు తాగునీరు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అమృతధార పథకం కోసం రూ.8400 కోట్ల నిధులు విడుదల చేసినట్లు గుర్తుచేశారు. అమృతధార పథకం కోసం డీపీఆర్‌లు సిద్ధం చేయడంలో ఇరిగేషన్ అధికారులు వైఫల్యం చెందారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై స్పష్టంగా లేని రిపోర్ట్ ప్రభుత్వానికి అధికారులు ఇచ్చారని.. ఇలాంటి ధోరణిని వారు వెంటనే మార్చుకోవాలని హెచ్చరించారు. హాఫ్ మైండ్ వర్క్ చేయొద్దని మందలించారు. అధికారులు పనిలో నిమగ్నమై సరైన డీపీఆర్ పంపించాలని అన్నారు. అధికారులకు తెలిసిందే రూల్ అనేలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. అధికారులు ఇచ్చే రిపోర్ట్‌పై శనివారం క్యాబినెట్‌లో తాను వివరించాల్సి ఉంటుందని అన్నారు. సమగ్రత లేని రిపోర్ట్‌తో ప్రాజెక్ట్ పనులు మధ్యలో ఆగిపోతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రాజెక్ట్‌లను పరిశీలించాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు సరిగా వినియోగించుకోకపోతే వృథా అవుతాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. గ్రామీణ వ్యవస్థను మెరుగు పరచడం, శుద్ధి చేసిన నీటిని ప్రజలకు అందించడం అమృతధార పథకం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం కేంద్ర పథకాలు, అవకాశాలను ఉపయోగించుకోకుండా నిర్లక్ష్యం చేశారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకం ప్రణాళికను ప్రారంభించిందని అన్నారు. గ్రామాల్లో కొళాయిలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికీ తాగునీరు అందించాలనేది తమ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ఈ పథకం విజయవంతం చేసేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. ఎక్కడైతే పెద్ద రిజర్వాయర్లు, ప్రాజెక్టులు ఉన్నాయో అక్కడ అమృతధార పథకం ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వం ప్రణాళిక అని వివరించారు. సోమశిల నుంచి 23మండలాలు, కండలేరు ప్రాజెక్ట్ నుంచి మరో 23మండలాలకు తాగునీరు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. రూ.8, 400 కోట్ల నిధులతో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 46మండలాలకు 2058 సంవత్సరానికి లక్ష్యంగా పెట్టుకుని తాగు నీరు ఇస్తామని అన్నారు. సోమశిల నుంచి 1.5 టీఎంసీలు, కండలేరు నుంచి 2.6 టీఎంసీలు ఉపయోగించుకుంటామని చెప్పారు. పాత రిజర్వాయర్లు తొలగించి.. వాటి స్థానంలో కొత్తవి నిర్మిస్తామని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగకుండా గత జగన్ ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేశారని... ఇప్పుడు మళ్లీ ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభించామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## సీఐడీ మాజీ డీజీ సంజయ్ సస్పెన్షన్ పొడిగింపుకు నిర్ణయం

అమరావతి : సీఐడీ మాజీ డీజీ, ఐపీఎస్ అధికారి సంజయ్‌పై సస్పెన్షన్ పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ ఏడాది మే 31 వరకు సస్పెన్షన్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సంజయ్ సస్పెన్షన్‌ను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిర్ధారించింది. సంజయ్ సస్పెన్షన్‌పై నియమించిన కమిటీ ఇటీవల భేటీ అయ్యింది. సంజయ్‌పై సస్పెన్షన్ పొడిగించాలని కమిటీ నిర్ణయించింది. దీంతో సంజయ్ సస్పెన్షన్ పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఐడీ మాజీ చీఫ్‌గా, అగ్నిమాపకశాఖ డీజీగా ఉన్న సమయంలో పలు అవకతవకలకు పాల్పడ్డారని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన నివేదికను పరిశీలించిన ప్రభుత్వం ఆయన కేసును ఏసీబీకి అప్పగించింది. కేసు నమోదు చేసిన ఏసీబీ ప్రాథమిక సాక్ష్యాధారాలున్నాయని నివేదిక ఇవ్వడంతో పాటు ఆయనపై క్రిమినల్ కేసును నమోదు చేసింది. దీంతో సంజయ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆయన సస్పెన్షన్‌ను కేంద్రహోంమంత్రిత్వ శాఖ కూడా నిర్ధారించింది. ఈ నేపథ్యంలో సంజయ్ సస్పెన్షన్‌పై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సమావేశమై.. ఆయన సస్పెన్షన్‌ను పొడిగించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా మే 31 వరకు పొడిగిస్తూ కమిటీ సిఫార్సు చేసిన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. కాసేపటి క్రితమే సంజయ్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ ఆర్డర్స్ పాస్ చేసింది సర్కార్.

## అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

### అత్యంత శక్తివంతమైన దేవత వాసవీ కన్యకాపరమేశ్వరి

అమరావతి : జిల్లాలోని పెనుగొండలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయానికి చేరుకున్న సీఎంకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కలియుగ పార్వతీదేవిగా అహింసా, శాంతి, సంపద గురించి చాటి చెప్పిన దేవతా వాసవి కన్యకా పరమేశ్వరి అని అన్నారు. 2600 ఏళ్ల క్రితం అహింస జరగకూడదని 102 మంది గోత్రీకులతో ఆత్మార్పణ చేసుకున్న మహిమాన్వురాలు వాసవి కన్యకాపరమేశ్వరి అని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఆర్యవైశ్యులే కాకుండా అందరి భక్తుల మన్ననలు పొందుతున్న ఏకైక దేవత వాసవి కన్యకా పరమేశ్వరి అని చెప్పారు. తొలిసారిగా వాసవి కన్యక పరమేశ్వరి అమ్మ వారిని దర్శించుకోవడం ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఆర్యవైశ్యులు సమాజంలో కష్టపడి పనిచేసి నీతి నిజాయితీగా సంపాదించిన సంపాదనలో సమాజ శ్రేయస్సు కోసం ఖర్చు చేయటం వారి రక్తంలోనే ఉందన్నారు. ఆర్యవైశ్యులు ధనాన్ని ధర్మ కార్యక్రమాలకు వినియోగించడం అభినందనీయమని కొనియాడారు. ఆర్యవైశ్యులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి తెలివితేటలతో అభివృద్ధి పరచాలన్నది ప్రభుత్వ ధ్యేయమని చెప్పుకొచ్చారు. ప్రజల కోసం ప్రభుత్వం వాట్సప్ గవర్నర్స్ ప్రారంభించామని తెలిపారు. ఫోన్లలో పోస్టు చేసిన మెసేజ్‌కు తక్షణమే సమాధానం ఇస్తామన్నారు. 2047 విజన్ 2.0 స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నది ఆర్యవైశ్యులే అని వెల్లడించారు. రాష్ట్రాన్ని చల్లగా చూడాలని ఆ కన్యకా పరమేశ్వరుని మొక్కుకున్నానన్నారు. అమ్మ ఆశీస్సులతో ఈ పెనుగొండ పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాగా.. ఉండవల్లి నివాసం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో పెనుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న సీఎంకు నేతలు ఘన స్వాగతం పలికారు.

## ఎమ్మెల్సీ కోడ్ ముగిశాక డీఎస్సీ నోటిఫికేషన్


### టీచర్ల బదిలీలపై ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తీసుకొస్తాం
### జగన్ ఫీజు బకాయిలు 3వేల కోట్లు పెట్టారు
### విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడి




అమరావతి : రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మార్చిలో ప్రక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఈ మేరకు డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లోకేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు. ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ ఉంటోందన్నారు. ప్రతీ శుక్రవారం కమిషనర్ ఉపాధ్యాయులకు వారి సమస్యలపై అందుబాటులో ఉంటున్నారని.. తాను కలుస్తున్నట్లు తెలిపారు. టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని.. అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామని మంత్రి వెల్లడించారు. జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 3 వేలు కోట్లు పెట్టి దిగిపోయారని విమర్శించారు. ‘మేము మా విడతగా రూ.800 కోట్లు చెల్లింపులు చేశాం. జగన్ పెట్టిన జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వైసీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉంది‘ అని మండిపడ్డారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తున్నామన్నారు. అలాగే జగన్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చేది కూడా తామే అని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను వైసీపీ ప్రభుత్వం గందరగోళం చేసిందని వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. నాయకులు, పార్టీ శ్రేణులు ఎదుగుదల కోసం ఒకే పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువ ఉండకూడదనే ప్రతిపాదన తెచ్చానన్నారు. దీనిపై విస్తృత చర్చ తర్వాత పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గ్రామ స్థాయి నాయకుడు మండల స్థాయికి, మండలి స్థాయి వాళ్లు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి ఎదిగేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు. తెలుగుదేశం సంస్థాగత నిర్మాణం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. అధినేత మినహా ఈ విధానం తనతో సహా అందరికీ వర్తింప చేస్తేనే కొత్తతరం రాజకీయాల్లోకి వస్తుందన్నారు. 40 ఏళ్లుగా పార్టీ పటిష్ఠంగా పనిచేస్తోందంటే అందుకు కారణం ఎన్టీఆర్ వేసిన బలమైన పునాదే అని అన్నారు. ఇదిలావుంటే పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పోలీసుల అత్యుత్సాహంపై నారా లోకేష్ అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో పోలీసులు ఎందుకు ఎక్కువ ఉన్నారంటూ మంత్రి సీరియస్ అయ్యారు. ఇంతమంది పోలీసులు ఎందుకు వచ్చారనే దానిపై అధికారులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో జరిగే పొలిట్ బ్యూరో సమావేశానికి ఇంతమంది పోలీసులు అవసరమా అని అధికారులను అడిగారు. బందోబస్తు పేరుతో పార్టీ కార్యాలయానికి వచ్చే కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి ప్రతిరోజు కార్యకర్తలు వస్తారు కాబట్టి, వారి వారి సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే కార్యకర్తలను పోలీసులు ఇబ్బంది పెట్ట వద్దంటూ హితువు పలికారు. ‘మా పార్టీకి కార్యకర్తలే బలం... కార్యకర్తలు సమస్యలపై వచ్చినప్పుడు పోలీసులు హడావుడితో వారిని ఇబ్బంది పెట్టొద్దు‘ అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## మా నాన్న ఆశీర్వాదం వల్లే పద్మభూషన్ వచ్చింది

### సొంత లాభం కొంతమానుకొని సమాజం కోసం చేయాలి : నందమూరి బాలకృష్ణ



హైదరాబాద్,జనవరి31(ఆర్ఎన్ఎ): మా నాన్న గారి ఆశీర్వాదం వల్లే పద్మ భూషణ్ వచ్చింది’ అని నందమూరి బాలకృష్ణ అన్నారు. శుక్రవారం నాడు బసవతారకం ఆస్పత్రిలో బాలయ్యకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. పద్మ భూషణ్ తనను వరించిందన్నారు. పదవులు మనకు అలంకారం కాదని.. మనకు పదవులు అలంకారం కావాలని అన్నారు. తాను ఎప్పుడూ ఏదీ ఆశించి చేయలేదన్నారు. ఇది తన నాన్న ఆశీర్వాదం అని పేర్కొన్నారు. ఇలాంటి సన్మానాలు మరింత బాధ్యతను పెంచుతాయని చెప్పారు. ఇంకా చాలా విషయాలు బాలయ్య మాట్లాడారు. ‘నాకు వచ్చిన ఈ అవార్డు మీకు అందరికి వచ్చినట్లే. ఈ రోజు నాకు వచ్చిన అవార్డు రేపు మీకు రావచ్చు. స్వంత లాభం కొంత మానుకొని సమాజం కోసం పని చేయండి. వరుసగా నాలుగు సినిమాలు హిట్ అవటం, వరుసగా మూడుసార్లు గెలవటం, ఇప్పుడు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉంది. నా కుటుంబం అయిన.. బసవతారకం, హిందూపూర్ నియోజకవర్గం ప్రజలు వారికి అవార్డు వచ్చినట్లు భావిస్తున్నారు. ఎన్నో జన్మల పుణ్యం అయితే ఇలాంటి కుటుంబం దొరుకుతుంది. కాలం మారుతుంది. క్యాన్సర్ పెరుగుతుంది. దానికి తగ్గట్లుగా మనం పయనించాలి. కొత్త మెషినరీస్‌కి స్వాగతం పలకాలి. మా అమ్మ గారి ఆశయం కోసం ఎంతో మందికి తక్కువ ఖర్చుతో వైద్యం చేస్తున్నాం. సహకారం అందిస్తున్న దాతలకి, ప్రభుత్వాలకి, బ్యాంకర్స్‌కి కృతజ్ఞతలు. కళారంగానికి చేసిన సేవలు మరువలేనిది. దానికి గుర్తింపే ఈ గొప్ప అవార్డు. ఏ సినిమా చేసినా ఎంతో ఆలోచించి చేస్తాం. ఈ అవార్డు మా నాన్న, అమ్మకి అంకితం. మా నాన్న ఎన్నో సేవలు చేశారు. ఆయనకి భారతరత్న రావాలి.’ అని బాలకృష్ణ అన్నారు. పద్మ భూషణ్ అవార్డు అందుకున్న సందర్భంగా నందమూరి బాలకృష్ణకు బలవతారకం ఆస్పత్రిలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలకృష్ణ, వసుంధర దంపతులు హాజరయ్యారు. బసవతారకం హాస్పిటల్‌లో అడ్వాన్స్‌డ్ రోబోటిక్ డివెన్సీ ఎక్విప్‌మెంట్‌ను బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బాలయ్య.. దీని ద్వారా అతి తక్కువ ఖర్చుతోనే అత్యంత తక్కువ పెయిన్‌తో ఖచ్చితమైన వైద్యం అందించే వీలుంటుందని చెప్పారు. శస్త్ర చికిత్సలో అత్యాధునిక వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని, ఈ విషయంలో గర్వపడుతున్నామని పేర్కొన్నారు. 800 లకు పైగా రోబోటిక్ సర్జరీలు చేశామని బాలకృష్ణ తెలిపారు. దేశంలోనే ఇన్ని రోబోటిక్ సర్జరీలు చేసిన ట్రస్ట్ ఒక్క బసవతారకం హాస్పిటల్ మాత్రమేనని చెప్పారాయన. కార్పొరేట్ హాస్పిటల్స్‌తో పోలిస్తే యాభై శాతం తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తున్నామన్నారు. రోబోటిక్ సర్జరీ ద్వారా క్యాన్సర్ రోగులు త్వరగా కోలుకుంటారని.. సంకల్పం, సేవ బలంతో ముందుకు సాగుతున్నామని బాలయ్య పేర్కొన్నారు.

## ఏపీకి ప్రత్యేక హోదాపై ప్రశ్నించాలి

### హోదా ఇవ్వకపోతే కేంద్రానికి మద్దతు ఉపసంహరించుకోవాలి : షర్మిల



అమరావతి : కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు ఏపీకి ప్రత్యేక హోదా గురించి ప్రశ్నించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. హోదా ఇవ్వకపోతే తక్షణమే కేంద్రానికి మద్దతును ఉపసంహరించుకోవాలన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే కేంద్రాన్ని ప్రత్యేక హోదాపై నిలదీయాలని చంద్రబాబుకు రాసిన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు. మీ మద్దతుతో అధికారం అనుభవిస్తున్న నరేంద్ర మోదీ రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కూటమి పార్టీ ఎంపీలు తమ గళాన్ని విప్పాలని సూచించారు. 10 ఏళ్లు హోదా ఇస్తామని ప్రధాని హామీని ప్రశ్నించాలన్నారు. కూటమి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోతే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని హెచ్చరించారు. 2014లో బీజేపీ ప్రత్యేక హోదా ఇస్తుందని ఎన్డీయేలో భాగస్వామ్యమై కేంద్ర క్యాబినెట్‌లో పదవులు అనుభవించారని, ప్రస్తుత కేంద్ర మంత్రి వర్గంలోనూ ప్రాతినిధ్యం అనుభవిస్తున్న దృష్ట్యా హోదాపై స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అప్పుల్ల ఉందని, కొత్తగా అప్పులు పుట్టడం లేదని, రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలని చెప్పే మీరు హోదాతోనే సంపద సృష్టి జరుగుతుందని తెలుసుకోకపోవడం మీ అవివేకానికి నిదర్శనమని విమర్శించారు.

## టీటీడీ అన్న ప్రసాదానికి రూ. కోటి విరాళం

అమరావతి : తిరుమల వేంకటేశ్వరస్వామికి చెన్నైకి చెందిన ఓ భక్తుడు భారీ విరాళాన్ని అందజేశారు. సెన్సార్ క్యాపిటల్ కంపెనీ ఎండీ, సీఈవో వెంకటేష్ కన్నపన్ టీటీడ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ. కోటి డీడీని శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి శుక్రవారం అందజేశారు. జనవరి 8న తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయపడిన భక్తురాలికి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పరిహారాన్ని అందించారు. కడప జిల్లా వీరపునాయనపల్లి మండలం, సర్వరాజుపేట కాలనీకి చెందిన బాధితురాలు జి. శైలజ గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందింది. ఈ సందర్భంగా రూ. 2 లక్షల డీడీని శుక్రవారం తిరుమలలోని చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో బాధితురాలికి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, శాంతారాంతో కలిసి అందజేశారు.

### సోషల్‌మీడియాలో అసభ్య పోస్టులు పెడితే కఠిన చర్యలు : డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా

అమరావతి : సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ కొత్త డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా అన్నారు. నూతన టెక్నాలజీ సహాయంతో రాష్ట్రంలో నేరాలను అరికడతామని వెల్లడించారు. శుక్రవారం విజయవాడలో ఏర్పాటు చేసిన డీజీపీ ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏపీ పోలీసు శాఖలో ద్వారకా తిరుమలరావు చెరగని ముద్ర వేశారని, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు అనేక చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల నియంత్రణకు ఈగల్ టీమ్ ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర కార్యక్రమాలను వివరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ టెక్నాలజీతో పోలీసుల సేవలను కొనసాగిస్తామని కొత్త డీజీపీ అన్నారు. నూతన డీజీపీగా నా శక్తిమేర పనిచేస్తానని పేర్కొన్నారు. పదవీ విరమణ చేస్తున్న ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లు చూశానని అన్నారు. సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారామని వివరించారు. గడిచిన కొన్ని రోజులుగా సైబర్ క్రైమ్, గంజాయి, చిన్నారులపై నేరాల నియంత్రణకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. విపత్తుల సమయంలో ఏపీ పోలీసులు సాహసోపేతంగా పని చేశారని వివరించారు. క్రమ శిక్షణ, నిజాయితీ, సంకల్పం కలిగి ఉంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు.

## సీఎం బందోబస్తుకు వెళ్తున్న ఎస్ఐ ఆత్మహత్య

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు పెనుగొండ పర్యటనకు వెళ్తూ ఓ వీఆర్ ఎస్సై ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఏపీలో జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు గ్రామీణ పీఎస్‌లో వీఆర్‌లో ఉన్న ఎస్ఐ ఏజీఎస్ మూర్తి స్టేషన్‌లో తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సీఎం చంద్రబాబు శుక్రవారం పెనుగొండలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వీఆర్‌లో ఉన్న మూర్తికి బందోబస్తు విధులు అప్పగించారు. నిన్న భీమవరం డిపో నుంచి తుపాకీ తెచ్చుకుని తణుకు గ్రామీణ పీఎస్‌కు రిపోర్టు చేయడానికి వచ్చాడు. అయితే శుక్రవారం ఉదయం స్టేషన్‌లో వెంట తెచ్చుకున్న తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఒక్కసారిగా తుపాకీ పేలిన శబ్దం రావడంతో స్టేషన్‌లో ఉన్న సిబ్బంది అప్రమత్తమై అక్కడికి చేరుకుని పరిశీలించగా అప్పటికే ఆయన మృతి చెందాడు.



## స్టైలిష్‌తో అదరగొడుతున్న ఆ హీరో భార్య

పై ఫొటోలో అల్ట్రా స్టైలిష్ లుక్‌లో మెరిసిపోతున్నదెవరో గుర్తు పట్టారా? ఆమె ఓ టాలీవుడ్ హీరో సతీమణి. పెళ్లికి ముందు పలు సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. సహాయక నటిగానూ మెరిసింది. అయితే పెళ్లి తర్వాత కుటుంబానికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చింది. సినిమాలకు క్రమంగా దూరమైపోయింది. అయితే సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్ లో ఉంటోంది. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ గ్లామర్ అండ్ ఫ్యాషనబుల్ ఫొటోస్, వీడియోలను అందులో షేర్ చేస్తుంటుంది. అలా తాజాగా ఆమె షేర్ చేసిన కొన్ని ఫొటోలు తెగ వైరలవుతున్నాయి. ఇందులో ఆమె అల్ట్రా స్టైలిష్ లుక్ లో కనిపించింది. అది కూడా రాత్రి పూట రోడ్డు మీద పోజులిచ్చింది. వీటిని చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు షాక్ అవుతున్నారు. హీరో సతీమణి ఇంత స్టైలిష్ లుక్‌లోకి మారిపోయిందేంటి? అని క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ ఈ అందాల తార ఎవరో గుర్తు పట్టారా? తను మరెవరో కాదు వరుణ్ సందేశ్ సతీమణి వితికా షేరు. వితిక 11 సంవత్సరాల వయస్సులో బాలనటిగా తన నటన జీవితాన్ని ప్రారంభించింది. 2008లో అంతు ఇంతు ప్రీతి బంతు (తెలుగులో ఆడవారి మాటలకు అర్థాలే వేరులేలే కలర్స్ స్వాతి పాత్ర) కన్నడచిత్రంతో సినీరంగ ప్రవేశంచేసింది.ఆ తరువాత కన్నడలోనే 2009లో ఉల్లాస ఉత్సాహ సినిమాలో నటించింది. 2009లో ప్రేమించు రోజుల్లో అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైంది. ఆ తర్వాత సందడి, ఝుమ్మంది నాదం, భీమిలి కబడ్డీ జట్టు, ప్రేమ ఇష్క్ కాదల్, పడ్డానండి ప్రేమలో మరి, మహాబలిపురం సినిమాల్లో హీరోయిన్ గా, సహాయక నటిగా అలరించింది.


## ప్రియాంక చోప్రాకు టాప్ రెమ్యునరేషన్

బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. లాంగ్ గ్యాప్ తర్వాత ఈ భామ ఆర్ఆర్ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్-ఎస్ఎంబీ 29తో ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పైకి గ్రాండ్ రీఎంట్రీకి రెడీ అయిందని తెలిసిందే. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ చిత్రీకరణ కొనసాగుతున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఇదిప్రియాంకా చోప్రా తెలుగులో ఫుల్ లెంగ్త్ రోల్‌లో నటిస్తోన్న తొలి సినిమా అని తెలిసిందే. ఈ సినిమాకు తీసుకుంటున్న రెమ్యునరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తాజా కథనాల ప్రకారం జక్కన్న ప్రాజెక్ట్ కోసం ప్రియాంకా చోప్రా ఏకంగా రూ.30 కోట్లు తీసుకుంటుందట. ఇదే నిజమైతే రీఎంట్రీ తర్వాత ప్రియాంకా చోప్రా తీసుకుంటున్న భారీ మొత్తం అవుతుందంటున్నారు సినీ జనాలు. మరి దీనిపై ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి. 2002లో తొలిసారి తమిళ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ప్రియాంకా చోప్రా ఆ తర్వాత తన ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. రాంచరణ్ నటించిన తుఫాన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా హాయ్ చెప్పింది.



## సుష్మాస్వరాజ్ కూతురిని కలిసిన తండేల్ టీం

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న తాజా చిత్రం తండేల్. చందూమొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా బన్నీవాసు అండ్ తండేల్ టీం దివంగత మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ కూతురు బన్సూరి స్వరాజ్‌ను కలిసింది. ఇంతకీ వీరంతా ఎందుకు కలిశారో తెలుసా..? 2017-2018 కాలంలో పాకిస్థానీ జైళ్లలో చిక్కుకుపోయిన మత్స్యకారులను వెనక్కి తీసుకురావడంలో మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ కీలక పాత్ర పోషించారని తెలిసిందే. సుష్మా స్వరాజ్ చిరస్మరణీయ సేవలను గుర్తు చేసుకుంటూ తండేల్ టైటిల్ కార్డ్స్‌లో ఆమె పేరును షేర్ చేసేందుకు అనుమతిచ్చిన బన్సూరి స్వరాజ్‌కు ధన్యవాదాలు తెలియజేసింది. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.



## భారీ అంచనాలను పెంచుతున్న వీడి-12

లైగర్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత ఫ్యామిలీ స్టార్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు విజయ్ దేవరకొండ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. ఇక ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలన్న కసితో ఉన్న విజయ్ దేవరకొండ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి వీడీ12. జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నిర్మాత సూర్య దేవర నాగవంశీ అదిరిపోయే అప్‌డేట్ అందించాడు. మీ అందరి నిందల తర్వాత నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. ఈ నేపథ్యంలో ఇంతకీ ఆ టైటిల్ ఏమై ఉంటుందా అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీ టీజర్‌ను ఫిబ్రవరి 7న విడుదల చేయనున్నట్టు సమాచారం. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. విజయ్ దేవరకొండ ఇందులో పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడని సమాచారం.







## కొత్త స్క్రిప్ట్ రెడీగా ఉంది : కమల్‌హాసన్ ట్వీట్

కమల్ హాసన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి థగ్ లైఫ్. మణిరత్నం డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ జూన్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో కమల్ హాసన్‌ను ఓ రిపోర్టర్ మీ నెక్ట్స్ ప్రాజెక్ట్ విక్రమ్ 2 గురించి చెప్పాలని అడిగాడు. అయితే విక్రమ్ 2పై కామెంట్ చేయకుండా.. నేను మరొక స్క్రిప్ట్ సిద్ధం చేశానన్నాడు కమల్ హాసన్. అంతేకాదు ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి కూడా వెళ్తుందని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. మరి కమల్ హాసన్ ఎలాంటి కథ రెడీ చేశాడు.. ఇంతకీ ఈ మూవీని స్వయంగా నటిస్తూ.. కమల్ హాసనే డైరెక్ట్ చేస్తాడా..? వేరే వారికి దర్శకత్వ బాధ్యతలు అప్పగిస్తాడా..? అనేది మాత్రం సస్పెన్స్ నెలకొంది. థగ్‌లైఫ్ చిత్రంలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీని కమల్ హాసన్-ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై కమల్ హాసన్-ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



## కలెక్టర్ కాబోయి యాక్టర్ అయింది

డాక్టర్ కాబోయి..యాక్టర్ అయ్యాను అనే సామెత చాలాకాలం నుంచి మనం వింటూనే ఉన్నాం. కానీ ఓ హీరోయిన్ కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా మారింది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు.. రాశి ఖన్నా.అవును ఇది నిజం. రాశి ఖన్నా కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ వివరాల్లోకి వెళ్తే...రాశి ఖన్నా 1990 నవంబరు 30న న్యూఢిల్లీలో జన్మించారు. రాశి ఖన్నా మొదటి నుంచి కూడా బ్రిలియంట్ స్టూడెంట్.స్కూల్లో , కాలేజీలో టాపర్. మధ్యతరగతి కుటుంబానికి చెందిన రాశి ఖన్నా,తొలుత ఉద్యోగం చేయలని భావించింది. అందుకే కలెక్టర్ చదవాలని కోరుకుంది. కొంతకాలం ట్రైనింగ్ తీసుకొని పరీక్షలు కూడా రాసింది. కానీ విఫలం అవ్వడంతో ఆ తర్వాత నటనపై ఆసక్తి పెంచుకొని సినీ రంగం వైపు అడుగులు వేసింది.రాశి ఖన్నా తెలుగు, తమిళం , హిందీ సినిమాలలో నటించారు.ఆమె తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచియమైంది. మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. 'జోరు','జిల్','బెంగాల్ టైగర్', 'శివం', 'సుప్రీం', 'హైపర్', 'జై లవ కుశ', , 'టచ్ చేసి చూడు', 'తొలిప్రేమ', 'శ్రీనివాస కళ్యాణం' తదితర సినిమాల్లో నటించారు.అందానికి అందం , టాలెంట్‌కు టాలెంట్ రాశి ఖన్నా సొంతం. కెరీర్ స్టార్ చేసి పుష్కరకాలం అయినప్పటికీ అమ్మడు కెరీర్‌లో పెద్దగా హిట్లు లేవనే చెప్పాలి. కారణాలు తెలియదు కానీ స్టార్ హీరోలతో నటించే అవకాశం రాశి ఖన్నాకు దక్కలేదనే చెప్పాలి. ఎన్టీఆర్ మినయిస్తే మిగిలిన హీరోలెవ్వరూ కూడా రాశి ఖన్నా వైపు కన్నెత్తి చూడలేదు. ఇక సెకండ్ గ్రేడ్ హీరోలతో రాశి ఖన్నా నటించిన సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద బొల్తా కొట్టాయి. దీంతో బాలీవుడ్ బాట పట్టిన ఈ అమ్మడుకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. బాలీవుడ్‌లో బికినీ, లిప్‌లాక్ వంటి సన్నివేశాల్లో నటించినప్పటికీ పెద్దగా లాభం లేకపోయింది.రాశి ఖన్నా ప్రస్తుతం హిందీలో వెబ్ సిరీస్‌తో పాటు యోధ సినిమాలో యాక్ట్ చేస్తోంది. తెలుగులో పద్దతి కనిపించే రాశి ఖన్నా..బాలీవుడ్‌లో మాత్రం హాట్‌గా కనిపిస్తోంది. అక్కడి హీరోలతో లిప్‌లాక్‌లు ఇస్తూ రెచ్చిపోతుంది. ఇలా ఐఏఎస్ కావాల్సిన రాశి ఖన్నా హీరోయిన్‌గా మారింది.

## ప్రభాస్ వంటకాలకు ఆ హీరోయిన్ ఫిదా

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ. ఈ చిత్రంలో ఇమాన్వీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ప్రభాస్ ఇంటి నుంచి పసందైన రుచులతో కూడిన భోజనం సెట్స్‌కు వస్తుంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రభాస్ తన ఆతిథ్యంతో ఊపిరాడకుండా చేస్తాడని ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు చాలా సందర్భాల్లో కూడా చెప్పారు. కాగా ఇప్పుడు ప్రభాస్ ఇంటి విందుకు ఫిదా అయిపోయిన వారి జాబితాలో ఫౌజీ హీరోయిన్ కూడా చేరిపోయింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో కొనసాగుతోంది. సెట్స్‌లో బ్రేక్ టైంలో ప్రభాస్ కిచెన్‌లో వండిన హోం ఫుడ్‌ను ఆరగించింది ఇమాన్వీ. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో గ్లింప్స్ షేర్ చేసింది. రుచికరమైన యమ్మీ యమ్మీ భోజనం రుచి చూపించిన ప్రభాస్‌కు ధన్యవాదాలు అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సీతారామం, రాధేశ్యామ్ లైన్‌లో వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫౌజీ సాగనుందట. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ సినిమాలు చేస్తున్నాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలి..

## • రోడ్డు భద్రత నిత్యజీవితంలో భాగంకావాలి • జగిత్యాల జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్..

**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్ ):** ఓవర్ స్పీడ్, నిర్లక్ష్య డ్రైవింగ్ అనే మానవ తప్పిదాల వల్లనే రోడ్డు ప్రమాధాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టాల్సిన బాధ్యత డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరిపై ఉందని జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం జగిత్యాల రవాణా శాఖ, ప్రయివేట్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో జగిత్యాల కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్తులు ర్యాలీ నిర్వహించగా డిటిఓ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరు కాగా ఎంవిఐ లు రామారావు, వెంకన్న, అభిలాష్, ప్రమీల, యూట్యూబ్ ఫెమ్ గంగవ్వ, ట్రస్మా జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి శ్రీధర్ రావు, విద్యాసంస్థల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా డీటీఓ శ్రీనివాస్ మాట్లాడుతు రోడ్డు భద్రత నిత్య జీవితంలో భాగమని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేస్తూ సురక్షితంగా ఇళ్ళు చేరుకోవాలన్నారు.చిన్న పొరపాటు,నిర్లక్ష్యం మూలంగా ప్రమాదం జరిగితే కుటుంబం రోడ్డున పడుతుందని, కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకుని డ్రైవింగ్ చేయాలన్నారు. ప్రయానికుల బాధ్రతే లక్ష్యంగా వాహనాలు నడుపాలని ట్యాక్సీ, ఆటో, కార్లు, ఇతర పెద్ద వాహనాల డ్రైవర్లకు సూచించారు. మైనర్లు డ్రైవింగులో ప్రమాదం జరిగితే 199ఏ ప్రకారం మైనర్ తో పాటు వాహనం రిజిస్ట్రేషన్ దారునికి శిక్ష పడుతుందని శ్రీనివాస్ తెలిపారు. యువత దేశానికి చాలా ముఖ్యమని చెబుతూ యువత ప్రమాదలా




బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్పీడులో ఏమరుపాటు పనికి రాధని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదలను నివారించవచ్చన్నారు... సెల్ ఫోన్ మాట్లాడుతూ, హెల్మెట్ పెట్టుకోకుండా, లైసెన్స్ లేకుండా, రోడ్ సేఫ్టీ పాటించకుండా, మద్యం తాగి వాహనాలు నడుపరాధని రోడ్డు బాధ్రత నియమాలు పాటించాలని డీటీఓ శ్రీనివాస్ వాహనాధారులకు సూచించారు. యూట్యూబ్ ఫెమ్ గంగవ్వ మాట్లాడుతూ చిన్న పిల్లలు అమ్మ, నాన్నలను బైక్ లు కొనియ్యమని ఒత్తిడి తేవద్దని, ఎక్కువ స్పీడ్ వెళ్లి ప్రమాధాల బారినపడి తల్లి, తండ్రులకు పుత్ర శోకం మిగిల్చవద్దన్నారు. హెల్మెట్ పెట్టుకుని, వాహనాలు నడుపాలన్నారు. మైనర్లకు వెహికిల్స్ ఇవ్వవద్దని గంగవ్వ పేరెంట్స్ కు సూచించారు. కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు విద్యార్థులు రోడ్డు




భధ్రత పాటిస్తూ వాహనాలు నడుపాలంటూ ప్లే కార్డులు ప్రధరిస్తూ జగిత్యాల పట్టణంలోనిర్వహించిన ర్యాలీ సక్సెస్ అయింది.కార్యక్రమంలో ట్రస్మా జగిత్యాల పట్టణ అధ్యక్షులు ఎడమల జగన్మోహన్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్లు గంగారెడ్డి, రవీందర్ రెడ్డి, హరిచరణ్ రావు, రాబర్ట్, భోగ రవిప్రసాద్, శ్యామ్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్, సయ్యద్ ఎగ్బల్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు...

# గెజిట్‌తో గ్రామాలలో గందరగోళం

## - కొండాపూర్ వద్దు చర్లపల్లి ముద్దు నినాదంతో రహదారిపై నిరసన..
## - రాజారాంపల్లి ఎంపిటిసి స్థానం యధావిధిగా కొనసాగాలని జిల్లా కలెక్టర్‌కి వినతి..
## - పాతగూడూర్ ని రాజారాంపల్లిలో కలపవద్దని గ్రామస్తులు డిమాండ్..

**ఎండపల్లి, జనవరి31(ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఎండపల్లి మండలంలో 8ఎంపిటిసి స్థానాలతో మండల ప్రజా పరిషత్ ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది.ఈ గెజిట్‌లో పాత గూడూర్, రాజారాంపల్లి గ్రామాలను కలుపుకొని ఎంపిటిసి పరిధిని ఏర్పాటు చేస్తూ అధికారులు ప్రకటన విడుదల చేశారు. కాగా ఉమ్మడి వెల్గటూర్ మండలంలో రాజారాంపల్లి, పాతగూడూర్ ఎంపీటీసీ స్థానాలు ఎలా ఉందో అలాగే కొనసాగించాలని గతంలో ఎంపిటిసి నియోజకవర్గ కేంద్రంగా ఉన్న రాజారాంపల్లితో తమ గ్రామాన్ని కలపడం సరికాదని గ్రామస్తులు ఆరోపిస్తూ శుక్రవారం గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. పరిధిని మార్చడం వల్ల అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాత గూడూర్ గ్రామస్తులంతా జిల్లా కలెక్టర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. మరోవైపు రాజారాంపల్లి గ్రామస్తులు సైతం పాతగూడూర్ లో తమ ఎంపిటిసి పరిధిని మార్చడంపై అభ్యతరం వ్యక్తం చేస్తూ జిల్లా స్థాయి అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. చర్లపల్లిలో సైతం తమ స్థానాన్ని మార్చడంపై అభ్యతరం వ్యక్తం చేస్తూ "కొండాపూర్ వద్దు – చర్లపల్లి ముద్దు" అనే నినాదంతో గ్రామస్తులు రహదారిపై బైటయించి నిరసన తెలిపారు. 2004లో



గుల్లకోట చర్లపల్లి అనుసంధానంలో ఉండగా ప్రస్తుతం చర్లపల్లి జగదేవ్ పేట్ ఉమ్మడి వెల్గటూర్ మండలంలో ఎంపిటిసి 2పర్యాయలు ఉన్న ఎంపిటిసి నిధుల నుండి చర్లపల్లి అభివృద్ధికి నోచుకోలేదని, చర్లపల్లిలో సుమారు 1579ఓట్లు ఉండగా రెవిన్యూ పరిధి గుల్లకోటలో ఉండటంతో గుల్లకోట గ్రామం ఎంపిటిసి స్థానంతో కొనసాగాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఉమ్మడి వెల్గటూర్ మండలంలో కొనసాగిన ఎంపిటిసి పరిధిలోనే కొనసాగాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్, మండల పరిషత్ అధికారులు స్పందించి మా పాత గూడూర్ ఎంపీటీసీ నియోజకవర్గాన్ని యధావిధిగా పాత పద్దతిలో (పాత గూడూర్ సూరారం) (చర్లపల్లి గుల్లకోట ) (రాజారాంపల్లి ) గానే కొనసాగించాలని గ్రామస్తులంతా కోరుతున్నారు.





# యాదగిరి శేఖర్ రావునే గెలిపెంచికుందమని
# నిజామాబాద్ జిల్లా ట్రస్మా సంఘం ఏకగ్రీవ తీర్మానం

**కరీంనగర్ టౌన్,జనవరి31(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ట్రస్మానూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా నిజామాబాద్ జిల్లా ట్రస్మా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించుకున్నరు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ట్రస్మా గౌరవ అధ్యక్షుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు నూతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ ట్రస్మా సంఘం స్థాపించిన నుండి ఇప్పటివరకు తన భుజస్కందాలపై ట్రస్మా సంఘాన్ని నడిపిస్తున్న మహోన్నత వ్యక్తి యాదగిరి శేఖర్ రావు అని సంఘ సభ్యులకు ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి స్వయంగా తాను వెళ్లి పరిష్కరించాడని సంఘమే మన బలం సంఘమే మన జీవనం అనే నినాదంతో ముందుకు నడుస్తున్న ఏకైక వ్యక్తి అని ఆయన కొనియాడారు ఇన్ని చేసిన యాదగిరి శేఖర్ రావుని కచ్చితంగా శాసనమండలికి ప్రశ్నించే గొంతుకను పంపించుకుందామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి యాదగిరి రాష్ట్ర ట్రస్మా అధ్యక్షులు, జయసింహ గౌడ్ రాష్ట్ర ట్రెజరీ, మామిడాల మోహన్ స్టేట్ అడ్వైజర్, ధర్మరాజు అర్బన్ ప్రెసిడెంట్, ఎం శ్రీనివాస్ అర్బన్ జనరల్ సెక్రటరీ,ఆర్ జనార్దన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ , రమణ రావు, స్టేట్ జాయింట్ సెక్రెటరీ నిత్యానంద, డిస్టిక్ ప్రెసిడెంట్ అరుణ్, డిస్టిక్ జనరల్ సెక్రెటరీ, డి.మధు డిస్టిక్ ట్రెజరరీ, పి.నరసింహారావు డిస్టిక్ అసోసియేట్ ప్రెసిడెంట్ ,నాగరాజు గారు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, శివరామకృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డానియల్ రాజ్, ట్రస్మా నిజామాబాద్ జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.




# పదవి విరమణ పొందిన ఏఎస్సై ఎం.డి. చాంద్ పాషా

## - ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికిన కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మినారాయణ




**కరీంనగర్ టౌన్, జనవరి31(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తూ పదవీకాలం ముగిసిన ఏఎస్సై చాంద్ పాషా, 35 సంవత్సరాలు సుదీర్ఘ కాలంపాటు పోలీసు శాఖకు సేవలందించి శుక్రవారంనాడు పదవి విరమణ పొందారు. పదవి విరమణ పొందుతున్న ఏఎస్సై ఎం.డి. చాంద్ పాషా కి అడిషనల్ డీసీపీ గారి చేతుల మీదుగా పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణతో పాటుగా రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం) కరీంనగర్ పోలీస్ అసోసియేషన్అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ ఇతరఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక మిత్రుల ఔదార్యం

## - నిరుపేద బాలిక వైద్యానికి రూ. 1.31 లక్షలు సాయం



**ధర్మపురి, జనవరి 31, (ది క్రైమ్ న్యూస్):** ఓవైపు భర్త మరణించడం మరోవైపు కూతురుకు క్యాన్సర్ వ్యాధి సోకగా వైద్యానికి ఇబ్బంది పడుతున్న నిరుపేద మహిళా కుటుంబానికి ఫేస్ బుక్ మిత్రులు రూ. 1.31 లక్షలు సాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే మహారాష్ట్ర, గడ్చిరోలి జిల్లా, ఆలపల్లి గ్రామానికి చెందిన వాడకొండవార్ రాజు, సరిత దంపతుల కూతురు నందిని (11) 7 నెలల నుండి బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో ఇబ్బంది పడుతుంది. రాజు 4ఏళ్ల క్రితం మరణించగా భార్య సరిత కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. కుటుంబ పోషణ కోసమే ఇబ్బందులు పడుతున్న సరితకు కూతురు వైద్యం మరింత భారంగా మారింది. నందిని సమస్యను సామాజిక మిత్రుల ద్వారా తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి బాలిక వైద్య ఖర్చులకు సహాయం అందించాలని జనవరి 3న ఫేస్ బుక్ లో పోస్ట్ చేశాడు. దాంతో స్పందించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు బాలిక తల్లి సరిత బ్యాంకు ఖాతాకు రూ. 1.31 లక్షల విరాళాలు పంపించారు. దాతలు అందించిన విరాళాలతో బాలికకు తల్లి వైద్యంచేయిస్తున్నారు.ఇలాబాలికవైద్యానికిసహకరించినదాతలనుపలువురు అభినందించారు.

# బిఆర్ ఎస్ మున్సిపల్ ఛైర్మెన్‌లకు సన్మానం చేసిన కేటీఆర్



**ధర్మపురి, జనవరి 31, (ది క్రైమ్ న్యూస్):** బి ఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొంది ఐదు సంవత్సరాలు గా పట్టణ ప్రజలకు సేవలందించిన మున్సిపల్ ఛైర్మెన్ లకు కేటీఆర్ సన్మానం చేసినట్లు ధర్మపురి మున్సిపల్ మాజీ చైర్మన్ సంగి సత్తెమ్మ తెలిపారు. శుక్రవారం బిఆరెస్ మాజీ మున్సిపల్ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ లో ఇటీవల తమ ఐదు సంవత్సరాల పదవి కాలాన్ని ముగించుకున్నా బిఆరెస్ మున్సిపల్ ఛైర్మెన్ లకు సన్మానం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంగి సత్తెమ్మ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం కేటీఆర్ ధర్మపురి పట్టణానికి ఎన్నో నిధులు ఇచ్చి పట్టణ అభివృద్ధి కి సహకరించినట్లు కేటీఆర్ కి ధర్మపురి మున్సిపల్ తరపున కృతజ్ఞతలు తెలుపుతూన్నామని ఆమె పేర్కొన్నారు. అనంతరం ధర్మపురి పట్టణ ప్రజలతరుపునా ప్రజల ఇలవేల్పు అయిన శ్రీ లక్ష్మినరసింహ స్వామి వారి చిత్రపటం, స్వామి వారి ప్రసాదం అందించినట్లు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్యమ్మ కిష్టయ్య తెలిపారు.

## దోస్తీ గోలి సోడ కేంద్రాన్ని ప్రారంభించిన విప్ అడ్లూరి

**ధర్మారం, జనవరి 31 (ది క్రైమ్ న్యూస్):** దోస్తీ గోలి సోడ తయారు కేంద్రాన్ని ప్రారంభించిన విప్ అడ్లూరి ధర్మారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన1 దోస్తీ గోలి సోడ తయారీ కేంద్రాన్ని శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించి యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు

## • ముఖ్యమంత్రి, మంత్రికి ఎమ్మెల్యే కవ్వంపల్లి కృతజ్ఞతలు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు రహదారుల నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా 13కోట్ల 18 లక్షల 45వేల రూపాయలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మానకొండూర్ మండలం గంగిపల్లి నుండి పచ్చునూరు వయా కొండపలకల వరకు 8.55 కి.మీటర్లు, తిమ్మాపూర్ మండలంలో రామకృష్ణ కాలనీ-సుభాష్ నగర్ నుండి తిమ్మాపూర్ కు కిలోమీటర్, శంకరపట్నం మండలంలో పీడబ్ల్యూడీ రోడ్ నుంచి మెట్ పల్లి మీదుగా బేతిగల్ వరకు 1.60 కిలో మీటర్లు, ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ నుంచి అంతగిరి మీదుగా మెదక్ జిల్లా సరిహద్దు వరకు 1.10 కిలోమీటర్లు, ముస్కానీపేట్ నుంచి ఇల్లంతకుంట, వెంకట్రావుపల్లి మీదుగా మెదక్ జిల్లా సరిహద్దు వరకు 7.24 కిలో మీటర్లు, సిరికొండ నుంచి దాచారం మీదుగా బోటిమీదిపల్లె వరకు 3.90 కిలోమీటర్లు, బెజ్జంకి మండలంలో పీడబ్ల్యూడీ రోడ్ నుంచి చీలాపూర్, రేగులపల్లి మీదుగా కొత్తపల్లి వరకు 0.80 కిలోమీటర్లు,జిల్లా పరిషత్ రోడ్ నుంచి గుండారం మీదుగా చీలాపూర్ వరకు 3.50 కిలోమీటర్లు, బెజ్జంకి నుంచి రేపాక మీదుగా కల్లెపల్లి వరకు 5.40 కిలో మీటర్ల బీటి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగు పర్చడంపై దృష్టి సారించడమే కాకుండా మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా, సిమెంట్ రోడ్లుగా మార్చేందుకు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. గత వర్షాకాలంలో దెబ్బతిన్న ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని, అందుకే ఆ రోడ్లకు ప్రాధాన్యతనిస్తూ పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించినట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ను కలిసి నిధులు మంజూరు చేయాలని గతంలో వినతిపత్రాలు అందించ చాలా సార్లు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడంతో ఎట్టకేలకు నిధుల మంజూరుతో తాను చేసిన కృషి ఫలించినట్టయిందని హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.


# ఆన్లైన్ గేమ్‌కు బలైన గద్దపాక యువకుడు



**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గద్దపాకకు చెందిన బూస కార్తిక్ (25)అనే యువకుడు ఆన్లన్ గేమ్ తో అప్పులపాలై ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బూస కార్తిక్ ఆన్లైన్ గేమ్ కు అలవాటు పడి అప్పులు చేసి గేమ్ లో పెద్దమొత్తంలో డబ్బులు పోగొట్టున్నాడు. చేసిన అప్పులు తీర్చే దారి లేక తీవ్ర మనస్థాపానికి గురైన కార్తిక్ మూడు రోజుల క్రితం తన పొలం వద్ద పురుగుల మందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పోందుతూ కార్తిక్ మృతి చెందినట్లు మృతుడి తండ్రి శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

# వివాహానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- విలాసాగర్ అశోక్ రాధా దంపతుల కూతురు మనీషా వివాహం కృష్ణ కాంత్..**



**శామీర్ పేట, జనవరి 31(ది క్రైమ్ న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ ఓ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల కేంద్రం శామీర్ పేటకు చెందిన విలాసాగర్ అశోక్ రాధా దంపతుల కూతురు మనీషా వివాహం కృష్ణ కాంత్ తో శుక్రవారం అంతాయిపల్లి పరిధిలోని ఎస్ ఎన్ ఆర్ వేద కన్వెన్షన్ లో జరిగింది. ఈ వివాహానికి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, మాజీ ఎంపీపీ నాలిక యాదగిరి, శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ గౌడ్, తూముకుంట మున్సిపల్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పోలీసు శాఖలో పదవీ విరమణ ఉద్యోగానికే వ్యక్తిత్వానికి కాదు

## • శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి
## • రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్
## • ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులను సన్మానించిన సిపి





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** పోలీసు శాఖలో పదవీ విరమణ ఉద్యోగానికే వ్యక్తిత్వానికి కాదని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ పొందిన ఎఆర్ ఎసిపి ఎస్.సుందర్ రావు, మహిళా సబ్ ఇన్స్పెక్టర్ శారదలను రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పాల్గొని పదవీ విరమణ పొందుతున్న వారి కుటుంబ సభ్యులతో కలిసి శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘ విద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శు భాకాంక్షలు తెలిపారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలిపారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలిపారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవీ విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, ఎఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్‌లు వామన మూర్తి, సంపత్, ఆర్ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, సరిత, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ చైర్మన్ రాజేశ్వర్ రావును సన్మానించిన కేటీఆర్

**- అంకితభావంతో పనిచేసిన వారిని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారు - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**శామీర్‌పేట, జనవరి 31 (ది క్రైమ్ న్యూస్):** తూంకుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావును బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్మానించారు. శుక్రవారం నగరంలోని బిఆర్ఎస్ భవన్‌లో కారంగుల రాజేశ్వర్ రావును ఆయన ఘనంగా సన్మానించారు. అంకిత భావంతో పనిచేసిన వారిని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ చైర్మన్ గా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కారంగుల రాజేశ్వర్ రావు ను సన్మానించి ఆప్యాయంగా పలకరించారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల కోసమే పనిచేసే నాయకులను ప్రజలు ఎప్పటికీ మరవరని గుర్తు చేశారు.

# అవసరమైన పేద ప్రజలకు సేవలు అందించడమే మెడిసిటి ధ్యేయం

## • ఉచితంగా మందులు, పరీక్షలు నిర్వహించారు • మెడిసిటి ప్రొఫెసర్ శివరామకృష్ణ





**శామీర్ పేట, జనవరి 31(ది క్రైమ్ న్యూస్):** గ్రామాలలో పేద ప్రజలకు సేవలు అందించడమే మెడిసిటీ ఆస్పత్రి ధ్యేయం మెడిసిటీ ఆస్పత్రి ప్రెసిడెంట్, ప్రొఫెసర్ శివరామకృష్ణ తెలిపారు. శుక్రవారం మూడు చింతలపల్లి మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ కామిడీ మధుసూదన్ రెడ్డి తో కలిసి మెడిసిటీ ఆస్పత్రి నూతన క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో పేద ప్రజలు, మెడిసిటీ ఆస్పత్రికి రాలేని వారు ఈ క్లినిక్ లో చూపించు కోవాలని కోరారు. ఈ క్లనిక్ లో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూడనున్నట్లు తెలిపారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వనున్నట్లు చెప్పారు. మెరుగైన పరీక్షలకు, ఆపరేషన్ అవసరము ఉన్న వారిని మెడిసిటీ ఆస్పత్రికి తరలించి ఉచితంగా ఆపరేషన్లు, పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం కామిడీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో క్లినిక్ ప్రారంభించడం సంతోషిదాయకమన్నారు. ఇక్కడ ఆసుపత్రి ఏర్పాటు చేసిన శివరామకృష్ణ కు వారి యాజమాన్యం కు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కామిడి వెంకట నరసింహ రెడ్డి, సదశివ రెడ్డి, సోలాగోని రాజు గౌడ్, అత్వెల్లి రాజుగౌడ్, గ్రామ పెద్దలు, ప్రజలు, ప్రిన్సిపాల్ నేగి, డాక్టర్ సుదర్శన్, సిఈఓ ఇనేష్, సిఏఓ సత్యంరెడ్డి, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, ఆస్పత్రి సిబ్బంది, డాక్టర్లు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎన్నికలకు ముందు కేజ్రీవాల్‌కు షాక్.. ఏడుగురు ఆప్ ఎమ్మెల్యేలు రాజీనామా




**న్యూఢిల్లీ:(ది క్రైమ్ న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు షాక్ తగిలింది. అధికారంలో ఉన్న ఆ పార్టీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు శుక్రవారం రాజీనామా చేశారు. అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు పార్టీపై తమకు నమ్మకం పోయిందని ఆయనకు రాసిన లేఖలో ఆరోపించారు. ఎమ్మెల్యేలు నరేష్ యాదవ్ (మెహ్రౌలి), రోహిత్ కుమార్ (త్రిలోక్‌పురి), రాజేష్ రిషి (జనక్‌పురి), మదన్ లాల్ (కస్తూర్బా నగర్), పవన్ శర్మ (ఆదర్శ్ నగర్), భావన గౌడ్ (పాలం), బీఎస్ జూన్ (బిజ్వాసన్) ఆప్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తమ రాజీనామా లేఖలను అరవింద్ కేజ్రీవాల్‌కు పంపారు. కాగా, అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు ఆప్‌పై నమ్మకం కోల్పోయినందున పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పాలం ఎమ్మెల్యే భావన గౌడ్, కస్తూర్బా నగర్ శాసనసభ్యుడు మదన్ లాల్ ఆరోపించారు. అయితే రాజీనామా చేసిన ఈ ఏడుగురు ఎమ్మెల్యేలకు టిక్కెట్లను ఆప్ నిరాకరించింది. దీంతో ఎన్నికల పోటీలో లేని ఈ ఏడుగురు ఎమ్మెల్యేలు శుక్రవారం రాజీనామా చేశారు. అయితే వారు ఏ పార్టీలో చేరుతారో అన్నది స్పష్టం కాలేదు. మరోవైపు 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

# చిన్నారుల జీవితాల్లో వెలుగు నింపడమే స్మైల్ లక్ష్యం

## - జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ధనలక్ష్మి







**కరీంనగర్ టౌన్, జనవరి31(ది క్రైమ్ న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిర్వహణలో తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోలీసు, లేబర్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సమగ్ర బాలల పరిరక్షణ పథకం, స్వచ్ఛంద సంస్థల సహకారంతో జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం కరీంనగర్ లో విజయవంతంగా ముగిసింది, చిన్నారుల జీవితాల్లో వెలుగు నింపుతూ, బాల కార్మికులు లేని జిల్లాగా మార్చడమే లక్ష్యంగా కొనసాగుతుందని కరీంనగర్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ధనలక్ష్మి అన్నారు. కమిటీ సభ్యులు రేండ్ల కళింగ శేఖర్, కే.విజయ్ కుమార్, రాధ, అర్చన రెడ్డి లతో కలిసి శుక్రవారం కరీంనగర్ బాలరక్ష భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్రంలోని 33 జిల్లాలోను, జిల్లా కలెక్టర్ అదేశానుసారం సమగ్ర బాలల పరిరక్షణ పథకం, చైల్డ్ లైన్ 1098, పోలీస్, లేబర్, రెవెన్యూ, విద్యా మొదలగు శాఖల సహకారంతో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి జిల్లాలోని 16 మండలాల్లో మూడు విభాగాలుగా, కరీంనగర్ రూరల్, కరీంనగర్ అర్బన్, హుజురాబాద్ మూడు టీంలను ఏర్పాటు చేయడం జరిగినది అని అన్నారు. ప్రతి టీంలో ఒక ఎస్సై, ఒక ఏఎస్సై నలుగురు కానిస్టేబుళ్లు, సమగ్ర బాలల పరిరక్షణ పథకం సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రతినిధి, లేబర్ ఆఫీసర్ సంయుక్తంగా ఈ నెల రొజులపాటు విస్తృతంగా తనిఖీలను నిర్వహించడం జరిగిందని అన్నారు.

జిల్లాలో ఇప్పటివరకు 39 మంది పిల్లలను రెస్క్యూ చేయడం జరిగినది. 39మంది బాలబాలికలు (37 బాలురు,2 బాలికలు) చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు ప్రవేశపెట్టడం జరిగింది అని తెలిపారు. కరీంనగర్ అర్బన్ 12, కరీంనగర్ రూరల్ 08, హుజురాబాద్ 19 ప్రాంతాలలో 39 మంది పిల్లలను రెస్క్యూ చేయడంతో పాటు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కరీంనగర్ వారు పిల్లలకు కౌన్సిలింగ్ చేసి 18 సంవత్సరాల లోపు పిల్లలు పని చేయడం చట్టరీత్యా నేరమని తెలియజేయడం జరిగింది.పిల్లలను బంధువులతో, వారి తల్లిదండ్రులతో వారి స్వస్థలాలకు పంపించడం జరిగింది. పిల్లలు నిర్మాణాలు, హొటళ్లు, దాబాల్లో, క్వారీల్లో, రహదారి నిర్మాణాల్లో, దుకాణాలలో పనిచేస్తున్నారు. రెస్క్యూ చేసిన వారిలో రాష్ట్రాల వారీగా తెలంగాణ వారు 07, మహారాష్ట్ర 03, బీహార్11, రాజస్థాన్ 03, చత్తీస్ఘడ్ 02, ఉత్తరప్రదేశ్ 03, ఆంధ్రప్రదేశ్ 01, నేపాల్ 02, ఒడిశా 04, వెస్ట్ బెంగాల్ 01, మధ్యప్రదేశ్ 02 మొత్తం 39మందిని కాపాడి వారి వారి ప్రాంతాలకు పంపించి వారిని పాఠశాలలో చేర్పించేలా చర్య తీసుకోవడం. యాజమాన్యాల పై అధికారులకు ఫిర్యాదు చేయగా పోలీసులు 05 ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది అని. లేబర్ అదికారులు 38మంది పిల్లలకు యజమానులచే మినిమం వేజెస్ ఇప్పించడం జరిగింది.ఆపరేషన్- స్మైల్%ಶ×% లో పాలుపంచుకుంటున్న పోలిస్ శాఖ అదికారులు అన్వర్, విజయసాగర్, హెడ్ కానిస్టేబుల్ మల్లరెడ్డి, పుష్పలత, శ్రీనివాస్, రతన్, గౌతమీ, మనీషా, శంకర్, సరిత, లేబర్ ఆఫీసర్స్ చక్రధర్ రెడ్డి, చందన, రఫీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సమగ్ర బాలల పరిరక్షణ పథకం పర్వీన్, డి.సి.పి.వో, శాంత ,రాజు ,సంపత్ స్వప్న, కవిత, రమేశ్, సిబ్బంది పోలీస్ శాఖ, జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టీం ప్రియాంక, సాయికిరణ్, మహేష్, అనూష, లేబర్ అధికారులు,ఆప్తమిత్ర స్వచంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఓపెన్ షెల్టర్ సబ్యులు పాలుపంచుకున్నారు అని ధనలక్ష్మి తెలియజేశారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## - రామగిరి మండల ఎంపీడీవో శైలజ రాణి





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 31:** వేసవిలో నీటి సరఫరా విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి మండలంలోని అని గ్రామల పంచాయతీ కార్యదర్శులను రామగిరి మండల ఎంపీడీవో శైలజ రాణి ఆదేశించారు.రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు రాబోయే వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడిని అధిగమించేందుకు పంచాయతీ కార్యదర్శుల తో కార్యచరణ రూపకల్పన పై, ఏమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ నియమావళి గురించి సమావేశం నిర్వహించడంలో గ్రామీణ తాగునీటి సరఫరా పరిస్థితి పై పూర్తిస్థాయి సమీక్ష జరిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తాగునీటి వనరుల స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని మండలం లో అన్ని గ్రామాలకు ప్రతిరోజు తాగునీటి సరఫరా జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రత్యేకంగా పంపుసెట్ల సమస్యను త్వరితంగా పరిష్కరించి వేసవిలో ఎటువంటి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పైపులైన్లు పగిలిపోయిన లీకైన వెంటనే వాటిని సరిదిద్దు నీటి సరఫరాను అదే రోజు పునరుద్ధరించాలి. ఈ విషయంలో ఎటువంటి ఆలస్యం ఉండకూడదని వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. ఈ వేసవిలో తరచూ సమీక్షలు నిర్వహించాలని నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలి. మండల స్థాయి మిషన్ భగీరథ ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ , ఏఈ గ్రిడ్ ఇంజనీర్లు పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలి. సమీక్ష సమావేశంలో రామగిరి మండల ఎంపీడీఓ శైలజ రాణి,ఎంపీవో ఉమేష్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శృతి, గ్రిడ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళా కోసం రైలు ఎక్కలేకపోయిన వ్యక్తి..

# రైల్వేపై 50లక్షల పరిహారం



**పాట్నా:** తన కుటుంబంతో కలిసి కుంభమేళాకు వెళ్లేందుకు ఒక వ్యక్తి ట్రైన్ టిక్కెట్లు బుక్ చేసుకున్నాడు. అయితే రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్ల రైలు ఎక్కలేకపోయాడు. ఈ నేపథ్యంలో టిక్కెట్ల డబ్బు వాపస్ కోసం డిమాండ్ చేశాడు. గడువులోగా వడ్డీతో చెల్లించని పక్షంలో 50 లక్షల పరిహారం ఇవ్వాలని రైల్వేకు నోటీస్ పంపాడు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా జరుగుతున్నది. బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లా గైఘాట్ పోలీస్ స్టేషన్ ప్రాంతానికి చెందిన జనక్ కిషోర్ ఝా అలియాస్ రాజన్ తన కుటుంబంతో కలిసి కుంభమేళాకు వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. దీని కోసం ఏసీ 3 కోచ్‌లో టిక్కెట్లు బుక్ చేసుకున్నాడు. జనవరి 26న స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు స్టేషన్‌కు చేరుకున్నాడు. అయితే ఏసీ కోచ్ డోర్ లోపలి నుంచి లాక్ చేసి ఉంది. దీంతో రైల్వే సిబ్బంది సహాయాన్ని కోరాడు. ఎవరూ పట్టించుకోకపోవడంతో కుంభమేళాకు వెళ్లేందుకు ఆ రైలు ఎక్కలేకపోయారు. కాగా, రైల్వే నిర్లక్ష్యం కారణంగా 144 ఏళ్ల తర్వాత జరుగుతున్న మహా కుంభమేళాకు తాను, తన కుటుంబం వెళ్లలేకపోవడంపై కిషోర్ ఝా ఆవేదన వ్యక్తం చేశాడు. మతపరంగా ప్రాముఖ్యత కలిగిన మహా కుంభమేళాకు హాజరయ్యే అవకాశాన్ని కోల్పోవడం ఆర్థికంగానే కాక మానసికంగా, ఆధ్యాత్మికంగా కూడా బాధ కలిగిందని వాపోయాడు. ఈ నేపథ్యంలో టిక్కెట్ల మొత్తాన్ని 15 రోజుల్లోపు వడ్డీతో సహా చెల్లించాలని రైల్వేను కిషోర్ ఝా కోరాడు. లేనిపక్షంలో రూ.50 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశాడు. న్యాయవాది ద్వారా రైల్వే బోర్డు ఛైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు ఈ మేరకు నోటీస్ పంపాడు. రైల్వే స్పందించకపోతే వినియోగదారుల రక్షణ చట్టం కింద సేవా లోపం ఆరోపణలపై సంబంధిత కోర్టును ఆశ్రయిస్తామని ఆయన తరుపు న్యాయవాది హెచ్చరించారు.

## మీకెప్పుడైనా తీవ్ర భయం, ఆందోళనగా అనిపిస్తే.. వెంటనే ఇలా చేయండి! 2 నిమిషాల్లో నార్మల్ అవుతారు



మనిషి శారీరకంగా ఎంత ఆరోగ్యంగా ఉన్నా, మానసికంగా ప్రశాంతత లేకపోతే జీవన గందరగోళంగా ఉంటుంది. సరైన సమయంలో చికిత్స తీసుకోకుంటే దీర్ఘకాలిక రుగ్మతలకు దారి తీస్తుంది. తద్వారా విపరీత ఆలోచనలతో ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుంది. మితిమీరిన ఆందోళన, పని ఒత్తిడి, కుటుంబ సమస్యల గురించి అతిగా ఆలోచించడం మిమ్మల్ని మానసికంగా, శారీరకంగా అనారోగ్యానికి గురి చేస్తుంది. ఇది ఆందోళన వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది. ఇది ఒక రకమైన మానసిక రుగ్మత. ఇది నిద్రను కూడా ప్రభావితం చేస్తుంది. కండరాల ఒత్తిడిని పెంచుతుంది. జీర్ణ సమస్యలు, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, తీవ్ర భయాందోళనలకు గురవుతుంటారు. దేశంలో దాదాపు 88% మంది ప్రజలు ఏదో ఒక రకమైన ఆందోళనతో బాధపడుతున్నారని ఒక అధ్యయనం వెల్లడించింది. అంటే ప్రతి 100 మందిలో 88 మంది ఈ మానసిక రుగ్మతకు గురవుతున్నారన్నమాట. కాబట్టి మీ చుట్టుపక్కల ఎవరైనా పానిక్ అటాక్‌తో బాధపడుతున్నట్లయితే, ఇలా చేయండని మానసిక వైద్యులు సలహా ఇస్తున్నారు. మీరూ పానిక్ అటాక్‌తో బాధపడుతుంటే ఎలా సహాయం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. నీళ్లు తాగడం వల్ల వారిలో కొంత భయం, ఆందోళన తగ్గుతాయి. చల్లటి నీరు తాగడం వల్ల పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఇది వ్యక్తిని శాంతింపజేయడానికి సహాయపడుతుంది. తీవ్ర భయాందోళనకు గురైతే వెంటనే చేతులు, కాళ్ళను చల్లటి నీటితో కడగాలి. అలాగే టవల్‌ను తడిపి మీ ముఖం లేదా మెడపై ఉంచుకోవాలి. ఇది భయం నుండి కొంచెం శాంతపరచడానికి సహాయపడుతుంది. మీ చుట్టుపక్కల లేదా ఇంట్లో ఎవరైనా భయాందోళనకు గురవుతున్నట్లు అనిపిస్తే.. మీరు వారి ప్రవర్తనను చూస్తే దూరంగా ఉండకండి.బదులుగాఆవ్యక్తిని సౌకర్యవంతమైన కుర్చీ లేదా సోఫాలో కూర్చోబెట్టి.. కాసేపు మీరు వారితో గడపడానికి ప్రయత్నించాలి.

## సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటున్నారా? నష్టాలు ఏంటో తెలుసుకోండి!



సాధారణంగా చాలా మంది సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటారు. ఇటీవలి కాలంలో కూడా యువతలో ఇలాంటి ఫ్యాషన్ ఎక్కువగా ఉంది. సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాల్లో దుర్వాసన రావడమే కాకుండా ఆరోగ్యం కూడా పాడవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో చెమట ఎక్కువగా ఉండే భాగాలలో పాదాలు ఒకటి. అలాగే రోజంతా షూస్ వేసుకోవడం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. అందుకే దీనిని వదిలించుకోవడానికి, వాసనను నివారించడానికి, పాదాలను పొడిగా ఉంచడానికి సాక్స్ ఉత్తమం. వీటన్నింటితో పాటు, ఇది తరచుగా పాదాలకు చెమట పట్టడాన్ని నివారిస్తుంది. అందుకే సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల కలిగే నష్టాలు ఏమిటి? సాక్స్ మన పాదాలను ఎలా ఆరోగ్యంగా ఉంచుతుంది? దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకుందాం. వేసవికి మాత్రమే కాకుండా శీతాకాలానికి కూడా మంచిది: సాక్స్ ధరించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది అనేక రకాల బ్యాక్టీరియా నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అలాగే వీటిని ధరించడం వల్ల ఎలాంటి ఫంగల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు దరిచేరవు. సాక్స్ వేసవిలో చెమట పట్టకుండా నిరోధించడమే కాకుండా శీతాకాలానికి కూడా మేలు చేస్తుంది. ఎందుకంటే ఆ సమయంలో సాక్స్ వేసుకోవడం వల్ల జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇవి మీ పాదాలను వెచ్చగా ఉంచుతాయి. అలర్జీ సమస్య: సాక్స్ ధరించకుండా షూస్ వేసుకునే వారికి అలర్జీ సమస్య రావచ్చు. కొంతమందికి చాలా సున్నితమైన చర్మం ఉంటుంది. అందుకే అబ్బాయిలు, సాక్స్ లేకుండా బూట్లు ధరించవద్దు. లేకపోతే చాలా మందికి పాదాలకు చెమట పట్టడం, వారి పాదాలకు అనేక రకాల సమస్యలు వస్తాయి. చెమట బూట్ల లోపల తేమను మరింత పెంచుతుంది. ఇది వివిధ రకాల బ్యాక్టీరియా లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. కొందరికి సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాలకు పొక్కులు వస్తాయి. ఇలాంటి సమస్య రాకుండా ఉండాలంటే బూట్లు వేసుకునే వారు సాక్స్ ధరించాలని నిపుణులు చెబుతున్నారు.

## పెసర పిండితో ఇలా చేస్తే ముఖంపై జిడ్డు, మృతకణాలు మాయం..! అదిరి పోయే అందం మీ సొంతం..



మన వంటింట్లో లభించే సహజ సిద్ధమైన పదార్థాలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడమే, చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఇందులో పెసలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడంలో చక్కగా పని చేస్తుందని చెబుతున్నారు. చర్మానికి ఇది చేసే మేలు అంతా ఇంతా కాదు. చర్మాన్ని మృదువుగా చేయడంలోనూ, చర్మానికి మెరుపును ఇవ్వడంలోనూ, చక్కటి రంగు తేలేలా చేయడం లోనూ పెసర్లు చక్కగా పని చేస్తాయి. ఇందుకోసం కొద్దిగా పెసరపప్పు తీసుకుని బాగా ఎండబెట్టి పొడిలా చేసుకుని నిలువ చేసుకోవాలి. దీనిని ఫేస్ ప్యాక్ లాగా వేసుకోవాలి అనుకున్నప్పుడల్లా ఆ పెసరపిండిని వినియోగించుకోవచ్చు. రెండు టీ స్పూన్ల పెసరపప్పు పొడిని తీసుకొని అందులో కాస్త పసుపు వేసుకోవాలి. అందులో కావాల్సినంతా మోతాదులో పచ్చిపాలను కలుపుకుంటూ మెత్తటి పేస్ట్ లా తయారు చేసుకోవాలి. ఇపుడు ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత పదిహేను ఇరవై నిమిషాలకు ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి... ఇలా వారానికి రెండు మూడు సార్లు చేయడం వలన చక్కటి ఫలితాలను పొందగలరు. మూడు టీ స్పూన్ల పెసరపిండి, ఒక టీ స్పూను బియ్యప్పిండి, కొద్దిగా పసుపు వేసి దానికి రోజ్ వాటర్ కలిపి మెత్తని పేస్ట్ లా చేసుకోవాలి. తర్వాత ఆ పేస్ట్ ను ముఖానికి అప్లై చేసుకుంటూ బాగా మసాజ్ చేయాలి. ఇలా చేయడం వలన చర్మ రంధ్రాలోని మురికి, బ్యాక్టీరియా పోయి చర్మం కాంతి వంతంగా కనిపిస్తుంది. చర్మం బరకగా కనిపిస్తుంటే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు కప్పు పెసర పిండిలో చెంచా నిమ్మరసం, చెంచా ఆలివ్ నూనె కలిపి ఆ మిశ్రమాన్ని ఒంటికి పట్టించి నలుగులా రుద్దుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మృతకణాలు తొలగి చర్మం నునుపుగా మారుతుంది.